

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం




ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 02అక్టోబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 208 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , ఆశ్వయుజ మాసము , దక్షిణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:07 AM , సూర్యాస్తమయం : 06:10 PM. దిన ఆనందాది యోగము : సౌమ్య యోగము , ఫలితము: సర్వ సౌభాగ్యం, కార్య లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## ఆర్ఎస్ఎస్ ఒక సంస్థ కాదు..

- ఆర్ఎస్ఎస్ నిర్మాణాత్మక శక్తి
- నేషన్ ఫస్ట్ ఆర్ఎస్ఎస్ నినాదం
- దేశ సేవలో ఎప్పుడూ ముందే
- శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని వెల్లడి



న్యూఢిల్లీ,అక్టోబర్1(ప్రజాజ్యోతి): భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా ఉన్న భారతదేశానికి చొరబాటుదారుల నుంచి ముప్పు పొంచి ఉందని ప్రధాని మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. వీరి వల్ల అంతర్గత భద్రతతోపాటు మత సామరస్యం ఆపదలో పడే అవకాశం ఉందన్నారు. బుధవారం న్యూఢిల్లీలో బీఆర్ అంబేడ్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ.100 నాణెంతోపాటు పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేశారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్ సేవలను ఈ సందర్భంగా ప్రశంసించారు. ఆర్ఎస్ఎస్ అనేది ఒక సంస్థ కాదని.. వ్యక్తిత్వ వికాసం ద్వారా దేశ నిర్మాణం కోసం మిగతా 12లో..

# జూబ్లీహిల్స్ ఎన్నికపై సీఎం రేవంత్ కసరత్తు



### సీఎంతో మంత్రులు, పీసీసీ చీఫ్ భేటీ

### అవకాశాలతో జాబితాకు సీఎం ఆదేశం



హైదరాబాద్,అక్టోబర్1(ప్రజాజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించిన కసరత్తును కాంగ్రెస్ పార్టీ ప్రారంభించింది. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌తో పాటు జూబ్లీహిల్స్ ఎన్నిక షెడ్యూల్ కూడా వస్తుంది కాబట్టి.. కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థి ఎంపికపై ఫోకస్ పెట్టింది. ఇందులో భాగంగానే ఈరోజు ఉదయం సీఎం రేవంత్ రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ భేటీ అయ్యారు. ఈ భేటీలో స్థానిక సంస్థల ఎన్నికల అభ్యర్థులతో పాటు జూబ్లీహిల్స్ అభ్యర్థిపై చర్చ జరిగింది. ఈ నెల 6న ఏఐసీసీలో స్క్రీనింగ్ కమిటీ సమావేశం జరగనుంది. ఈ నేపథ్యంలో స్క్రీనింగ్ కమిటీ సమావేశంకు ముందే అభ్యర్థుల ఎంపికను పూర్తి చేయాలని సీఎం మిగతా 12లో..

# కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయం

### 57 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు నిర్ణయం

### ఏపిలో నాలుగు, తెలంగాణకు నాలుగు మంజూరు

### కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపిన కిషన్ రెడ్డి



న్యూఢిల్లీ,అక్టోబర్1(ప్రజాజ్యోతి): ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో భాగంగా.. దేశవ్యాప్తంగా 57 నూతన కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో తెలంగాణకు నాలుగు, ఆంధ్రప్రదేశ్‌కు నాలుగు కేంద్రీయ విద్యాలయాలను మంజూరు చేసింది. వీటి నిర్మాణానికి కేంద్రం రూ.5,863 కోట్లు కేటాయించినట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్‌లో.. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని మంగ సముద్రం, .కుప్పం మండలంలోని బైరుగానిప్లలె, .శ్రీకాకుళం జిల్లాలోని పలాస, మిగతా 2లో..

# సమర్థంగా స్థానిక ఎన్నికల నిర్వహణ

- సాంకేతికతను ఉపయోగించుకుని వెళతాం
- తెలంగాణలో శాంతి భద్రతలకు పెద్దపీట
- ఖాళీల భర్తీని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళతా
- నూతన డీజీపీగా బాధ్యతలు చేపట్టిన శివధర్ రెడ్డి
- సీఎస్‌తో డీజీపీ మర్యాదపూర్వక భేటీ



హైదరాబాద్,అక్టోబర్1(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని నూతన డిజిపిగా బాధ్తయలు స్వీకరించిన శివధర్ రెడ్డి తెలిపారు. మాకు బలమైన జట్టు ఉంది. క్షేత్రస్థాయిలో సాంకేతికతను వినియోగించుకుంటాం అన్నారు. రాష్ట్రంలో పోలీసు శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను త్వరగా భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతామని మిగతా 2లో..

## కాలేజీల బంద్‌కు యాజమాన్యాల పిలుపు

### ఫీజు రియంబర్స్‌మెంట్ వ్యవహారంపై కుదరని సంధి

హైదరాబాద్,అక్టోబర్1(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో మరోసారి బంద్ దిశగా ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు అడుగులు వేస్తున్నాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం విడుదల చేయని నేపథ్యంలో 2025 దసరా పండగ తర్వాత అక్టోబర్ 6 నుంచి విద్యా సంస్థలు తెరవొద్దని కాలేజీ యాజమాన్యాలు నిర్ణయం తీసుకున్నాయి. అయితే విద్యా సంస్థలు బంద్‌పై మిగతా 12లో..





## 3న అలయ్ బలయ్

### ప్రముఖులకు దత్తాత్రేయ ఆహ్వానం

హైదరాబాద్,అక్టోబర్1(ప్రజాజ్యోతి): దసరా సందర్భంగా ఏటా నిర్వహించే అలయ్ బలయ్ కార్యక్రమాన్ని 3న నిర్వహిస్తున్నామని అలయ్ బలయ్ ఫౌండేషన్ చైర్మన్బండారు విజయలక్ష్మి తెలిపారు. దత్తాత్రేయ తనయ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరిగే ఈ కార్యక్రమానికి సిఎం రేవంత్ రెడ్డి చీఫ్ గెస్ట్‌గా హాజరవుతారని ఆమె వెల్లడించారు. ఏటా అలయ్ బలయ్ కార్యక్రమం మిగతా 12లో..

### గతానికి బిన్నంగా యధాతథంగా

# రెపోరేటు

### ఆర్బీఐ ద్రవ్యపరపతి విధానం ప్రకటన

### జీఎస్టీ సవరణలతో ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు

### ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడి



ముంబయి,అక్టోబర్1(ప్రజాజ్యోతి): ఆర్బీఐ ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ప్రకటించింది. రెపోరేట్‌ను మరోసారి యథాతథంగా ఉంచింది. విశ్లేషకుల అంచనాలకు భిన్నంగా వరుసగా రెండోసారి రెపోరేట్‌ను 5.5 శాతం వద్దే కొనసాగించింది. ఈ ఏడాది ఫిబ్రవరి, ఏప్రిల్ సమీక్షల్లో 0.25 శాతం చొప్పున కీలక రేట్లను తగ్గించిన ఆర్‌బీఐ.. జూన్‌లో నిర్వహించిన మిగతా 2లో..

## కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు తీపివార్త

### 3శాతం డీఏ పెంపునకు కేబినేట్ ఆమోదం

న్యూఢిల్లీ,అక్టోబర్1(ప్రజాజ్యోతి): ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్రం శుభవార్త చెప్పింది. దీపావళి కానుకగా కరవు భత్యాన్ని 3 శాతం పెంచేందుకు కేంద్ర క్యాబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఈ మేరకు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ బుధవారం వెల్లడించారు. ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డీఏ (అం)ను కేంద్రం సవరిస్తూ ఉంటుంది. పెరుగుతున్న నిత్యావసర ధరలకు మిగతా 12లో..






## కేసీఆర్ రైతుబంధు పాలన స్వర్ణయుగం

- పదేళ్ల కాలంలో రైతుల బలవన్మరణాలు తగ్గాయి
- ఎక్స్ వేదికగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- కేసీఆర్ పాలనపై నోరుపారేసుకునే వారికి చెంపపెట్టు
- జాతీయ నేరగణాంక నివేదికే ఇందుకు నిదర్శనం
- ఎక్స్‌వేదికగా సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు వెల్లడి

హైదారబాద్,అక్టోబర్1(ప్రజాజ్యోతి): తెలంగాణలో 2014 నుంచి పదేళ్ల కాలంలో రైతుల బలవన్మరణాలు తగ్గాయన్న జాతీయ నేర గణాంక విభాగం నివేదికపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. తన అధికారిక సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్ ద్వారా స్పందన తెలియజేశారు. కేసీఆర్ రైతుబంధు పాలన రైతులకు స్వర్ణయుగమనే విషయం మరోమారు రుజువైందని ఆయన పేర్కొన్నారు. అప్పటి ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు, ప్రాజెక్టులవల్ల 2014 నుంచి 2023 మధ్య తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు గణనీయంగా తగ్గాయని కేంద్ర ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయని తెలిపారు. 2014లో తెలంగాణలో రైతులు, కౌలుదారులు, రైతు కూలీల ఆత్మహత్యల సంఖ్య 1,347గా ఉన్నదని, అదే 2023లో ఆ ఆత్మహత్యల సంఖ్య 56కు తగ్గిందని కేటీఆర్ చెప్పారు. అంటే 96 శాతం తగ్గుదల మిగతా 2లో..



# సంపాదకీయం

## పదిరోజుల వైభవం.. దసరా వైశిష్ట్యం !

హిందువులు జరుపుకునే పండగలలో దసరా పండగకు విశిష్ట స్థానం ఉంది. విజయదశమి రోజున చరిత్ర ప్రకారం రాముడు రావణుని పై గెలిచిన సందర్భమే కాక పాండవులు వనవాసం వెళ్తూ జమ్మి చెట్టుపై తమ ఆయుధాలను తిరిగి తీసిన రోజు. ఈ సందర్భమున రావణవధ, జమ్మి ఆకుల పూజా చేయటం ఆనవాయితీగా వస్తోంది. జగన్మాత అయిన దుర్గాదేవి, మహిషాసురుడనే రాక్షసునితో 9 రాత్రులు యుద్ధము చేసి అతనిని వధించి జయాన్ని పొందిన సందర్భమున 10వ రోజు ప్రజలంతా సంతోషంతో పండగ జరుపుకున్నారు. అదే విజయదశమి. అందుకే దసరా హిందువులకు ముఖ్యమైన పండుగ. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులు పదవరోజు విజయదశమి కలసి దసరా అంటారు. ఇది ముఖ్యముగా శక్తి ఆరాధనకు ప్రాధాన్యత ఇచ్చే పండుగ. ఈ పండుగను నవరాత్రి, శరన్నవరాత్రి అని అంటారు. శరదృతువు ఆరంభంలో వచ్చే పండుగ కనుక ఈ పేరు వచ్చింది. కొందరు ఈ పండుగకు మొదటి మూడు రోజులు పార్వతిదేవికి, తరువాతి మూడు రోజుల లక్ష్మి దేవికి, తరువాత మూడురోజులు సరస్వతి దేవికి పూజలు నిర్వహిస్తారు. ముఖ్యముగా శాక్తేయులు దీనిని ఆచరిస్తారు. ఆశ్వయుజ మాసం శుక్లపక్షంలో మొదటి తొమ్మిది రోజులను దసరా నవరాత్రులు, దేవీ నవరాత్రులు లేక శరన్నవరాత్రులు అని అంటారు. ఈ దసరా ఉత్సవాన్ని నవరాత్రులుగా తొమ్మిది రోజులు పాటు జరుపు కుని.. 10వ రోజున దసరా లేదా విజయదశమిగా జరుపుకుంటారు. ఈ తొమ్మిది రోజులు శక్తిస్వరూపిణి అయిన దుర్గాదేవి అవతారాలను అంటే నవదుర్గలను అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తారు. ఈ దేవీ నవరాత్రులలో చివరి మూడు రోజులు, దుర్గాష్టమి, మహర్నవమి, విజయదశమిగా జరుపుకుంటూ విద్యార్థులు పుస్తకాలూ, పెన్నులను పూజిస్తే, శ్రామికులు తమ పనిముట్లను పూజిస్తారు. ఇక క్షత్రియులు ఆయుధ పూజ చేసి.. అమ్మవారి కృపకు పాత్రులవుతారు. దుర్గాదేవి మహిషాసురమర్దనిగా అవతరించి రాక్షసుని మీదకు దండెత్తి విజయం సాధించింది. అంతేకాదు రాముడు రావణ సంహారం చేసింది దసరనే.. కనుక పూర్వం రాజులు తమ దండయాత్రకు దసరా పండగనే శుభ ముహూర్తంగా ఎంచుకునే వారని తెలుస్తోంది. దేవీ పూజ ప్రాధాన్యత ఈశాన్య భారతదేశం లో హెచ్చుగా ఉంటుంది. దైత్యవంశానికి ఆశాదీపంలా జన్మించిన 'మహిషాసురుడు' తన ఆంతరంగిక మిత్రులతో, సచివులతో సమాలోచన చేసి, మరణంలేని జీవనం కోసం మేరుపర్వతశిఖరం చేరి బ్రహ్మ దేవుని గూర్చి ఘోరతపస్సు ప్రారంభించాడు. కాలం కదలికలో అనేక వేల సంవత్సరాలు కదిలి వెళ్లి పోయాయి. మహిషాసురుని అచంచల తపస్సుకు సంతసించిన బ్రహ్మదేవుడు ప్రత్యక్షమై, మహిషాసురా ఇంక తపస్సు చాలించి ఏ వరం కావాలో కోరుకో' అన్నాడు.'పితామహా.,నేను అమరుణ్ణి కావాలి. నాకు మరణం లేని జీవితాన్ని ప్రసాదించు' అని కోరాడు మహిషాసురుడు. అప్పుడు బ్రహ్మదేవుడు 'మహిషాసురా.. పుట్టిన ప్రాణి గిట్టక తప్పదు.., గిట్టిన ప్రాణి మరల పుట్టక తప్పదు. జననమరణాలు సకలప్రాణికోటికి సహజ ధర్మాలు. మహాసముద్రాలకూ, మహాపర్వతాలకూ కూడా ఏదో ఒక సమయంలో వినాశం తప్పదు. ప్రకృతివిరుద్ధమైన నీ కోరిక తీర్చుట అసంభవం. కనుక,నీ మరణానికి మృత్యువుకు ఒక మార్గం విడిచిపెట్టి, మరే వరమైనా కోరుకో' అన్నాడు. అప్పుడు మహిషా సురుడు 'విధాతా..అల్పమైన కోరికలకు ఈ మహిషాసురుడు ఆశపడడు. సరే.. ఆడది నా దృష్టిలో అబల..ఆమెవల్ల నాకే ప్రమాదమూ రాదు. కనుక,పురుషుడి చేతిలో నాకు మరణం రాకుండా వరం అనుగ్రహించు' అని కోరాడు. బ్రహ్మదేవుడు ఆ వరాన్ని మహిషాసురునికి అనుగ్రహించి అంతర్ధాన మయ్యాడు. బ్రహ్మదేవుని వరాల వలన వరగర్వితు డైన మహిషాసురుడు దేవతలతో ఘోరమైన యుద్ధము చేసి వారిని ఓడించి ఇంద్రపదవి చేపట్టాడు. దేవేంద్రుడు త్రిమూర్తులతో మొర పెట్టుకొనగా మహిషునిపై వారిలో రగిలిన క్రోధాగ్ని ప్రకాశవంతమైన తేజముగా మారింది. త్రిమూర్తుల తేజము కేంద్రీకృతమై ఒక స్త్రీరూపమై జన్మించింది. శివుని తేజము ముఖముగా, విష్ణు తేజము బాహువులుగా, బ్రహ్మ తేజము పాదములుగా కలిగి మంగళమూర్తిగా అవతరించిన ఆమె 18 బాహువులను కలిగి ఉంది. ఆమెకు శివుడు శూలమును, విష్ణువు చక్రమును, ఇంద్రుడు వజ్రాయుధమును, వరుణ దేవుడు పాశము, బ్రహ్మదేవుడు అక్షమాల, కమండలము హిమవంతుడు సింహమును వాహనంగాను ఇచ్చారు. ఇలా సర్వదేవతల ఆయుధములు సమకూర్చుకొని మహిషాసురుని సైన్యంతో తలపడి భీకరమైన పోరు సల్పింది. మహిషా సురుని తరపున పోరు సల్పుతున్న ఉదగ్రుడు, మహాహనుడు, అసిలోముడు, బాష్కలుడు, బిడాలుడు మొదలైన వారిని సంహరించిన తరువాత మహిషాసురునితో అమ్మ తలపడినది. ఈ యుద్ధములో ఆదేవి వాహనమైన సింహమూ శత్రువులను చీల్చి చెండాడింది. దేవితో తలపడిన అసురుడు మహిషి రూపము, సింహరూపము, మానవరూపముతో భీకరముగా పోరి చివరకు తిరిగి మహిషిరూపములో దేవిచేతిలో హతుడైనాడు. ఈ విధంగా అప్పటి నుండి మహిషుని సంహరించిన దినము కాబట్టి మహిషాసుర మర్ధనిని కొలిచే దసరా పర్వదినంగా ప్రజలచే కొనియాడబడింది. ఉత్తర భారతంలో దసరాను రావణ దహనంగా నిర్వహిస్తారు. దక్షిణాన శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపుగా నిర్వహిస్తారు. ఇలా ఒక్కోచోట ఒక్కో విధంగా అమ్మవారిని పూజించడం ఆనవాయితీగా వస్తోంది. ఎలా పూజించినా అమ్మవారితో పాటు, ప్రకృతిని ఆరాధించడం శరన్నవరాత్రులు, దసరా విష్టతగా చెప్పుకోవాలి.

## కేసీఆర్ రైతుబంధు పాలన స్వర్ణయుగం

మొదటిపేజీ తరువాయి..

నమోదైందని అన్నారు. దేశంలోని రైతుల ఆత్మహత్యల్లో తెలంగాణ వాటా 2014లో 10.9 శాతం ఉంటే.. 2023 నాటికి అది 0.51 శాతం తగ్గిందని తెలిపారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పరిస్థితి తారుమారైందని రికార్డు స్థాయిలో 95.84 శాతం తగ్గుదల. ఇవి మాటలు కాదు, కేసీఆర్ తిరగరాసిన రికార్డులు, కేంద్ర ప్రభుత్వ లెక్కలు చెబుతున్న వాస్తవాలు అన్నారు. రైతును రాజు చేయాలన్న కేసీఆర్ సంకల్పానికి, వారు చేసిన నిర్విరామ కృషికి వచ్చిన ఫలితం అన్నారు. స్వరాష్ట్రంలో ఒక్కో



విమర్శించారు. రెండేళ్లలోనే 700 మందికిపైగా అన్నదాతల ఆత్మహత్యలు నమోదయ్యాయని ఆందోళన వ్యక్తంచేశారు. కేసీఆర్ పాలన గురించి నోరు పారేసుకునే వారికి జాతీయ నేర గణాంక విభాగం నివేదిక చెంపపెట్టు సమాధానమని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. 2014లో రైతు ఆత్మహత్యల్లో రెండో స్థానంలో ఉన్న తెలంగాణ నేడు 14వ స్థానానికి పరిమితమైందన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో అన్నదాతల ఆత్మహత్యలు రికార్డు ఉస్థాయిలో 95.84 శాతం తగ్గాయని చెప్పారు. రైతును రాజును చేయాలన్న కేసీఆర్ సంకల్పానికి, చేసిన నిర్విరామ కృషికి వచ్చిన ఫలితమని చెప్పారు. కేసీఆర్‌కు రైతుకు ఉన్నది పేగు బంధం, ఆత్మ బంధం అయితే.. కాంగ్రెస్‌కు ఉన్నది కేవలం ఓటు బంధం మాత్రమేనని విమర్శించారు. '2014లో 1347 రైతు ఆత్మహత్యలు నమోదు కాగా, 2023 నాటికి 56కి తగ్గుదల. 2014లో రైతు ఆత్మహత్యల్లో రెండో స్థానంలో ఉన్న తెలంగాణ నేడు 14 వ స్థానికి పరిమితం. 2023లో దేశవ్యాప్తంగా 10,786 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకోగా అందులో తెలంగాణ వాటా కేవలం 0.51 శాతం. 10 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో అన్నదాతల ఆత్మహత్యలు పథకంతో వ్యవసాయరంగానికి జీవం పోశారు. సాగును బాగు చేశారు. రుణమాఫీతో రైతన్నకు ధీమా దొరికింది. రైతు బంధు బంధువు అయ్యింది. రైతు బీమా కొండంత భరోసా ఇచ్చింది. 24 గంటల ఉచిత విద్యుత్తు వెలుగులు నింపింది. పంట కొనుగోళ్లతో ప్రోత్సాహం అందింది. కాళేశ్వరం ప్రాజెక్టుతో సాగునీటి గోస తీరింది. మిషన్ కాకతీయతో చెరువుల పునరుద్ధరణ జరిగింది. భూగర్భ జలాలు ఉబికి బీడు భూములను పంట పొలాలుగా మార్చింది. ఉమ్మడి పాలనలో నిత్య దుర్భిక్షం, సాగు విధ్వంసం, వలసల దురవస్థ, ఆత్మహత్యల దౌర్భాగ్యం..తెలంగాణ. స్వరాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులతో సుజలమై, ధాన్యపురాశులతో సుఫలమై, సాగుభూమి సస్యశ్యామ లమై.. కేసీఆర్ పాలనలో విరాజిల్లింది తెలంగాణ. తెలంగాణను అన్నంగిన్నెగా దేశానికే ఆదర్శంగా నిలిపింది కేసీఆర్. ఆత్మహత్యల తెలంగాణను, అన్నపూర్ణగా మార్చింది కేసీఆర్. కేసీఆర్ పాలన గురించి నోరు పారేసుకునే వారికి ఇది చెంపపెట్టు సమాధానం. కేసీఆర్ కు రైతుకు ఉన్నది పేగు బంధం, ఆత్మ బంధం అయితే.. కాంగ్రెస్ కు ఉన్నది కేవలం ఓటు బంధం.' అని ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.

## కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయం

మొదటిపేజీ తరువాయి..

.రాజధాని అమరావతిలోని శాఖమూరు ప్రాంతాల్లో ఈ కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోద ముద్ర వేసింది. తెలంగాణ రాష్ట్రంలో. .భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం, ములుగు జిల్లా కేంద్రం(గిరిజన ప్రాంతం), .జగిత్యాల జిల్లా – వివరించారు. ఈ నాలుగు విద్యాలయాలు మారుమూల ప్రాంతాల్లో.. నాణ్యమైన ప్రాథమిక, సెకండరీ విద్యను అందించడంలో కీలకం కానున్నాయని కిషన్ రెడ్డి విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. తెలంగాణలో విద్యాభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నందుకు



రూరల్ మండలం చెల్గల్, .వనపర్తి జిల్లా – నాగవరం శివార్ ప్రాంతాల్లో విద్యాలయాలను కేంద్రం ఏర్పాటు చేయనుంది. మొదటిసారిగా అన్ని 57 కేంద్రీయ విద్యాలయాలను జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా మూడు సంవత్సరాల ప్రాథమిక ప్రీ-ప్రైమరీ తరగతులైన బాలవాటికలను కలిగి ఉంటాయి. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు కొత్తగా మరో నాలుగు కేంద్రీయ విద్యాలయాలను కేటాయించిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే ఉన్న 35 కేంద్రీయ విద్యాలయాలకు తోడుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం (యాస్పిరేషనల్ డిస్టిక్ట్), ములుగు జిల్లా కేంద్రం (గిరిజన ప్రాంతం), జగిత్యాల జిల్లా – జగిత్యాల రూరల్ మండలం చెల్గల, వనపర్తి జిల్లా – నాగవరం శివారులో ఏర్పాటు చేయనున్నట్టు ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు ధన్యవాదాలు చెప్పారు.గత రెండేళ్లలోనే కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో నాణ్యమైన సెకండరీ విద్యను అందించేందుకు రూ.400 కోట్లతో 832 పీఎం-శ్రీ స్కూల్స్‌ను మంజూరు చేసిందని కిషన్ రెడ్డి తెలిపారు.
దేశవ్యాప్తంగా పీఎం శ్రీ స్కూల్స్ కోసం ఎక్కువ కేటాయింపులు అందుకున్న రాష్ట్రం తెలంగాణనే కావడం విశేషమన్నారు. సమగ్రశిక్షా అభియాన్ కింద గత రెండేళ్లలో తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం దాదాపు రూ.2వేల కోట్లు కేటాయించిందని వివరించారు. దాదాపు రూ.వెయ్యి కోట్లతో ములుగు జిల్లాలో సమ్మక్క, సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీని కూడా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు.

## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం




కరీంనగర్,అక్టోబర్1(ప్రజాజ్యోతి): కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి పార్టీలకు ఓట్లు అడిగే అర్హత లేదని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడంతోపాటు 2028 లో తెలంగాణలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఆయన చెప్పారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కేంద్రం రూ.40 వేల కోట్ల విలువైన ఎరువులను రాయితీపై ఇస్తుందని, ఎరువుల కొరతను అడ్డుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వం.. కేంద్రంపై నెట్టడం సరికాదన్నారు. బీసీ రిజర్వేషన్లకు తాము కట్టుబడి ఉన్నట్లు చెప్పారు. అయితే కాంగ్రెస్ చిత్తశుద్ధితో పనిచేయడం లేదన్నారు. తెలంగాణ రాష్టంలో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో.. రాష్టంలోని ప్రధాన పార్టీలన్నీ ఎన్నికలకు రంగం సిద్ధం చేశాయి. ఈ నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. తమ పార్టీ బలహీనంగా లేదని, బలంగా ఉందని.. రానున్న స్థానిక ఎన్నికల్లో నెం.1గా నిలవబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. రామచందర్ రావు స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లపై అధికార పార్టీపై విమర్శలు చేశారు. ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చే ఉద్దేశ్యం జీవోలో లేనందున 42 శాతం రిజర్వేషన్లకు తాము మద్దతు ఇస్తున్నామని ఆయన తెలిపారు.ఈ విషయంలో ప్రభుత్వం ముందు నుండి నాటకాలు ఆడుతోందని ఆయన అన్నారు. అలాగే గవర్నర్, బీజేపీ అడ్డుకుంటున్నాయని ఆరోపించిందని, అయితే ఇప్పుడు జీవోను ఎలా జారీ చేశారని ఆయన ప్రశ్నించారు. ఈ జీవోను గతంలోనే ఇచ్చి ఉంటే సమస్య ఇంతవరకు వచ్చేది కాదని రామచందర్ రావు అభిప్రాయపడ్డారు. తమ పార్టీ ఎన్నికలకు పూర్తిగా సిద్ధంగా ఉందని రామచందర్ రావు ప్రకటించారు. స్థానిక ఎన్నికలపై కోర్టులకు వెళ్లిన వారికే ఆ విషయం తెలుసునని, తమకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో బీజేపీకి బలం బాగా పెరిగిందని, గత ఎన్నికల్లో ఓటింగ్ శాతం కూడా పెరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈసారి స్థానిక ఎన్నికల్లో తాము అత్యధిక స్థానాలు గెలుచుకుని నంబర్ వన్ పార్టీగా నిలుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## సమర్థంగా స్థానిక ఎన్నికల నిర్వహణ

మొదటిపేజీ తరువాయి..

నూతన డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. నూతన డీజీపీగా ఆయన లక్డీకపూల్‌లోని డీజీపీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. వేద మంత్రాలతో డీజీపీ కార్యాలయంలోకి ఆయన్ను పండితులు ఆహ్వానించారు. తెలంగాణ 6వ డీజీపీగా 1994 బ్యాచ్ ఐపీఎస్ అధికారి శివధర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మీడియా సమావేశంలో పాల్గొన్నారు. తెలంగాణ డీజీపీగా అవకాశం కల్పించిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. పోరాట మార్గం వీడేందుకు సిద్ధమని ఇటీవల నక్సల్స్ నేత లేఖ రాశారు. జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని వారిని కోరుతున్నాం. మావోయిస్టుల సిద్దాంతాలు ఆచరణలో విఫలమయ్యాయని భావిస్తున్నాం. లొంగిపోయిన వారికి అన్ని రకాలుగా అండగా ఉంటాం. రాష్ట్రంలో పోలీసుస్టేషన్ల సంఖ్య కంటే పోలీసుల్లో నైపుణ్యాలను పెంచేందుకు చర్యలు తీసుకుంటాం. పోలీసు శాఖ ప్రత్యేక విభాగాల్లోని ఖాళీలను నిపుణులతో భర్తీ చేస్తాం అని డీజీపీ తెలిపారు. తెలంగాణలో శాంతి భద్రతలు కాపాడం మా మొదటి కర్తవ్యం. తెలంగాణ అభివృధికి, పెట్టుబడులు రాకకు లా అండ్ ఆర్డర్ ఎంతగానో దోహదపడుతుంది. మా ముందు ఉన్న లక్ష్యం స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా నిర్వహించడం. మీడియా సహకారం చాలా అవసరం. పోలీస్ శాఖలో 17 వేల పోస్టులు ఖాళీ ఉన్నాయి, వాటిని భర్తీ చేయాలి. మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవడండి. మావోయిస్టులపై నమోదు అయిన కేసులు విషయంలో సానుకూలంగా వ్యవహరిస్తా. మావోయిస్టుపై వేధింపులు ఉండవు. ప్రభుత్వం ముందు మీరు ఆత్మసమర్పణ చేసుకోండి, ముందుకు రండి. మావోయిస్టు పార్టీ నుండి బయటికి రండి. మావోయిస్టు పొలిట్ బ్యూరో సుజాత ఇటీవలే మావోయిస్టు పార్టీని వీడారు. వేణుగోపాల్ ఇచిన స్టేట్మెంట్ జగన్ ఖండించారు. మావోయిస్ట్ నేత జగన్ ఇచిన స్టేట్మెంట్ అందరూ చూసాం. వీరి మధ్యలో సమస్యలు ఉన్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వం మావోయిస్టులకు అందించాల్సిన బెనిఫిట్స్ అందిస్తాం. సైబర్ క్రైమ్ నేరాలు అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకుంటాం. పోలీస్ సిబ్బంది స్కిల్స్ పెంచుతాం. బేసిక్ పోలింగ్ అండ్ విజువల్ పోలీసింగ్ మానిటరింగ్ సిస్టమ్ ఇంప్రూవ్ చేస్తాము' అని కొత్త డీజీపీ శివధర్ రెడ్డి చెప్పారు. నూతనంగా డిజిపిగా శివధర్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావును మర్యాద పూర్వకంగా కలిశారు. అదేవిధంగా, ఇంటలిజెన్స్ విభాగం అడిషనల్ డీజీ గా బాధ్యతలు చేపట్టిన విజయ్ కుమార్ కూడా సి.ఎస్ రామకృష్ణారావును మర్యాద పూర్వకంగా కలిశారు.



## గతానికి బిన్నంగా యధాతథంగా రెపోరేటు

మొదటిపేజీ తరువాయి..

సమావేశంలో ఏకంగా 50 బేసిస్ పాయింట్లు తగ్గించిన సంగతి తెలిసిందే. అలా మూడు వరుస సమీక్షల్లో కలిపి రెపోరేట్ 1శాతం తగ్గింది. ట్రంప్ టారిఫ్




ప్రకటనలు, అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో ఆగస్టులో మాత్రం యథాతథంగా 5.5 శాతం వద్దే ఉంచింది. కాగా, 2026-27 ఆర్థిక సంవత్సరానికి వినియోగదారుల ధరల ఆధారిత సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం 4 శాతం లేదా అంతకంటే తక్కువ స్థాయిలో ఉండవచ్చని ఎస్‌బీఐ నివేదిక అంచనా వేసింది. జీఎస్టీ హేతుబద్ధీకరణతో అక్టోబర్‌లో అది మరింత తక్కువ ఉండే అవకాశముందని తెలిపింది. దాంతో కీలక వడ్డీరేట్లను మరో 25 బేసిస్ పాయింట్లు తగ్గించేందుకు హేతుబద్ధత ఉందని పేర్కొన్న సంగతి తెలిసిందే. కానీ అంచనాలకు భిన్నంగా ఈసారి రేట్‌ను యథాతథంగా కొనసాగించింది. ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ తీసుకువచ్చిన జీఎస్టీ, ఇతర సంస్కరణలు దేశ ఆర్థికవృద్ధిపై అమెరికా సుంకాల ప్రభావాన్ని కొంతమేర భర్తీ చేస్తాయని ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం రెండో భాగంలో సుంకాలకు సంబంధించిన పరిణామాలు తగ్గే అవకాశం ఉందన్నారు. 2026 ఆర్థిక సంవత్సరానికి జీడీపీ వృద్ధి అంచనాలను 6.5 నుంచి 6.8 శాతానికి ఆర్బీఐ సవరించిందన్నారు. దీంతో అనుకూల పరిస్థితులు, తక్కువ ద్రవ్యోల్బణం, ద్రవ్య సడలింపుల ద్వారా ఆర్థిక వృద్ధి అంచనా స్థిరంగా ఉందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో దేశీయ ఆర్థిక కార్యకలాపాలు ఊపందుకున్నట్లు తెలిపారు. మోదీ ప్రభుత్వం ప్రకటించిన వృద్ధిని ప్రేరేపించే విధాన సంస్కరణలు అమెరికా సుంకాల ప్రతికూల ప్రభావాలను ఎదుర్కోవడానికి సహకరిస్తాయని ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు. సాఫ్ట్‌వేర్, సేవల ఎగుమతి బలంగా ఉందన్నారు. దేశంలోని 700.2 బిలియన్ డాలర్ల విదేశీ మారకపు నిల్వలు 11 నెలల దిగుమతులను సరిచేయడానికి సరిపోతాయన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బలమైన చెల్లింపులు అవసరమన్నారు. ద్రవ్యోల్బణం గురించి మాట్లాడుతూ.. భారత ఆర్థికవ్యవస్థ అధిక వృద్ధిని నమోదు చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. రూపాయి ఆధారిత లావాదేవీలను పెంచే లక్ష్యంతో నేపాల్, భూటాన్, శ్రీలంకలోని ప్రవాసులకు భారత రూపాయిలలో రుణాలు ఇవ్వడానికి బ్యాంకులను అనుమతించాలని ఆర్బీఐ ప్రతిపాదించింది. వాణిజ్యాన్ని సులభతరం చేయడానికి భారతదేశ ప్రధాన వాణిజ్య భాగస్వాముల కరెన్సీలకు పారదర్శక సూచన రేటును ఏర్పాటు చేయాలని సూచించింది..అదనంగా, కార్పొరేట్ బాండ్లు, వాణిజ్య పత్రాలలో పెట్టుబడులను అనుమతించడం, ప్రాంతీయ వాణిజ్యంలో రూపాయి ఏకీకరణను ప్రోత్సహించడం ద్వారా స్పెషల్ రూపీ వోస్ట్రో ఖాతా బ్యాలెన్స్‌ల వినియోగాన్ని విస్తరించాలని సూచించింది.

## బాసరలో ఘనంగా శరన్నవరాత్రి

నిర్మల్,అక్టోబర్1(ప్రజాజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రం బాసరలో దేవీ శరన్నవరాత్రులు వైభవంగా సాగుతున్నాయి. చదువులతల్లి సరస్వతి దేవీ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం సందర్భంగా అక్షరాభ్యాసాలు కూడా జోరుగా సాగాయి. ఈ సందర్భంగా బాసర ఆలయానికి భక్తజనం పోటెత్తారు. తెల్లవారుజాము నుంచే గోదావరిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారి దర్శనానికి బారులు తీరారు. చిన్నారులకు పెద్దఎత్తున అక్షరాభ్యాసాలు చేయిస్తున్నారు. ఉదయం 5 గంటల నుంచి చిన్నారులకు అక్షరాభ్యాసాలు ప్రారంభమయ్యాయి. వేకువజాము నుంచే అమ్మవారి వేదపారాయణం నిర్వహణ చేపట్టారు. ఏటా బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారి ఆలయంలో శారదీయ శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతాయి. రాష్ట్రం నుంచే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ముందుగా పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. అటు రైల్వే స్టేషన్‌లో భక్తుల సందడి కనిపించింది. బాసర సరస్వతీ అమ్మవారిని మూల నక్షత్రంలో దర్శించుకుంటే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకంతో సోమవార్ం భారీగా తరలివచ్చారు. ఆరోజు అక్షరాభ్యాసాలు కూడా పెద్ద ఎత్తున చేపట్టారు.

## యూపిలో ఘోర రోడ్డు ప్రమాదం

### చితాభస్మం కలిపేందుకు వెళుతున్న వారు దుర్మరణం

లక్నో,అక్టోబర్1(ప్రజాజ్యోతి): పండుగ వేళ విషాదకర ఘటన చోటు చేసుకున్నది. ఉత్తరప్రదేశ్ ముజఫర్‌నగర్‌లో భారీ రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు దుర్మరణం పాలయ్యారు. మృతులను హర్యానాకు చెందిన వారుగా గుర్తించారు. ఈ ఘటనలో ఓ వ్యక్తి ప్రాణాలతో బయటపడగా హాస్పిటల్‌కు తరలించి, చికిత్స అందిస్తున్నారు. పోలీసులు మృతదేహాలను స్వాధీనం చేసుకొని పోస్టుమార్టంకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సమాచారం మేరకు.. ముజఫర్‌నగర్‌లోని టిటావి ప్రాంతంలోని పానిపట్-ఖాతిమా రహదారిపై ఉన్న ధాబా వద్ద ఆగి ఉన్న ట్రక్కును కారు ఢీకొట్టింది. దాంతో కారులో ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు ఈ ప్రమాదంలో మరణించారు. ఆ కుటుంబం కర్నాల్ నుంచి హరిద్వార్‌కు వెళుతోంది. చితాభస్మ నిమజ్జనం కోసం హరిద్వార్‌కు వెళుతున్న హర్యానా కర్నాల్ జిల్లాలోని ఫరీద్‌పూర్‌కు చెందిన ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. ముజఫర్‌నగర్‌లోని పానిపట్-ఖాతిమా హైవేలోని బాగ్రా బైపాస్‌లోని ధాబా వద్ద ఆపి ఉంచిన ట్రక్కును కారు వెనుకకు ఢీకొట్టింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. బాధిత కుటుంబ పెద్ద ఇటీవల మరణించడంతో.. అతని కొడుకుతో పాటు ఇతర కుటుంబీకులు చితాభస్మాన్ని హరిద్వార్‌లోని గంగానదిలో నిమజ్జనం చేసేందుకు వెళ్తున్నారు. ఈ క్రమంలో కారు ప్రమాదానికి గురైంది. గాయాలతో ఓ వ్యక్తి ప్రమాదం నుంచి బయటపడగా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

**CHANGE OF NAME**

I, THUMURUGOTI JEENA W/O THUMURUGOTI SYAM SUNDAR PRASAD (Old Name) born on 11-06-1981 at adilabad earlier was holding passport no. G5749004 DT: 23-10-2007 hereby changing my name and henceforth in future I would be known as MEDABALIMI JEENA W/O THUMURUGOTI SYAM SUNDAR PRASAD (New name) F/No.102 HNo. 24/1/678/2 Pyari towers apartments, Mulapet Nellore 524003 Andhra Pradesh.

DECLARANT.
MEDABALIMI JEENA
W/O THUMURUGOTI SYAM SUNDAR PRASAD

Place: Nellore
Date: 31-09-2025

## బతుకమ్మ ఆడుతున్న ఆడపడుచులకు ఆర్థిక సహాయం



**లక్ష్మణ చాంద, అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి) :** మండలంలో బతుకమ్మ ఆడుతున్న ఆడపడుచులకు 39 మంది గ్రూపుల వారికి బతుకమ్మ ఖర్చులకోసం ఆర్థిక సహాయంగా ఒక్కొక్కరికి 3 వేల రూపాయల చొప్పున బుధవారం రోజున అయిండ్ల చంద్రమోహన్ రెడ్డి మొత్తము ఒక లక్ష 17వేల రూపాయలను సభ్యులకు అందజేశారు. ఆర్థిక సహాయాన్ని అందజేసి నందుకు బతుకమ్మ గ్రూపుల సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురకంటి ముత్యంరెడ్డి, మాజీ ఎంపీటీసీ ఓసరాజు, భీమ్ రెడ్డి, రవి, బతుకమ్మ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 1లో డీఎస్పీ ఉద్యోగం సాధించిన మండల వాసికి సన్మానం





**జన్నారం, అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండల కేంద్రంలోని పొనకల్ గ్రామపంచాయతీ పరిధిలోని గాంధీ నగర్ కాలనీకి చెందిన నగురి అనిల్ కుమార్ గ్రూప్ 1 ఫలితాల్లో 161 ర్యాంక్ సాధించి సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా డి.ఎస్.పి ఉద్యోగ నియామక పత్రాన్ని అందుకున్న సందర్భంగా బుధవారం రోజున జన్నారం మండల బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం మరియు శ్రీ సిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో డీఎస్పీ ఉద్యోగం సాధించిన నగురి అనిల్ కుమార్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీఎస్పీ ఉద్యోగం సాధించిన నాగూర్ అనిల్ కుమార్ ఇటు కన్నవారికి అటు మండలానికి పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చాడని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం నాయకులు కడార్ల నరసయ్య, ఆడేపు లక్ష్మీనారాయణ, కోడూరి చంద్రయ్య, కొంతం శంకరయ్య, మూల భాస్కర్ గౌడ్, గూడ అశోక్, శ్రీ సిద్ధి వినాయక యూత్ సభ్యులు శ్రీరామోజు శ్రవణ్ , చింతల వెంకటేష్, శరత్ చంద్ర, వినోద్ , నగురు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



**జన్నారం, అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండల కేంద్రతో పాటు మండలంలోని పలు గ్రామాలలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా సాగుతున్నాయి. దుర్గా దేవి వివిధ రూపాలలో భక్తులకు దర్శనమిస్తుండగా మండల కేంద్రంలోని మెదరివాడలో ఉన్న శ్రీ మహాలక్ష్మి దేవాలయంలో అమ్మవారు మహిషాసుర మర్దిని అవతారంలో దర్శనమిచ్చారు. వేద పండితులు గుండి నరహరి శర్మ, గుండి గణేష్ శర్మలచే అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అమ్మవారికి చేసే పూజలు ప్రత్యేకంగా ఉంటాయని, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆ అమ్మవారికి పూజలు చేసినట్లు వేద పండితులు తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## వృద్ధుల దినోత్సవం సందర్భంగా అన్నదానం



**జన్నారం, అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి) :** బుధవారం నాడు వృద్ధుల ప్రపంచ దినోత్సవం సందర్భంగా జన్నారం మండల కేంద్రంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా సాగింది. ఈ కార్యక్రమాన్ని తుడుము చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వృద్ధుల పట్ల గౌరవాన్ని పెంపొందించేందుకు, వారికి సానుభూతి చూపుతూ సమాజంలో ప్రతి ఒక్కరు ఆదర్శంగా నిలవాలని ట్రస్ట్ సభ్యులు సందేశమిచ్చారు. ఈ సందర్భంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు మరియు చైర్మన్ తుడుము రాజలింగు మాట్లాడుతూ, "సమాజంలో వృద్ధులు అనుభవజ్ఞులు, వారి సలహాలు, ఆశీస్సులు ప్రతి తరానికి దిశానిర్దేశం చేస్తాయి. వారిని గౌరవించడం మనందరి కర్తవ్యం" అని అన్నారు. ఆయనతో పాటు వైస్ చైర్మన్ తుడుము జ్యోతి వృద్ధులను ఆదరిస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతాయని తెలిపారు. అలాగే సెక్రటరీ రిక్కాజి వనజ, జాయింట్ సెక్రటరీలు రిక్కాజి రాజేష్, జాడి గంగాధర్, సలహాదారులు జాడి వెంకట్, నీలం రాజన్న, తుడుము రాజలింగు (జేసీబీ) తదితరులు పాల్గొని అన్నదాన సేవలో భాగమయ్యారు. వృద్ధులు ఈ సత్కారం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ట్రస్ట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. పాల్గొన్న ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ, సమాజంలో మానవీయ విలువలు నిలబెట్టడానికి, వృద్ధులకు అవసరమైన గౌరవం అందించడానికి ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో ముఖ్యమని గుర్తు చేశారు. జన్నారం మండలంలో ఈ కార్యక్రమం విశేషంగా నిలిచి స్థానికుల ప్రశంసలు అందుకుంది.

# హిందువుల ఐక్యతకు పంచ పరివర్తన్




**సోన్, అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి) :** హిందువుల ఐక్యతకు పంచ పరివర్తన్ ద్వారా ఆర్ ఎస్ ఎస్ కృషి చేస్తుందని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏ బివిపి) రాష్ట్ర ఉపాధ్యక్షులు నారి వినోద్ కుమార్ పేర్కొన్నారు. ఆర్.ఎస్.ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్.ఎస్.ఎస్ వెల్మల్ బొప్పారం శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విజయదశమి ఉత్సవం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో ప్రధాన వక్తగా పాల్గొని ఆయన ప్రసంగించారు. 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు, హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు, హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత, కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం మరియు పర్యావరణ పరిరక్షణ, పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్.ఎస్.ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అంకం ప్రేమ్ సాగర్ (విశ్రాంత మండల విద్యాధికారి) మాట్లాడుతూ ఆర్. ఎస్.ఎస్. ఈ దేశ అఖండతకు, వ్యక్తి నిర్మాణానికి, హిందుత్వ పరిరక్షణకు చేపడుతున్న చర్యలు అందరూ స్వాగతించాలని కోరారు. దేశ వ్యాప్తంగా చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆర్. ఎస్.ఎస్. ను ప్రజలకు చేరువ చేసిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఖండ కార్యవాహ ఆకారపు చిన్నయ్య, బౌద్ధిక్ ప్రముఖ్ వినోద్, స్వయంసేవకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓ చోట పెట్టాల్సిన విద్యుత్ మీటర్‌ని ఇష్టానుసారంగా పెడుతున్నారు

భూ బాధితుడు దుర్గం తిరుపతి ఆరోపణ





**ఆసిఫాబాద్, అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి) :** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలానికి చెందిన దుర్గం తిరుపతి మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడారు.. మండలంలోని ఇంద్రనగర్ ఇంటి నెంబర్ 4-97లో పెట్టాల్సిన విద్యుత్ మీటర్ నెంబర్ (6040103169)ని హనుమాన్ గల్లీలో అక్రమంగా ఓ బిల్డింగ్‌కి మీటరు పెట్టారని ఆరోపించారు. దీనిపై కార్యదర్శికి, విద్యుత్ శాఖ ఏడిఈకి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ఆరోపణలు చేశారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి వెంటనే వేరే చోటు వద్ద పెట్టిన మీటర్ ని తొలగించాలని కోరారు. గ్రామపంచాయతీ అనుమతి లేకుండా నిర్మించిన బిల్డింగ్‌కి విద్యుత్ మీటర్ పెట్టారని దీనిపై ఆరోపిస్తూ, విచారించాలన్నారు. ఇట్టి స్థలంపై కోర్టులో కేసు నడుస్తుందన్నారు. స్థలంలో నిర్మించిన బిల్డింగ్ అక్రమంగా కట్టారని ఆవేదన వ్యక్తంచేశారు. అట్టి స్థలం తిరుపతి తమదని పేర్కొన్నారు.



న్యాయం చేయాలని అధికారులను వేడుకుంటున్నారు. అయితే చట్టం ప్రకారం ఇలా అంటుంది. ఒక ఇంటికి పెట్టాల్సిన మీటర్‌ను మరో ఇంటికి పెట్టడం సాధ్యం కాదు. నియమాల ప్రకారం ఒక రిజిస్ట్రేషన్‌పై ఒకే విద్యుత్ మీటర్ జారీ చేయబడతుంది. ఒక ఇంటికి ఒకే మీటర్ ఉండాలి. రెండు మీటర్లు సెటప్ చేసుకోవడం చట్టవిరుద్ధంగా పరిగణించబడుతుంది. ఒక ఇంటికి సంబంధించిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల ఆధారంగా కేబుల్ మీటర్ జారీ చేసి ఉంటుంది. అయితే, ఒక అపార్ట్‌మెంట్ లేదా బిల్డింగ్‌లో ఫ్లాట్లకు వేర్వేరు రిజిస్ట్రేషన్లు ఉంటే, వాటికి సపరేట్ మీటర్లు ఇస్తారు. అంటే, ఒకే భవనంలో కొన్ని భాగాలంటే వేరు వేరు రిజిస్ట్రేషన్లు ఉంటే, అదనపు మీటర్లు పెట్టొచ్చు. కానీ ఒక మీటర్‌ను ఎట్లాంటి మరో ఇంటికి మార్చడం అనేది సాధ్యము కాదు మరియు చట్ట విరుద్ధం కూడా.

మరింతగా, ఒకే ఇంట్లో జాయింట్ ఫ్యామిలీ ఉంటే కూడా, సపరేట్ మీటర్లు కావాలంటే ఆ కుటుంబాలకు కొన్ని నిబంధనలు ఉంటాయి, అవి కూడా విద్యుత్ శాఖ అనుమతితో మాత్రమే సాధ్యం. ఒక మీటర్‌ను ఒక ఇంటికి మాత్రమే జారీ చేస్తారు. ఆ మీటర్‌ను మరో ఇంటికి మార్చడం చట్టవిరుద్ధం మరియు సాధ్యం కాదు. కానీ వేర్వేరు రిజిస్ట్రేషన్లపై వేర్వేరు మీటర్లు ఇవ్వబడవచ్చు అని చెబుతుంది.

## ఎస్ఆర్పి 3 గనిలో ఐఎన్టియుసి సభ్యత్వ నమోదు స్పెషల్ డ్రైవ్







**మంచిర్యాల, 1, అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ రియాలోని ఎస్ఆర్పి 3 గనిలో మొదటి బదిలీలో బుధవారం ఐఎన్టియుసి యూనియన్ ఆద్వర్యంలో సభ్యత్వ నమోదు ప్రత్యేక కార్యక్రమానికి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐఎన్టియుసి కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు జెట్టి శంకర్ రావు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని యూనియన్ పిట్ కార్యదర్శ ఆర్. గోపాల్, ఈ గని పిట్ కమిటీ కార్యవర్గం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గనిలోని అన్ని విభాగాల కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొని ఐఎన్టియుసి యూనియన్‌లో సభ్యులుగా చేరడం విశేషంగా నిలిచింది. యూనియన్ పట్ల కార్మికులు ప్రదర్శించిన మద్దతు అభినందనీయమని, యూనియన్ సెక్రటరీ జనరల్, శాశ్వత వేజ్ బోర్డు సభ్యులు, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్, బి.జనక్ ప్రసాద్ మార్గదర్శనంలో యూనియన్ స్కానర్ కు స్వయంగా సభ్యత్వం చెల్లింపుతో పాటు, కార్మికులకు 34 శాతం లాభాల వాటా, పిఎల్ఆర్ అండ్ దీపావళి బోనస్ అధిక శాతం పొందడంలో కీలకపాత్ర వహించారని జెట్టి శంకర్ రావు అన్నారు. జనక్ ప్రసాద్ కు ప్రత్యేక అభినందనలని అన్నారు. ఈ కార్యక్రమం కార్మికులలో ఉత్సాహాన్ని నింపి, ఐఎన్టీయూసీ పట్ల కార్మికులు విశ్వాసాన్ని వేలిబుచ్చారాన్నారు. ఈ సభ్యత్వ నమోదు స్పెషల్ డ్రై కార్యక్రమంలో యూనియన్ కేంద్ర నాయకులు - గరిగ స్వామి, ఏనుగు రవీందర్ రెడ్డిఏనుగు రవీందర్ రెడ్డి, జీవన్ జోయల్, వీరమల్లు, రణదీప్, సుధాకర్, యూత్ విభాగం కన్వీనర్ ప్రవీణ్, అసిస్టెంట్ పిటి కార్యదర్శి వేణు గోపాల్, నాయకులు తిరుపతి, సందీప్ చిరంజీవి, అశోక్, కార్మికులు పాల్గొన్నారు.

## ప్రతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వృద్ధుల సంక్షేమం కోసం ప్రత్యేక అధికారిని నియమించి, నిధులను కేటాయించాలి

ఏ.వేణు మాధవ్, కార్యదర్శి, తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్



**మంచిర్యాల, 1, అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** ప్రతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వృద్ధుల సంక్షేమం కొరకు ప్రత్యేక అధికారి నియమించి నిధులు కేటాయించి, ప్రతి గ్రామంలో వృద్ధుల మనో వికాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కార్యదర్శి, ఆళవందార్ వేణు మాధవ్ కోరారు. 35వ అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా పోచారం మున్సిపాలిటీ లోని సుప్రభాత్ టౌన్ షిప్ కొర్రెములలో "35వ అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సమావేశంను ఉద్దేశించి టాస్కా కార్యదర్శి వేణు మాధవ్ మాట్లాడుతూ, వయో వృద్ధులకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వాలు వృద్ధులకు ఆరోగ్య భీమా సౌకర్యం, వయోధికులకు, రైలు, బస్సు ప్రయాణంలో రాయితీలు కల్పించాలని, ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో అన్ని రకాల జబ్బులకు ఉచిత వైద్య చికిత్స చేయాలని, తల్లి తండ్రులను పోషించలేని వ్యక్తులను కఠినంగా శిక్షించాలన్నారు. వృద్ధులు ఎదుర్కొంటున్న సవాళ్ళను అధిగమించాలని 1990లో ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ ప్రతిపాదన మేరకు 1991 అక్టోబర్ 1 నుంచి ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం జరుపుతున్నారు. వయోవృద్ధులు తమ ఆరోగ్య పట్ల శ్రద్ధ వహిస్తూ, ఉప్పు, పంచదార, క్రొవ్వు పదార్థాలు తక్కువ మోతాదులో తీసుకోవాలని, తగిన వ్యాయామం, నడక కొనసాగించాలని, ప్రతి రోజు 7 నుంచి 8 గంటలు నిద్రించాలని, వృధ్యాప్యం అనివార్యం కనుక ఎక్కువ సమయం బంధు, మిత్రులతో సమయం గడుపుతూ ప్రశాంత జీవితాన్ని గడపాలని, తెలంగాణా రాష్ట్రంలో దాదాపు 40 లక్షల మంది వృద్ధులు ఉన్నారని, ప్రతి ఐదు వయో వృద్ధుల కుటుంబాలలో ఒక కుటుంబం ఆస్తులు కోల్పోయి, ఆదరణ లేక బాధ పడుతున్నారన్నారు . తల్లిదండ్రులు, వయోధికుల పోషణ మరియు సంక్షేమ చట్టం-2007 పటిష్టంగా అమలు పరచాలని, కనుక రాష్ట్ర ప్రభుత్వం వృద్ధుల కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్(టాస్కా) ఆధ్వర్యంలో 35 వ అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం"అధ్యక్షులు బంగారి రాజయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వయోవృద్ధులైన జె.కొమురయ్య, ఎస్.సత్యనారాయణలను శాలువలతో ఘనంగా సన్మానించారు. ఆళవందార్ వేణు మాధవ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో టాస్కా అధ్యక్షులు బంగారి రాజయ్య, కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్, కొట్టే మల్లయ్య ఎం.రాజనర్సు, సత్యనారాయణ, లక్ష్మినారాయణ, ఏ.ప్రభాకర్, చుక్కల నర్సయ్య, హరనాథ్, ప్రతాప్ సింగ్, సర్జిత్ సింగ్, బంగారి మల్లయ్య, టి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తిలక్ వర్మకి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సన్మానం



**ఖానాపూర్ అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి) :** ఇటీవల జరిగిన ఆసియా కప్ క్రికెట్ క్రీడా ఫైనల్లో పాకిస్తాన్ టీంకు తన సంచలమైన ఆటతో మట్టి కరిపించిన ప్రముఖ భారత క్రీడాకారుడు తిలక్ వర్మను ఖానాపూర్ శాసనసభ్యులు వెడమ బొజ్జు పటేల్, హైదరాబాద్లోని తన ఛాంబర్ లో ఘనంగా సన్మానించారు ఇండియా గెలుపులో ప్రముఖపాత్ర పోషించిన యువ క్రికెటర్ తిలక్ వర్మ ఆట తీరు పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తిలక్ వర్మ బొజ్జు పటేల్ కి క్యాప్‌ను గుర్తుగా బహుమతిగా అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇలాంటి విజయాలు దేశానికి మరెన్నో అందించాలని తిలక్ వర్మను కొనియాడుతూ అభినందించారు ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణ అధికారులకు శిక్షణ





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 1, (ప్రజాజ్యోతి) :** జిల్లాలో జరగబోయే జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు మెంబర్ల వంటి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి అధికారులకు శిక్షణా కార్యక్రమం బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా శిక్షకులు మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, నిష్పక్షపాత ధోరణి అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియలో ఆర్వోలకు, ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి బృందాలకు తగిన విధులు, బాధ్యతలు ఎలా నిర్వహించాలి అనే అంశంపై విపులంగా అవగాహన కల్పించారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, పోలింగ్ రోజు నిబంధనలు, ఎలక్షన్ మెటీరియల్ వినియోగం, ఎటువంటి లోపాలు లేకుండా విధులు నిర్వర్తించాలన్న విషయాలు అధికారులకు వివరించారు. గ్రామపంచాయతీ ఎన్నికల సమయంలో నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని కూడా సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలపర్చడంలో ప్రతి అధికారికి పాత్ర ఎంతో కీలకమని గుర్తుచేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో గోవింద్, డిపిఓ శ్రీనివాస్, డీఈవో భోజన్న, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శోభాయమానంగా దుర్గమ్మ ఊరేగింపు సేవ





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 1, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రం లోని స్థానిక బాగులవాడ ఆంజనేయ స్వామి దేవాలయంలో గత 45 సంవత్సరాలుగా దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తు న్నారు. ఈ సందర్భంగా గత 15 సంవత్సరాలుగా దుర్గ ఊరేగింపు సేవ నిర్వహిస్తున్నారు దీనిలో భాగంగా మంగళవారం రాత్రి దుర్గాష్టమి సందర్భంగా వైభవంగా దుర్గమ్మ ఊరేగింపు సేవ జరిపారు సాయంత్రం నిత్య ఆరాధన అనంతరం అందంగా పుష్పాలతో అలంకరించిన సేవ పైన అమ్మవారిని వేంచేపు చేసి భాజ భజంత్రీలతో మహిళల మంగళ హారతులతో వేద పండితులు ఇందుర్తి ఆచార్య కళ్యాణ్ చక్కగా అమ్మవారికి పూజలు నిర్వహించి సేవను ప్రారంభించారు కాలనీకి చెందిన భక్తులు విశేష సంఖ్యలో దుర్గమ్మ నామస్మరణంతో సేవను ముందుకు తీసుకువెళ్లారు బాగులవాడ నగరేశ్వర వాడ రెండు కాలనీలలో ప్రతి వీధి లో మహిళలు మంగళహారతులతో దుర్గమ్మకు స్వాగతం పలికారు దుర్గమ్మ సేవ శోభాయమానంగా మూడు గంటలు కాలనీలో ఊరేగింపుగా తిరిగింది అనంతరం ఆలయంలోకి తీసుకువచ్చి నివేదనలు మంగళహారతులు సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

## ఉధ్యాన పంటలకు ప్రోత్సాహం

- అధిక దిగుబడులను ఇచ్చే హైబ్రిడ్ కూరగాయల సాగుకు ఉద్యాన శాఖ పెద్ద ఎత్తున ప్రోత్సాహం
- రైతులు ఉద్యాన శాఖ అందించే సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలి



**బజార్‌హత్నూర్ ప్రజా జ్యోతి 01 అక్టోబర్ :** తెలంగాణ ఉద్యానవన శాఖ 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఉద్యాన పంటల ప్రణాళిక ఖరారు చేసింది. రైతులకు అవగాహన. రాయితీ పథకాలు అందిస్తోంది. జాతీయ సమీకృత ఉద్యాన అభివృద్ధి మిషన్ - 2025-26 పథకంలో భాగంగా తక్కువ ఖర్చుతో అధిక లాభాలను పొందే ఉద్యాన పంటలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది. ఈ పంటల సాగు పై బజార్‌హత్నూర్ మండల కేంద్రంలోని బొజ్జె వార్ దేవేందర్ అనె రైతుకు మిర్చి పంట పై అవగాహన కల్పించారు రాయితీల గురించి మాట్లాడుతూ ఉద్యాన శాఖ కు 1000 ఎకరాల్లో హైబ్రిడ్ కూరగాయల సాగును విస్తరించడానికి లక్ష్యం నిర్దేశించబడింది. తద్వారా కూరగాయల ధరలను నియంత్రించి జిల్లా ప్రజలకు అందుబాటు ధరలలో కూరగాయలు ఉంటాయి. ఈ పథకంలో భాగంగా హైబ్రిడ్ కూరగాయల సాగుకు ఎకరానికి రూపాయలు 9600 ప్రోత్సాహకంగా నేరుగా రైతుల ఖాతాలో జమ చేయబడుతుంది. గరిష్టంగా రైతుకు ఐదు ఎకరాల వరకు అందించబడుతుంది. నాణ్యమైన టమోటా, వంకాయ, మిరప, క్యాబేజీ, కాలీఫ్లవర్ కూరగాయల నారు ఉద్యాన శాఖ చే లైసెన్స్ పొందిన నర్సరీ నుంచి రైతులు తీసుకోవాలి. ఆసక్తి కల రైతులు పట్టా పాస్ బుక్, బ్యాంక్ పాస్ బుక్, ఆధార్ కార్డ్ కాపీ మరియు లైసెన్స్ కలిగిన సరైన విత్తన లేదా కూరగాయల నారు బిల్లు, ఎరువులు పురుగు మందుల బిల్లుతో స్థానిక ఉద్యాన విస్తరణ అధికారులను సంప్రదించగలరని ఉద్యాన అధికారి కే క్రాంతి కుమార్ తెలిపారు. క్లస్టర్ ఉద్యాన విస్తరణ అధికారుల సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.

బోథ్ భూమయ్య 94402 03768, గుడిహత్నూర్ గణేష్ 7989161259, జైనథ్ సతీష్ 8106048139

తాంసి శైలజ 9492605546. ఈ యొక్క అధికారుల చేరవాణి నెంబర్లకు ఫోన్ చేసి సంప్రదించాలని అన్నారు.

### నారాయణపేట్‌లో హజ్రత్ సయ్యద్ షా
## మహమ్మద్ తఖీ సబ్జ్‌పోష్ ఖాద్రీ రహ్ వార్షిక ఉరుసు

ఉరుసు వేడుకలకు ఈరోజు పతాకా ఊరేగింపుతో ప్రారంభం



**నారాయణపేట్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి)** నారాయణపేట్ పట్టణంలోని హ్రజత్ సయ్యద్ షా మహమ్మద్ తఖీ సబ్జ్‌పోష్ ఖాద్రీ రహ్ దర్గాలో 4 రోజులపాటు జరిగే వార్షిక ఉరుసు వేడుకలు అక్టోబర్ 2వ తేదీన పతాకా ఊరేగింపుతో ప్రారంభమవుతాయి. ఈ వేడుకలకు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, ముంబై, అహ్మదాబాద్ ప్రాంతాల నుంచి కూడా వేలాదిమంది మత భేదం లేకుండా పాల్గొంటారు. భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందించేందుకు దర్గా సజ్జాదానషీన్ మరియు నిర్వాహకుల ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా దర్గా తఖీబాబా రహ్ సజ్జాదానషీన్ సయ్యద్ షా గియాస్‌ద్దీన్ ఖాద్రీ గారు ఈ రోజు ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించి వివరాలను వెల్లడించారు.

**ఉరుసు కార్యక్రమం ప్రకారం:**

- అక్టోబర్ 2, గురువారం %-% నమాజ్-ఎ-అస్ర్ అనంతరం పట్టణంలోని పటేల్ హౌస్, జామియా మస్జిద్ సమీపం నుండి పతాకా ఊరేగింపు ప్రారంభమై, మగ్రిబ్‌కు ముందు దర్గా ఫర్ష్ వద్ద ముగుస్తుంది.
- అక్టోబర్ 3, శుక్రవారం %-% నమాజ్-ఎ-ఇషా అనంతరం సందల్ ఊరేగింపు ప్రారంభమవుతుంది. వేలాది మంది మురీదులు, భక్తులు ఇందులో పాల్గొంటారు. ఫజర్‌కు ముందు సందల్ మాలి కార్యక్రమాన్ని సజ్జాదానషీన్ సయ్యద్ షా గియాస్‌ద్దీన్ ఖాద్రీ గారు, వారసుడు హాఫిజ్ సయ్యద్ మహమ్మద్ తఖీ రాబియ్ (ముస్తఫా ఖాద్రీ) నిర్వహిస్తారు.
- అక్టోబర్ 4, శనివారం %-% గియారవీ షరీఫ్ జరుగుతుంది. నమాజ్-ఎ-ఇషా అనంతరం దర్గా ఆవరణలో మహ్ఫిల్-ఎ-నాత్ జరుగుతుంది.
- అక్టోబర్ 5, ఆదివారం %-% నమాజ్-ఎ-ఫజర్ అనంతరం మహ్ఫిల్-ఎ-జియారత్ జరుగుతుంది. ఈ సందర్భంగా అజ్మత్-ఎ-ఔలియా మహాసభ నిర్వహించబడుతుంది. దీనిలో ప్రధాన అతిథిగా మౌలానా సయ్యద్ షా అజీజుల్లా ఖాద్రీ (మాజీ శైఖ్-అల్-మాకూలాత్, జామియా నిజామియా, హైదరాబాద్) మరియు ఇతర స్థానిక ఉలమా ప్రసంగిస్తారు. అదే రోజు నమాజ్-ఎ-ఇషా అనంతరం దర్గాలో మహ్ఫిల్-ఎ-సమా నిర్వహించబడుతుంది. ఈ మహ్ఫిల్‌లో మషాయిఖ్‌తో పాటు రాజకీయ పార్టీల నేతలు కూడా పాల్గొంటారు. ఈ సందర్భంగా హైదరాబాదుకు చెందిన జాకిర్ తాజీ ఖవ్వాలి పార్టీ, మలిక్ ఉజ్జమాన్ ఖవ్వాలి పార్టీలు నాత్, మన్‌ఖబత్ కవ్వాలీలు పాడతారు. ఉరుసు సమయంలో జరిగే అన్ని సమావేశాలను హాఫిజ్ మహ్మద్ చంద్ పాషా (లెక్చరర్) నిర్వహిస్తారు. దర్గా నిర్వాహకులు హాజీ మహ్మద్ నవాజ్ మౌసీ, హాజీ మహ్మద్ రఫీక్చంద్ గారు భక్తులు, ప్రజలు అందరూ ఉరుసు వేడుకల్లో పాల్గొని దయార్థం కావాలని కోరారు.

# ఆరు గ్యారంటీల అమలు ఎక్కడ..?

**చిన్నంబావి,మండలం అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి)** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల్లో భాగంగా ఆరు గ్యారంటీలు అమలయ్యే దెప్పుడు అని బీజేపీ రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య, నాగర్ కర్నూల్ జనరల్ సెక్రెటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు బొగ్గ కురుమయ్య,అధ్యర్యంలో బుధవారం చిన్నంబావి మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పత్రిక మీడియా సమావేశం నిర్వహించారు. జనరల్ సెక్రెటరీ జగ్గరి శ్రీధర్ రెడ్డి, మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పేదల సంక్షేమానికి



కృషి చేస్తుందన్నారు. బీజేపీ రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య, ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక%శీ%గా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఉచిత బస్సు, ఉచిత కరెంటు, ఉచిత సిలిండర్, ఇస్తున్నా%శీ% అంటూ చెప్తున్నారు కానీ గ్రామాలలోని స్థానిక సమస్యలపై అభివృద్ధి పనుల విషయంలో పట్టించుకోవడం లేదన్నారు. ఆరు గ్యారెంటీలు ఎక్కడ కూడా అమలైన దాఖలాలు లేవన్నారు. మహిళలకు 2500 భృతి, రాజీవ్ యువ వికాస%శీ% పేరుతో యువతను కాంగ్రెస్ మోసం చేసిందని అన్నారు ఏటా రైతులకు, కౌలు రైతులకు పెట్టుబడి సాయం కింద ఎకరానికి రూ.15 వేలు వ్యవసాయ కూలీలకు ఏటా రూ.12వేలు బ్యాంక్ ఖాతాలో జమ చేస్తాం చెప్పి.అమలు పరచలేదన్నారువడ్లకు క్వింటాలుకు రూ.500 సన్నవడ్లకు బోనస్ ఇవ్వనేలేదు వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళల పింఛన్ రూ.4వేలకు పెంచుతాం అమలు కాలేదు ఆరోగ్యశ్రీ కవరేజీని 10 లక్షలకు పెంచి, రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమాగా చేయలేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ నాయకులు మండిపడ్డారు "పేదల సొమ్ముతో పెద్దల బడా బాబులా అప్పు మాఫీ" చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు పెద్దల అప్పులను మాఫీ చేస్తూ, పేద ప్రజల డబ్బును వృథా చేస్తోందని బీజేపీ రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య తీవ్రంగా మండిపడ్డారు.రెడ్డి వర్గానికి చెందిన పారిశ్రామికవేత్త టి. సుబ్బరామిరెడ్డి బ్యాంకుల ద్వారా ₹8,000 కోట్ల భారీ రుణం తీసుకొని ఒక సంస్థ నుంచి మరొక సంస్థకు మళ్లించిన కారణంగా నష్టం కలిగించారని, ఆ అప్పులో ₹5,100 కోట్లను సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాఫీ చేయడం పేదల సొమ్ము. ఇది ప్రజల సొమ్ము, ప్రజా పనుల రూపంలో వినియోగించాల్సిన నిధులు అని, పెద్దల బాకీలు తీర్చడం దారిదాప్యం కాదా అని ప్రశ్నించారు.అలాగే ఒక ప్రముఖ హోటల్ యజమానికి ఉన్న ₹5,200 కోట్ల అప్పులో ₹2,100 కోట్లు మాఫీ చేయడం కూడా పేద ప్రజల పట్ల ద్రోహమని ఆరోపించారు.హిందువుల పండుగల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై కూడా నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి హిందూ పండుగకే బస్సు ఛార్జీలను 50% పెంచడం, మరోవైపు మహిళలకు ఆధార్ చూపిస్తే ఉచిత ప్రయాణం ఇస్తామనే వాగ్దానం చేసి, వాస్తవానికి భార్య ఉచితంగా వెళ్తే భర్తపై పూర్తి భారం మోపడం దుర్మార్గమని మండిపడ్డారు. ఒటూ బీజేపీ నాయకులు ప్రశ్నించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గట్టి బుద్ధి చెబుతారని ధీమా వ్యక్తం చేశారు.ప్రజలందరూ గమనిస్తున్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటుతుందని ప్రజలందరూ బీజేపీ వైపే ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొగ్గ కురుమయ్య,రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య,జనరల్ సెక్రెటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి, యువ మోర్చా అధ్యక్షులు కేతపగ విజయకుమార్,ఎస్సీ మోర్చా అధ్యక్షులు కత్తి జానీ, ఉగ్ర నరసింహ, మండల ఉపాధ్యక్షులు గణేష్ రెడ్డి న%శీ%ది శేఖర్ రెడ్డి రాజ వర్ధన్ రెడ్డి పసుల గోపాల్ నాయుడు వెల్టూరు మద్దిలేటి కత్తి రాజు తగరం బాలక్రిష్టి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ






**గద్వాల అక్టోబర్ 01(ప్రజా జ్యోతి ప్రతినిధి):** జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించడానికి అధికారులు పూర్తి బాధ్యతతో పని చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ అన్నారు. బుధవారం ఐడిఓసి సమావేశం హాలు నందు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు,స్టాటిక్ సర్విలేయన్స్ బృందాలతో సమావేశం నిర్వహించి ఎన్నికల విధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,జడ్పీటీసీ, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందన్నారు.ఎన్నికల ప్రకటన వెలువడిన నాటి నుండి కౌటింగ్ ముగిసే వరకు ఎలాంటి అక్రమ చర్యలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ కోసం ఫ్లయింగ్ స్క్వాడ్‌లు,స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలో ప్రతి మండలానికి ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ మొత్తం 13 ఫ్లయింగ్ స్క్వాడ్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 24/7 పర్యవేక్షణతో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘన,అక్రమంగా డబ్బు, మద్యం సరఫరా, ప్రలోభాలు,బహుమతులు ఇవ్వడం వంటి వాటిని పకడ్బందీగా నియంత్రించాలని ఆదేశించారు. ఎక్కడైనా సమస్యాత్మక ప్రదేశాలలో ప్రత్యేకమైన ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలు సకాలంలో చేరుకోలేని పక్షంలో కంట్రోల్ రూం కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. జిల్లాలోని నలు మూలల చెక్ పోస్ట ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో నాలుగు చెక్‌పోస్టుల వద్ద 12 స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలను, మూడు షిఫ్టులలో చురుకుగా విధులు నిర్వర్తించేలా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఎక్కడైనా వాహనాల్లో రూ.50,000 లేదా కొత్త వస్తువులు, రూ.10,000 కంటే పైగా విలువైన బహుమతులు ఎక్కువగా రవాణా అవుతున్నట్లు కనిపిస్తే, స్పష్టమైన ఆధారాలు లేకుండా సందేహాస్పదంగా ఉంటే వెంటనే వాటిని సీజ్ చేయాలని,స్వాధీనం చేసుకున్న వస్తువులను పూర్తిగా వీడియో కవర్‌తో సీజ్ చేయాలని ఆదేశించారు.ప్రతి సీజ్‌కు అనుబంధము-బి ప్రకారంగా రసీదు ఇవ్వాలన్నారు.స్వాధీనం చేసిన వస్తువులు సంబంధిత పోలీస్ స్టేషన్‌లో భద్రపరచాలని అన్నారు. తనిఖీలు మర్యాదపూర్వకంగా, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్వహించాలన్నారు. ఎఫ్ఎస్‌టీ,ఎస్.ఎస్.టీ బృందాలు తనిఖీల వివరాలను ఎప్పటికప్పుడు రిపోర్టు చేయడం అత్యంత అవసరమన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రాజకీయ పార్టీలు,అభ్యర్థులు చేసే ప్రతీ ఖర్చును ఎప్పటికప్పుడు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.ఓటర్లను భయభ్రాంతులకు గురి చేయడం, లేదా ప్రలోభాలకు గురిచేయడం లాంటి ఏ కార్యక్రమం చేసినా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశం లో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు,డిఎస్పీ మొగల్లయ్య, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్ సర్విలేయన్స్ బృందాలు, తదితరులు పాల్గొన్నారు.

# విజయదశమి విజయానికి, ధైర్యానికి ప్రతీక

– జిల్లా ప్రజలకు దసరా పండగ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి** నాగర్కర్నూల్ జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ బాదావత్ సంతోష్,విజయదశమి (దసరా) పండగ విజయానికి, ధైర్యానికి ప్రతీక అని... ఎప్పటికైనా మంచికే విజయం వరిస్తుందని తెలియజేసేందుకు ఈ పండగ నిదర్శమని నాగర్కర్నూల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. దసరా పండగ సందర్భంగా జిల్లా ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఆయన ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ విజయదశమి (దసరా) విజయం, ధైర్యంతో పాటు మంచితనానికి ప్రతీకగా పాండవులువనవాసానికి వెళ్ళి విజయం సాధించినట్లుగా గతంలో



పురాణాల్లో నిలవగా... ప్రస్తుతం కూడా ఎప్పటికైనా మంచినే విజయం వరిస్తుందని తెలియజేస్తోందని కలెక్టర్ సంతోష్ పేర్కొన్నారు. తెలిపారు, అలాగే దేవీశరన్నవరాత్రులను పురస్కరించుకొని దుర్గామాతకు పూజలు చేయడం... మాలాధారణ చేసిన భక్తులందరూ తొమ్మిది రోజుల పాటు ఎంతో నిష్ఠతో, భక్తితో ఆయా అలంకరణలతో ప్రతినిత్యం అమ్మవారిని కొలుస్తారని వారందరికీ మంచి జరగాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకాంక్షించారు. విజయదశమి రోజున అమ్మవారికి ప్రత్యేక పూజలు జరగడంతో అవి భక్తులకు ఆధ్యాత్మికతను, ఆనందాన్ని, వారు చేసి పూజలకు ప్రతిఫలాన్ని ఇచ్చేలా దుర్గామాత ఆశీస్సులు ఉండాలని కోరారు. విజయదశమి (దసరా) పండగను ఆనందంతో, ఉత్సాహంతో, సౌభాగ్యాన్ని పెంపొందించే విధంగా జరుపుకోవాలన్నారు. జిల్లాలోని ప్రతి కుటుంబం, గ్రామం, పట్టణాల్లో భక్తి, ఐకమత్యం, సంప్రదాయ విలువలతో పండగను చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

### దుర్గదేవి మహిషాసుర మైతీని అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు





**కొల్లాపూర్ అక్టోబర్ 1 ప్రజా జ్యోతి.** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గాదేవి మహిషాసుర మైతీని అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. శమీ వృక్షం మండపం లోపల అమ్మవారిని




అర్చకులు ప్రత్యేక పూజ నిర్వహించారు.అమ్మవారికి భక్తులు తీసుకువచ్చిన పట్టు వస్త్రాలతో పూలతో అలంకరించారు. తీర్థప్రసాదాలు అన్న భోజనాలు కార్యక్రమాలు మండపంలో భక్తులకు కమిటీ అధ్వారంలో నిర్వహించారు. మహిళలు భక్తి శ్రద్ధతో అమ్మవారికి పూజ చేశారు. తదుపరి మహిళలు అమ్మవారి విగ్రహం ముందు కుంకుమార్చనలు శివలింగమునకు టెంకాయ పాలతో అభిషేకాలు నీళ్లతో అభిషేకాలు సమర్పించుకున్న భక్తులు. కార్యక్రమంలో. కమిటీ సభ్యులు భక్తులు చిన్నారులు యువత తదితరులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులపై తైబజార్ గుత్తదారుడు అక్రమ వసూళ్లు



**కొల్లాపూర్ అక్టోబర్ 1 ప్రజా జ్యోతి.** కొల్లాపూర్ పట్టణ లో జరుగు ఆదివారం మార్కెట్కు వివిధ గ్రామాల నుండి కూరగాయలను టౌనుకు తీసుకువచ్చి వ్యాపారం చేస్తూ ఉంటారు. అలాంటి వారిపై కూడా స్థానికంగా ఉన్నవారు పైసలు ఇవ్వాలని తై బజార్ యజమాని మార్కెట్లో



కూరగాయలు అమ్ముకునే వాళ్ళ నుంచి డబ్బులు వసూలు చేస్తూ వాటికి రసీదులు ఇవ్వకుండా డబ్బులు తీసుకుంటున్నారని, ప్రజా వికాస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్ కలమంద శేఖర్ బిఆర్ఎస్ నాయకులు డీకే మాదిగ ఒక ప్రకటనలో తెలిపారు. అదే కాకుండా బస్టాండ్ పరిధిలో అరటి పండ్లు మోసంబీలు,ఆపిల్ పండ్లు అమ్ముకునే వాళ్ళదగ్గర టీహోటల్ వాళ్ళదగ్గర అక్రమంగా డబ్బులు వసూలు చేస్తూ వాటికి రసీదులు ఇవ్వకుండా, ఉండడం ఎంతవరకు సమంజసం అని కలమంద శేఖర్,డీకే మాదిగ తైబజార్ గుత్తదారుడు చేస్తున్న అరాచకాలపై మండిపడ్డారు.ఒకపక్క నగర పంచాయతీ వాళ్లు మైకులో స్పష్టంగా తైబజార్ గుత్తదారుడికీ డబ్బులు ఇచ్చినప్పుడు వారి చేత రిసిప్ట్ తీసుకోవాలని మైకులో అనౌన్స్మెంట్ చేసిన పట్టించుకోని తైబజార్ యజమాని! ఇలాగే గత పది సంవత్సరాలుగా,చేసి మళ్లీ,ఈసం ఇప్పుడు ఈ రకంగా ప్రతి ఆదివారం కూరగాయల అమ్ముకునే వాళ్ళ చేత అక్రమంగా డబ్బులు వసూలు చేస్తూ, అదేవిధంగా బస్టాండ్ ఆవరణలో పండ్లు అమ్ముకునే వాళ్ళ చేత డబ్బులు వసూలు చేస్తూ రసీదులు ఇవ్వకుండా డబ్బు సొమ్ము చేసుకున్న తైబజార్ గుత్తదారుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజా వికాస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్ కలమంద శేఖర్ డీకే మాదిగ డిమాండ్ చేశారు.అదేవిధంగా సీతాఫలం అమ్ముకునే వాళ్ళ దగ్గర మరియు మైసమ్మ జాతర రోజు కోళ్లు అమ్ముకునే వాళ్ళ దగ్గర అక్రమంగా డబ్బు వసూలు చేస్తున్నాడని కలమంద శేఖర్,డీకే మాదిగ తెలిపారు.అయితే తై బజార్ గుత్త్యదారుడిపై పై ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజా వికాస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్ కలమంద శేఖర్ డీకే మాదిగ ఒక ప్రకటనలో తెలిపారు

### ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామపంచాయతీ సర్పంచ్
# ఎన్నికల నిర్వహణకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలి

– రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్ అక్టోబర్ 01 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** జిల్లాలో జరగబోయే ఎం.పి.టి.సి, జడ్.పి.టి.సి గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటించి, సహకరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కోరారు. బుధవారం కలెక్టరేట్ వి.సి.కాన్ఫరెన్స్ హాల్ లో రాజకీయ పార్టీ ల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే ఎన్నికలలో ప్రతి ఒక్కరూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, (ఎన్నికల నియమావళి) ని పాటిస్తూ ఎన్నికలు సజావుగా నిర్వహణకు సహకరించాలన్నారు, జిల్లాలో జడ్.పి.టి.సి, ఎం.పి.టి.సి, రెండు విడతల్లో, గ్రామ పంచాయతీ మూడు విడతల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల నిబంధనలకు సంబంధించి తీసుకోవలసిన చర్యలు, నామినేషన్ల



ప్రక్రియ, స్క్రూటినీ, ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థుల వ్యయ పరిమితి ఎన్నికలు నిబంధనలు తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు కలెక్టర్ కు వివరించారు ఫ్లయింగ్ స్క్వాడ్స్, ఎస్.ఎస్.టిలను నియమించినట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ సూచించిన ప్రకారం జిల్లాలో ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జడ్.పి.సి.ఈ.ఓ, వెంకటరెడ్డి, డి.పి.ఓ పార్థ సారథి,ఆర్.డి.ఓ నవీన్, రాజకీయ పార్టీల ప్రతినిధుల, తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి ఆదేశాలతో
## విజయదశమి ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు

నేడు పట్టణ పురవీదుల్లో మహారాష్ట్ర
ప్రత్యేక బ్యాండ్, అమ్మవారి వేషధారణలతో శోభాయాత్ర



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి):** మక్తల్ పట్టణంలో గురువారం విజయదశమి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ప్రత్యేక శ్రద్ధతో మక్తల్ పట్టణ కేంద్రంలో దసరా ఉత్సవాలను కనివిని ఎరుగని రీతిలో అంగరంగా వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. విజయదశమి ఉత్సవాలకు కొత్త ఓరవడికి శ్రీకారంగా ఆధ్యాత్మిక భక్తి పాటలతో శోభాయాత్రను నిర్వహించే విధంగా అమ్మవారి కాళికాదేవి వేషాదరణలతో శోభయాత్రను పూర్తిగా ఉత్తర భారత దేశంలో నిర్వహించే విధంగా మక్తల్ పట్టణంలో శోభాయాత్ర చేపట్టాలని ఏర్పాట్లు జర్గుతున్నాయి. విజయదశమి రోజు స్థానిక నల్లజానమ్మ ఆలయంలో మంత్రి వాకిటి శ్రీహరి అమ్మవారికి ప్రత్యేక హారతి నిర్వహించిన అనంతరం నుంచి మధ్యాహ్నం 3(మూడు) గంటలకు. ప్రత్యేక పూజలు చేసి శోభయాత్రను ఆధ్యాత్మిక వేత్తలు,ధార్మిక సంస్థలు,అఖిల పక్ష నాయకులు,రాజకీయ పుర ప్రముఖులు, యువకులు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనే విధంగా సూచించారు. ఈ శోభా యాత్ర నల్లజానమ్మ ఆలయం నుంచి పాత బజార్, నేతాజీ నగర్, వాకిటి వీధి,మారుతి నగర్ , యాదవ నగర్.గోపాలస్వామి మందిరం పాత టాకీస్, బ్రాహ్మణ వాడ, ఆజాద్ నగర్ మీదుగా రాంలీలా మైదానం చేరుకుని విజయదశమిని పురస్కరించుకుని సాయంత్రం నిర్వహించే రావణ దహన కార్యక్రమంతో ముగింపు ఉండె విధంగా మంత్రి వాకిటి శ్రీహరి ప్రత్యేక చొరవ తీసుకొని,ఏర్పాట్లకు చర్యలు చేపడుతున్నారు. ఇలాంటి శోభాయాత్ర ఉమ్మడి జిల్లాలో ఎక్కడ జరగలేదని అందుకుగాను శోభాయాత్ర జరిగే ప్రాంతాలలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేస్తున్నట్లు రక్షించేందుకు ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. దసరా ఉత్సవాలకు మక్తల్ పట్టణంలోని పుర ప్రజలందరూ తిలకించే విధంగా ఏర్పాట్లతో ఉత్సవాలను నిర్వహిస్తున్నామని మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి తెలిపారు.

# శ్రీ మహిషాసుర మర్దిని అలంకారంలో వాసవి మాత

**మల్దకల్ అక్టోబర్ 01(ప్రజా జ్యోతి డివిజన్):** దసరా నవరాత్రి ఉత్సవాలు 10వ,రోజు వైభవంగా జరుగుతున్నాయి. మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో బుధవారం అమ్మవారిని శ్రీ మహిషాసుర మర్దినిగా అలంకరించి ఆలయ అర్చకులు రమేష్, రవి, చైతన్య, ప్రద్యుమ్నలు విశేష పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారికి నివేదన, మంగళ హారతులు చేశారు. బుధవారం పూజా దాతలు రమేష్ అజయ్ పూజలు నిర్వహించారు. సాయంత్రం దేవాలయంలో కుంకుమార్చన భక్తిశ్రద్ధలతో మహిళలు పాల్గొని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల అధ్యక్షులు నాగరాజు, పట్టణ అధ్యక్షులు బాదామి శ్రీనివాసులు, వ్యవస్థాపకులు మనసాని నాగరాజు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# షెడ్యూల్ ఏరియాలో లంబాడాలకు ఇందిరమ్మ ఇల్లు ఎలా ఇస్తారు

– ఆదివాసీ నవనిర్మాణ సేన జిల్లా అధ్యక్షులు కుంజ మహేష్

**వెంకటాపురం, అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి) :** లంబాడీలు ఎస్టీలు కాదని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలలో ఆదివాసీలు రోడ్డుఎక్కి పోరాటాలు చేస్తూ ఉంటే.. వలస వచ్చిన లంబాడిలకు షెడ్యూల్ ఏరియాలో ఇందిరమ్మ ఇల్లు ఎలా కేటాయిస్తారని ఆదివాసీ నవనిర్మాణ సేన ములుగు జిల్లా అధ్యక్షులు కుంజ మహేష్ మండల పరిషత్ అధికారిని ప్రశ్నించారు. బుధవారం వెంకటాపురం మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణలో ఆదివాసీ నవనిర్మాణ సేన ముఖ్య కార్యకర్తల సమావేశం కంతి శంకర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కుంజ మహేష్ మాట్లాడుతూ.. షెడ్యూల్ ఏరియాలో రాజ్యాంగ వ్యతిరేఖంగా వలస గిరిజనేతరులకు,లంబాడిలకు పెద్దమొత్తంలో ఇందిరమ్మ ఇల్లు కేటాయించడం సరికాదని అన్నారు. అరత ఉన్న ఆదివాసీలకు ఇల్లు ఎందుకు కేటాయించ లేదన్నారు. వెంకటాపురం మండలంలో ఉన్న లంబాడిలకు ఇల్లు కేటాయించి ఇక్కడున్న ఆదివాసీల మనోభావాలు ప్రయోజనాలు దెబ్బతినేలా హక్కులకు భంగం వాటిల్లెలా మండల పరిషత్ అధికారి వ్యవహారిస్తూ ఉన్నాడని ఆయన మండిపడ్డారు. లంబాడిలు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 342 సవరణ జరుగకుండా కేవలం ఒక 149 జీ.ఓతో ఎస్టీ హోదా పొంది అప్పనంగా ఆదివాసీల హక్కులు అనుభవిస్తూ ఉన్నారని తెలిపారు. దీనితో ఆదివాసీలు మరింత అన్యాయానికి గురి అవుతున్నట్లు పేర్కొన్నారు. ఎస్సీమల్లిగూడెంలో కొందరు లంబాడిలు ఇల్లు,భూములు కొనుగోలు చేసినట్టు తెలిపారు. మైదాన ప్రాంతానికి చెందిన లంబాడిలు ఏజెన్సీలో గిరిజనేతరులతో సమానం అని వారికీ ఇంటి పన్నులు పంచాయతీ అధికారులు ఇవ్వడంపైన ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. ఏజెన్సీలో లంబాడిలకు ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తే సహించేది లేదన్నారు. మండల పరిషత్ అధికారి లంబాడి మహిళ పేరుతొ ఇచ్చిన ప్రొసీడింగ్స్ వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసారు. గిరిజన ఉప ప్రణాళిక నిధులతో ఏజెన్సీలో వలస గిరిజనేతరులకు వలస లంబాడిలకు ఇల్లు ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. రాజకీయ ప్రయోజనాల కోసం స్థానిక ఎన్నికలను దృష్టి లో పెట్టుకొని కొందరు రాజకీయ నాయకులు ప్రజలను మభ్యపెట్టడం పైన తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. బర్లగూడెం గ్రామపంచాయతీకి మొదటి విడతలో మూడు ఇల్లు మాత్రమే కేటాయించారని తెలియజేశారు. గిరిజన పంచాయతీ అనే అధికార పార్టీ గిరిజనేతర నాయకులకు చిన్నచూపు అన్నారు. పెసా చట్టం



ప్రకారం షెడ్యూల్ ఏరియాలో ఓటు కోసం ఆదివాసీలను ప్రలోభ పెట్టడం,బలవంతం పెట్టడం చేస్తే అట్రాసిటీ కేసులు పెట్టె పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ఎన్నికల పేరుతొ ఆదివాసీ గూడెల్లో ఆదివాసీల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తే వారికీ సరైన బుద్ధి చెప్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నవనిర్మాణ సేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాబోయే స్థానిక ఎన్నికల్లో ముదిరాజ్‌లకు సముచిత స్థానం కల్పించాలి..

– తెలంగాణ ముదిరాజ్ మహాసభ యూత్ ప్రధాన కార్యదర్శి బండి సతీష్ ముదిరాజ్



**దామెర, అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి):** బీసీ వర్గంలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజులకు అన్ని రాజకీయ పార్టీలు ప్రాముఖ్యత నివ్వాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ యూత్ ప్రధాన కార్యదర్శి బండి సతీష్ ముదిరాజ్; డిమాండ్ చేశారు. యువత ఆయా రాజకీయ పార్టీల జెండాలు మోయకుండా రాజకీయ చైతన్యంతో ముందుకు వచ్చి పోటీల్లో నిలబడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు సంకెళ్ళ సంపత్, సాదు చంద్రమౌళి, సాదు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రవర్తన నియమావళిపై రాజకీయ పార్టీలకు అవగాహన సమావేశం



**రాయపర్తి అక్టోబర్ 1 ప్రజా జ్యోతి :** రెండవ సాధారణ ఎన్నికలు 2025 జెడ్పిటిసి, ఎంపిటిసి, వార్డు సభ్యుల రిజర్వేషన్లపై పై రాజకీయ పార్టీల అధ్యక్ష/కార్యదర్శులకు రాయపర్తి మండల పరిషత్ కార్యాలయం లో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్తుల వద్ద, రోడ్లు ,బస్టాండ్లు, ప్రభుత్వ బస్సులు, విద్యుత్తు/టెలిఫోన్, స్తంభాలు, స్థానిక సంస్థల భవనాలపై , ప్రజా ప్రదేశాలలో ప్రభుత్వ గోడలు పై రాతలు/పోస్టర్లు/కాగితాలు, ఫారంలేదా కటౌట్లు/హోల్డింగులు/ బ్యానర్లు/జెండాలు ఉండరాదు అన్నారు. పార్టీల పరంగా గాని స్వచ్ఛంద సంస్థల ద్వారా గాని ఏలాంటి బహుమతులు ఇవ్వరాదన్నారు. ఈ సమావేశంలో స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో జి .కిషన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదుల కంతి రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి మందపురి మహేందర్, బిఆర్ఎస్ మండల పార్టీ కార్యదర్శి పూస మధు, గజవెల్లి ప్రసాద్, ఎనగందుల శ్రావణ్ కుమార్ బిజెపి పార్టీ తరపున హాజరయ్యారు.

## గంజాయి తరలిస్తున్న ముగ్గురు యువకులు అరెస్టు



**రాయపర్తి అక్టోబర్ 1 ప్రజా జ్యోతి :** గంజాయి తరలిస్తూ యువకులు పట్టుబడ్డ ఘటన మండలంలో బుధవారం చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కేశపురం కొండూరు గ్రామాలకు చెందిన యువకులు చిలుముల్ల భరతు తండ్రి యాకయ్య కేశవాపురం , జోగు కార్తీక్ తండ్రి యాకస్వామి కేశవాపురం గ్రామం, రాపోలు రమేష్ తండ్రి అశోక్ కొండూరు గ్రామాలకు చెందిన వారు ఒకే ద్విచక్ర వాహనంపై వరంగల్ -ఖమ్మం జాతీయ రహదారిపై మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతుండగా పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా ఎక్స్ అనే వ్యక్తి నుండి గంజాయి విక్రయించి వెళుతున్నట్టు తెలిపారు. వారి వద్ద నుండి సుమారు 182 గ్రాముల గంజాయి,మూడు సెల్ ఫోన్లు,ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కొమ్మూరి శ్రీనివాసరావు ఎస్సై ముత్యం రాజేందర్ తెలిపారు.

## అక్కరాజుపల్లి గ్రామంలో లైన్‌మన్ సతీష్‌కి ప్రమాదం



**తరిగొప్పుల అక్టోబర్ 1 ప్రజాజ్యోతి :** అక్కరాజుపల్లి గ్రామంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ మార్పు పనులు జరుగుతుండగా దుర్ఘటన చోటుచేసుకుంది. పాడైపోయిన ట్రాన్స్ఫార్మర్‌ను మార్చే క్రమం సమయంలో లైన్‌మెన్ సతీష్ పనిచేస్తూ జారి పడటంతో కడుపు భాగంలో తీవ్ర గాయాలపాలయ్యాడు. వెంటనే గ్రామస్థులు 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చినా అందుబాటులో లేకపోవడంతో, మాజి సర్పంచ్ వీరేందర్ తన స్వంత కారులోనే సతీష్‌ను జనగామ ఏరియా హాస్పిటల్‌కు తరలించారు కడుపు లో రక్తం ఎక్కువ బ్లీడింగ్ అవుతుంది వెంటనే ఆపరేషన్ చెయ్యాలి అని వైద్యులు తెలుపడం తో పరిస్థితి విషమించడం తో అనంతరం మెరుగైన చికిత్స కోసం ఆయనను ప్రైవేట్ అంబులెన్సులో హైదరాబాద్ యశోద ఆసుపత్రికి తరలించారు. గ్రామంలో ప్రతి రైతు ఏ సమయంలో ఫోన్ చేసినా ఎలాంటి ఇబ్బంది లేకుండా సత్వరమే స్పందించి సహాయం అందించే వ్యక్తి సతీష్. అటువంటి అంకితభావం కలిగిన వ్యక్తికి ప్రమాదం జరగడంతో గ్రామం మొత్తం విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటనలో మాజి సర్పంచ్ వీరేందర్ చూపిన చొరవ, మానవత్వం గ్రామ ప్రజల హృదయాలను తాకింది. క్షణం ఆలస్యం చేస్తే పరిస్థితి విషమించేదని వైద్యులు తెలిపారు బాధ్యతగా భావించి వెంటనే చర్యలు తీసుకొని సతీష్ ప్రాణరక్షణలో కీలక పాత్ర పోషించిన సర్పంచ్ పై ప్రశంసలు తెలియజేశారు

## జనగాం నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు

– అసత్యంపై సత్యం గెలిచిన మహా పర్వదినం విజయదశమి
– జనగాం జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గంగం నర్సింహా రెడ్డి



**తరిగొప్పుల అక్టోబర్ 1, (ప్రజాజ్యోతి):** జనగాం జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గంగం నర్సింహా రెడ్డి ఈ శుభ సందర్భంలో జనగాం నియోజకవర్గ ప్రజలందరికీ హృదయపూర్వక దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. దసరా పండుగ మనకు ధైర్యం, న్యాయం, సమానత్వం అనే విలువలను గుర్తు చేస్తుంది. ప్రతి ఇంటిలో సిరిసంపదలు వెల్లివిరియాలి, సుఖసంతోషాలు నిండాలి. మన సమాజంలో చెడు శక్తులు నశించి, మంచి శక్తులు విజయం సాధించాలి. పండుగ సందర్భంగా ప్రయాణాలు చేసే ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించి తమ గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకోవాలని ప్రత్యేకంగా కోరుకుంటున్నాను నర్సింహా రెడ్డి అన్నారు.

## శ్రీ భద్రకాళి దేవి శరన్నవరాత్రి వసంతోత్సవం, పూర్ణాహుతి

అమ్మవారిని మహిషాసురమర్ధినిగా అలంకరణ







**హన్మకొండ 01 అక్టోబర్ ప్రజజ్యోతి :** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో శ్రీ భద్రకాళి దేవి శరన్నవరాత్రి మహోత్సవములు పదవ రోజుకు చేరుకున్నాయి. పదవ రోజు ఉత్సవాలలో భాగంగా ఉదయం 04:00 గంటలకు అర్చకులు నిత్యాహ్నికం నిర్వహించారు. అనంతరం అమ్మవారిని మహిషాసురమర్ధినిగా అలంకరించి ప్రత్యేక పూజారాధనలు జరిపారు. వరాహ పురాణం ప్రకారం సిద్ధిధాత్రి దుర్గక్రమంలో భోధయనోక్త నవరాత్ర కల్పాన్నను సరించి, శుంభహా దుర్గ క్రమంలో కూడా పూజలు నిర్వహించారు. బుధవారం ఉదయం అమ్మవారికి వసంతోత్సవం, సాయంత్రం పుష్పరత సేవ అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. మధ్యాహ్నం 12:00 గంటలకు నవరాత్రి మహోత్సవాల పూర్ణాహుతి ఘనంగా జరిగింది. ఈ పూర్ణాహుతి కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నందికొండ నర్సింగరావు కుటుంబ సమేతంగా, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. అలాగే వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, దేవాలయ చైర్మన్ డా. బి. శివ సుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు తోనుపునూరి వీరన్న, కటకం రాములు, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, తొగరు క్రాంతి, బింగి సతీష్, మోత్కూరి మయూరి, గాండ్ల స్రవంతి, నార్ల సుగుణ, పాలడుగుల ఆంజనేయులు, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాసరావు, మూగ శ్రీనివాసరావుతో పాటు అనేకమంది భక్తులు పాల్గొన్నారు. గురువారం అమ్మవారికి సామ్రాజ్య పట్టాభిషేకం, చక్రస్నానం అనంతరం ద్వజారోహణం నిర్వహించబడనున్నాయి. ఈ రోజు కార్యక్రమాలకు గోవా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు విశ్వజిత్ రాణే, గోవా ఎమ్మెల్యే దేవ్యా రాణే, ఐశ్వర్య రాణే, అరుంధతి రాణే తదితరులు ఉభయ దాతలుగా వ్యవహరించారు. సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతో అలరించాయి. అని భద్రకాళి దేవస్థానం, వరంగల్ రామల సునీత కార్యనిర్వాహణాధికారి, సహాయ కమిషనర్ తెలియచేశారు.

## ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి 50కోట్లు మంజూరు

– మారనున్న మున్సిపాలిటీ రూపురేఖలు
: జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి) :** రానున్న రోజుల్లో ఘనపూర్ మున్సిపాలిటీ రూపురేఖలు మారనున్నాయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధికి 50 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిన నేపథ్యంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బుధవారం సంబంధిత అధికారులతో కలెక్టరేట్ లో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఘనపూర్ మున్సిపాలిటీ కార్యాలయ భవనం, టౌన్ హాల్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, సెంట్రల్ లైట్, సిసి రోడ్లు, డ్రైన్లు, వైకుంఠ దామం, జంక్షన్ అభివృద్ధి పనులు, రోడ్డు వెడల్పు వంటి పనులకు 50కోట్ల నిధులు మంజూరు అయ్యాయన్నారు. ఈ క్రమంలో అభివృద్ధి పనులకి సంబందించిన అంచనాలను తొందరగా తయారు చేయాలని రెవిన్యూ, మున్సిపల్, ఇంజనీరింగ్, పబ్లిక్ హెల్త్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. డ్రైనేజీ వ్యవస్థ పునరనిర్మాణం, తాగు నీరు, సెంట్రల్ లైటింగ్ పనులను అంచనా వేసి టెండర్ ప్రక్రియ త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. వెజ్, నాన్ వెజ్ మార్కెట్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించి సంబంధిత అధికారులను సంప్రదించి పూర్తి వివరాలు గల నివేదికను త్వరగా సమర్పించాలని ఘనపూర్ తహసీల్దార్ ని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జనగామ, స్టేషన్ ఘన్పూర్ ఆర్డీఓ లు గోపిరామ్, డి.ఎస్.వెంకన్న, స్టేషన్ ఘన్పూర్ మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ, తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## మండల నరసింహారాములుకు ఘన సన్మానం



**వరంగల్ సిటీ, అక్టోబర్ 1(ప్రజాజ్యోతి) :** వరంగల్ నగరంలోని రంగశాయిపేట కు చేందిన కాకతీయ సేవా సమితి వ్యవస్థాపకుడు మండల నరసింహ రాములును స్థానిక ఆదర్శ మహిళ పరపతి సంఘం ఆదర్శనగర్ మహిళలు బుధవారం ఘనంగా సన్మానించారు. అనంతరం సభ్యులు శంకేసి పెద్ద రమాదేవి వంచనగిరి కారుణ్యశ్రీ మాట్లాడుతు గత 29 సంత్సరాలుగా కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. అందులో భాగంగా బతుకమ్మ పర్వదినం సందర్భంగా బతుకమ్మ అలంకరణ పోటీలను మరియు గ్రూప్ బతుకమ్మ పాటల పోటీలు నిర్వహించి పోటీ విజేతలకు బహుమతులను అందిస్తారని తెలిపారు. అనంతరం నరసింహారాములు మాట్లాడుతూ ఆడపడుచులకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవకు అందుబాటులో ఉంటూ నా వంతు సేవ చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో చీకటి సరోజన శంకేసి పెద్ద రమాదేవి మిట్టపల్లి రమాదేవి వంజనగిరి కరుణశ్రీ శంకేసి ధనలక్ష్మి మాటేటి శారద నాగపురి రాధిక కౌటం సరస్వతి సకినాల సునీత తిరునగరి పద్మ చిదురాల విజయ బండారి సుమలత చిట్ల ఉష గడ్డం స్వప్న తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పేరుకవేడు దుర్గ నవరాత్రి ఉత్సవ మండలికి డిజె సెట్ పంపిణి



**రాయపర్తి అక్టోబర్ 1 ప్రజాజ్యోతి :** మండలంలోని పేరుకవేడు గ్రామానికి చెందిన దుర్గా నవరాత్రి ఉత్సవ మండలి వినతి మేరకు బుధవారం డీజే సెట్టును అందించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారం దుర్గామాత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా డీజే బాక్స్ సెట్ ను పంపిణి చేసిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్' చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి వరంగల్ జిల్లా రాయపర్తి మండలం 'పెరికేడు గ్రామంలో... దుర్గా మాత నవరాత్రి ఉత్సవాలలోజ ఇటీవల పాల్గొన్న ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి కమిటీ సభ్యులు అడుగగా, తక్షణమే స్పందించి బుధవారం కమిటీ సభ్యులకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన ఆధ్వర్యంల డీజే బాక్స్ సెట్ మరియు మహా అన్నదానం కార్యక్రమనికి'10,000 రూపాయలు'సహాయం చేసిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డికార్యక్రమం లో పాల్గొని డీజే బాక్స్ సెట్ ను పంపిణి చేసిన రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, ఐత రామ్ చందర్ ఫౌండేషన్ ప్రతినిధిలు లేతకుల మధుకర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్ పార్టీ ముఖ్య నాయకులు సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, ఐత జంపి, ఎండీ యకూబ్ స్థానిక నాయకులు అయిన గ్రామ పార్టీ అధ్యక్షులు బొమ్మేర వీరాస్వామి,మాజీ సర్పంచ్ చిన్నల రాజబాబు మాజీ ఎంపీటీసీ బండి రాజబాబు, పి ఎస్ ఎస్ డైరెక్టర్ కుల్ల వెంకన్న, పార్టీ ముఖ్య నాయకులు ఆకుల సమ్మయ్య, ఎండీ అంజాద్, బండి నర్సయ్య, నిమ్మల మధు, సుతరి పాపయ్య, మెరుగు రాజు, మెరుగు యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెరిక వాడలో మహా అన్నప్రసాద వితరణ

– ముఖ్యఅతిథిగా పాల్గొన్న రిటైర్డ్ ఎక్సైజ్ సిఐ, ప్రముఖులు దిడ్డి నరేందర్



**వరంగల్ సిటీ, అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి) :** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని అండర్ బ్రిడ్జి పెరకవాడలో శ్రీ శివసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. గత తొమ్మిది రోజులుగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు, విశేష పూజలు నిర్వహిస్తూ భక్తులకు దర్శనమిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. స్థానిక ప్రముఖులు, రిటైర్డ్ ఎక్సైజ్ సీఐ దిడ్డి నరేందర్ ముఖ్యఅతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. సుమారు 1000 మంది పైగా భక్తులు అన్నదానంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో శ్రీ శివసేన యూత్ అసోసియేషన్ సభ్యులు, స్థానికులు మరియు మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


## ఘనంగా లియాఫీ 1964 ఆవిర్భావ దినోత్సవం



**వరంగల్ సిటీ, అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి) :** భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమాఖ్య(లియాఫీ 1964) ఆవిర్భావ వేడుకలను నగరంలోని ములుగు రోడ్డులో గల ఎల్ఐసి వరంగల్ 2 బ్రాంచ్ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. లియాఫీ యూనియన్ డివిజన్ అధ్యక్షులు పులి సుధాకర్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం కేక్ కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో డివిజన్ రెసిడెంట్ సెక్రటేరి రాజా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎల్ఐసి ఏజెంట్ మనుగడ కోసం అందరం సంఘటితంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఇంచార్జీ బ్రాంచి అధ్యక్షుడు ఆకుల కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి తండ అశోక్, తిరుపతి రెడ్డి, బిక్షపతి, సురేందర్, రమేష్, సంపత్, రాజేందర్, శ్రీను, సోమయ్య, సత్యనారాయణ, ఇంద్ర రెడ్డి, రఘునారెడ్డి, తిరుపతి, కోటేశ్వర భారత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబనికి అండగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ 5000 రూపాయలు ఆర్థిక సహాయం

– ఎస్ఆర్ఆర్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.



**రాయపర్తి అక్టోబర్ 1 ప్రజా జ్యోతి :** కుటుంబాలకు ఎల్లప్పుడూ ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అండగా ఉంటుందని ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారంరాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా రాయపర్తి మండలం 'మైలారం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పట్టపురం బిక్షపతికి ఇటీవల కాలుకు గాయమై హాస్పిటల్ లో చికిత్స తీసుకోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని పరామర్శించి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందచేసిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లానాయకులుడపరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాయపర్తి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,ఫౌండేషన్ ప్రతినిధిలు లేతకుల మధుకర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, లేతకుల మహేందర్ రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు బైరు యాకన్న, బాధ సారయ్య, కోలా సంపత్, బొమ్మినేని సురేందర్ రెడ్డి, సంకినేని ఎల్లస్వామి, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.


## మంచికి మారుపేరు 'గుండాల మోహన్'

– మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత
– గుండాల మోహన్ కుటుంబానికి అండగా ఉంటాం
– ప్రముఖ న్యాయవాది ఏబిఎస్ అధ్యక్షుడు కలకోటి మహేందర్



**ఆత్మకూరు, అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి) :** మంచికి మారుపేరు 'గుండాల మోహన్' అని ప్రముఖ న్యాయవాది ఏబిఎస్ అధ్యక్షుడు కలకోటి మహేందర్ తెలిపారు. ఆత్మకూరు మండలంలోని నాగయ్య పల్లె గ్రామానికి చెందిన గుండాల మోహన్ ఇటీవల మరణించగా ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ మాదాసి సురేష్ ఆధ్వర్యంలో ప్రముఖ న్యాయవాది అసైన్ భూమీ సమితి (ఏబిఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి మహేందర్ బాధిత కుటుంబాన్ని బుధవారం పరామర్శించి 4వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంచికి మారుపేరుగా నిలిచిన గుండాల మోహన్ అకాల మరణం బాధాకరమని ఆయన కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కుమార్ గాడ్గే, దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజేందర్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నేరేళ్ళ బస్వారెడ్డి, మాజీ సర్పంచి మాదాసి సాంబయ్య, ధర్మ సమద్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మాదాసి సుధాకర్, నాయకులు మాదాసి జగన్ రాజ్, మాదాసి కట్టమల్లు, మాదాసి సారంగం, మాదాసి చిన్న సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**తరిగొప్పుల అక్టోబర్ 1 ప్రజాజ్యోతి :** డిసిసి అధ్యక్షులు, నియోజక వర్గ ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు తరిగొప్పుల మండల అధ్యక్షులు వగలబోయిన యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో, సోలిపురం గ్రామ శాఖ అధ్యక్షులు దండ్యం ప్రకాశం అధ్యక్షతన సోలిపురం గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీలో పలువురు యువకులు చేరడం జరిగినది. వారిలో పలువురు మాట్లాడుతూ "కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తున్నాయి. ప్రజల పక్షాన ఎప్పుడూ నిలిచే కాంగ్రెస్ పార్టీతో మేము కలిసినందుకు గర్వంగా భావిస్తున్నాం. మా గ్రామ అభివృద్ధి కోసం పార్టీ పిలుపు మేరకు కృషి చేస్తాం అని పేర్కొన్నారు. చేరిన వారిలో కురుమ అనిల్ యాదవ్, చెవిటి బాబు రాజు, వల్లెపు ఆకాష్, కరుణాకర్, గాదపాక నరసయ్య తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎడ్ల నవీన్, జనగాం జిల్లా జనరల్ సెక్రటరీ బృంగి శివకుమార్, తరిగొప్పుల మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎరవెల్లి పోచయ్య, సీనియర్ నాయకులు దామెర లూకా, సోలిపురం గ్రామ శాఖ ఉపాధ్యక్షులు సిహెచ్ రాజు, సీనియర్ నాయకులు నారోజు నరసింహచారి, నారోజు సతీష్, గాదేపాక శ్రీనివాస్, గాదేపాక క్రాంతి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వెంకయ్య మృతి పార్టీకి లోటు

### కొమ్ము వెంకయ్య మృతి బాధాకరం

### దేవరకొండ మాజీ శాసనసభ్యుడు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ, అక్టోబర్ 01(ప్రజా జ్యోతి) దేవరకొండ మండలం పడమటి



పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొమ్ము రామస్వామి తండ్రి కొమ్ము వెంకయ్య మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.బుధవారం వెంకయ్య మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.అనంతరం వెంకయ్య కుటుంబ సభ్యులకు పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......వెంకయ్య మృతి పార్టీకి లోటు అని ఆయన అన్నారు.వెంకయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.వెంకయ్య ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఆయన వెంట చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి,వైస్ ఎంపీపీ మాజీ చింతపల్లి సుభాష్, పల్లా శ్రీకాంత్ రెడ్డి,పల్లా లోహిత్ రెడ్డి,జెల్లా రేణు గౌడ్,పాత్లవత్ దాశ్రు నాయక్,కదరీ యాదయ్య,దేవేందర్, పార్టీ నాయకులు ఉన్నారు.

## వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ

**ఆలేరు, అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి ):**
ప్రపంచ వృద్ధాప్య దినోత్సవం పురస్కరించుకొని మేరా యువభారత్ సౌజన్యంతో యాదాద్రి భువనగిరి జిల్లాలో మూడు రోజుల కార్యక్రమంలో




భాగంగా బుధవారం ఆలేరు ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో రాయిగిరి సహృదయ వృద్ధాశ్రమంలోని 45 మంది వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు పూల నాగయ్య, మాజీ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ నాయకులు, జిల్లా గౌరవాధ్యక్షులు మంద సోమరాజు, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పరిగెల రాములు, పూల చంద్రకుమార్ (కమాండర్), వ్యాయామ ఉపాధ్యాయులు చిందం విజయకుమార్, సురేందర్, పారునంది రాహుల్ తేజ, మాధవ్ కిరణ్, పూల కళ్యాణ్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పోటీకి సిద్ధం

ఆలేరు, అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి):
త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డ్ సభ్యుడి నుంచి జెడ్పిటిసి వరకు సిపిఐ పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తారని సిపిఐ జిల్లా కార్యవర్గ



సభ్యుడు చెక్క వెంకటేష్ అన్నారు. బుధవారం ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామంలో తెడ్డు ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో వార్డ్ మెంబర్స్, సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటిసి స్థానాలకు పార్టీ అభ్యర్థులు బరిలో నిలుస్తారని తెలిపారు. సిపిఐ పార్టీ అభ్యర్థుల గెలుపుతోనే గ్రామాల్లో ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. గ్రామ గ్రామాన పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థులకు ప్రజలు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలంటూ పిలుపునిచ్చారు. అభ్యర్థుల విజయంకోసం సిపిఐ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో ప్రచారాన్ని నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుమ్మరి పాపయ్య, గ్యార రామచంద్రయ్య, మోహన్ రెడ్డి, రామచందర్, రాంనర్సయ్య, రాములు, ధార నరసమ్మ, ధారవోదయ నర్సయ్య తాతలు తదితరులు పాల్గొన్నారు.

## దసరా పండుగ సందర్భంగా వైన్ షాప్ ల వద్ద భారీగా మద్యం ప్రియులు

నార్కట్ పల్లి, అక్టోబర్ 1 ( ప్రజా జ్యోతి ):
గాంధీ జయంతి అక్టోబర్ రెండో తారీకు రావడం, అదే రోజు తెలంగాణలో అతి పెద్ద పండుగ విజయదశమి ( దసరా) రావడంతో ఒకరోజు ముందుగా చికెన్ సెంటర్, వైన్ షాప్ ల వద్ద మద్యం ప్రియులు భారీగా అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సెప్టెంబర్ 2న గాంధీ జయంతి పండుగ ఉండడంతో మద్యం ప్రియులకు ఒక్కసారిగా భారీ షాక్ తగిలింది. గాంధీ జయంతి వేడుకలు జరుగుతాయా.. లేదా విజయ దశమి దసరా వేడుకలు వేచి చూడాల్సిందే.



## ఆలేరు లో తెలంగాణ ప్రజాస్వామిక కార్మిక సంఘం ఆవిర్భావ సభ పోస్టర్ విడుదల

ఆలేరు, బుధవారం 01 (ప్రజా జ్యోతి):
అసంఘటిత రంగంలో పని చేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కరించాలని, కనీస వేతన అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12న జరగబోయే తెలంగాణ ప్రజాస్వామిక కార్మిక సంఘం ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని ఆ సంఘం ఆలేరు నియోజకవర్గ కన్వీనర్ గుల్లపల్లి వెంకటేష్ ఆధ్వర్యంలో చిట్యాల శ్వేత పిలుపునిచ్చారు. మంగళవారం ఆలేరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం సమీపంలో సంఘం ఆవిర్భావ సభ పోస్టర్ ఆవిష్కరించారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో తెలంగాణ ప్రజాస్వామిక కార్మిక సంఘం ఆవిర్భావ సభ పోస్టర్ విడుదల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా పోరాటాల ద్వారానే కార్మికులకు, ప్రజలకు న్యాయం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షాల ఆధ్వర్యంలో ఆర్ఎస్ఎస్ ఏజెండాను ముందుకు తీసుకెళ్తూ కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలకు అనుగుణంగా పనిచేస్తోందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ, ఎల్ఐసి, ఎన్టిపిసి, రైల్వే, విమానయాన, పోర్టు రంగాల్లో ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహించారని అన్నారు. ఆదాని, అంబానీలకు లక్షల కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేయడమే కాకుండా దేశ సంపదను దోచిపెట్టే పరిస్థితి సృష్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కన్వీనర్ సుద్దాల నాగరాజు మాట్లాడుతూ, 1992లో అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు నూతన ఆర్థిక విధానాలను అమల్లోకి



తీసుకురావడంతో ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు విధానాల ద్వారా ఉద్యోగ నియామకాలు ప్రారంభమయ్యాయని గుర్తు చేశారు. ఎన్నో ఏళ్లుగా సాధించిన ఎనిమిది గంటల పనిదినాన్ని, పాలకులు మళ్లీ 10 నుండి 12 గంటలకు పెంచుతూ కార్మికుల కు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని, కనీస వేతన చట్టాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల అక్టోబర్ 12న జరగబోయే తెలంగాణ ప్రజాస్వామిక కార్మిక సంఘం ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని ఆటో యూనియన్ కార్మికులు, గౌడ సంఘం కార్మికులు, గ్రామ పారిశుధ్య కార్మికులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజాస్వామిక కార్మిక సంఘం నాయకులు సుదాగాని శ్రీలత, రచ్చ రచ్చ రామ్ నరసయ్య , దూదల సిద్దయ్య, దూదల శ్రీనివాస్, మొరిగాడి అశోక్, దూదల వీరస్వామి, మొరిగాడి ఉపేందర్, మొరిగాడి శ్రీను, ప్రభాకర్, లింగయ్య, యాదగిరి, నర్సయ్య, బిక్షపతి, సంతోష్, ఉప్పలయ్య, లక్ష్మణ్ మరియు షారజీపేట యువకులు పాల్గొన్నారు.

## సంస్థాన్ నారాయణపురం జడ్పిటిసి

# సిపిఐకి..!?

### అభ్యర్థిగా మాజీ ఎంపీటీసీ బచ్చనగోని గాలయ్య యాదవ్..!?

### పూర్వ వైభవం కోసం సిపిఐ ప్రయత్నం

### రెండు జెడ్పిటిసిలు, రెండు ఎంపీపీలు కోరుతున్న సిపిఐ

### ప్రతి మండలంలో ఎంపీటీసీలు, సర్పంచులు కావాల్సిందే

### ఎన్నికల పొత్తులో పదవులు అడుగునున్న సిపిఐ

సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 01, (ప్రజాజ్యోతి) :
మునుగోడు నియోజకవర్గంలో సిపిఐ పార్టీ తన పట్టును నిలుపుకొని పూర్వవైభవాన్ని సాధించడానికి ప్రయత్నాలు కొనసాగిస్తున్నది. అందులో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికల పొత్తులో మునుగోడు నియోజకవర్గంలో రెండు జెడ్పిటిసిలు, రెండు ఎంపీపీ పదవులతో పాటు ప్రతి మండలంలో ఎంపీటీసీలు, సర్పంచులను ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ ముందు ప్రతిపాదనలు పెట్టడానికి సిద్ధమైనట్లుగా తెలుస్తుంది. అందులో సంస్థాన్ నారాయణపురం మండల జడ్పిటిసి స్థానాన్ని సిపిఐ కోరుకుంటున్నట్లుగా తెలుస్తుంది. ఆ పార్టీకి సిట్టింగ్ ఎంపీటీసీగా ఉన్న బచ్చనగోని గాలయ్య యాదవ్ ను జెడ్పీటీసీ అభ్యర్థిగా నిలబెట్టడానికి ప్రయత్నిస్తున్నట్లుగా తెలుస్తుంది. అందుకే ఈ జెడ్పిటిసి స్థానం కోసం సిపిఐ పట్టుబట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల పొత్తులపై పదవుల చర్చలు చేయడానికి రెండు పార్టీలు సిద్ధమైనట్లుగా తెలుస్తున్నది. ఈ పొత్తులపై త్వరలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తో సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం బృందం చర్చించి పొత్తులు ఖరారు చేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. అందుకోసం సిపిఐ పార్టీ పోటీ చేసే స్థానాలను ఖరారు చేసుకున్నట్లుగా తెలుస్తుంది. ప్రస్తుతం మునుగోడు నియోజకవర్గంలో సంస్థాన్ నారాయణపురం, మునుగోడు, చండూరు, మర్రి గూడెం, నాంపల్లి ,గట్టుప్పల్, చౌటుప్పల్ కలిపి 7 మండలాలు ఉన్నాయి. అందులో సంస్థాన్ నారాయణపురం, మునుగోడు, చండూరు మండలాల నుంచి రెండు




జెడ్పీటీసీలు, రెండు ఎంపీపీ పదవులను సిపిఐ పార్టీ కోరనున్నట్లుగా తెలుస్తుంది. ఇప్పటికే ప్రతి మండలంలో ఒక సిట్టింగ్ ఎంపీటీసీ స్థానాలు సిపిఐ పార్టీ కి ఉన్నాయి. సిట్టింగ్ ఎంపీటీసీ స్థానాలతో పాటు అదనంగా మరికొన్ని ఎంపీటీసీలు, సర్పంచులు వార్డు సభ్యుల వరకు తీసుకొని పోటీ చేయడానికి సిపిఐ పార్టీ సిద్ధమైనట్లుగా తెలుస్తుంది. సంస్థాన్ నారాయణపురం మండలంలో నాలుగు ఎంపీటీసీలు, 8 సర్పంచ్ స్థానాలను తీసుకోవడానికి సిపిఐ పార్టీ పట్టు పట్టనున్నట్లుగా తెలుస్తుంది. నారాయణపురం మండలంలో సిపిఐ పార్టీకి పట్టున్న గ్రామాలలో పోటీ చేయాలని నిర్ణయించుకొని అభ్యర్థులను కూడా సిద్ధం చేసినట్లుగా ప్రచారం జరుగుతున్నది. ఈ ప్రతిపాదనలతో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తో చర్చించడానికి సిద్ధమైనట్టుగా పార్టీ వర్గాల ద్వారా తెలుస్తున్నది. గత అసెంబ్లీ ఎన్నికల నాటి నుంచి కాంగ్రెస్ పార్టీతో సిపిఐ పార్టీ ఎన్నికల పొత్తులు పెట్టుకొని ముందుకు సాగుతున్న విషయం తెలిసిందే. అందులో భాగంగానే నల్లగొండ జిల్లా సిపిఐ కార్యదర్శి నెల్లికంటి సత్యానికి ఎమ్మెల్సీ పదవిని కాంగ్రెస్ ప్రభుత్వం కట్టబెట్టింది. గతంలో మునుగోడు నియోజకవర్గంలో సిపిఐ పార్టీకి పటిష్టమైన కార్యకర్తల బలం, బలగం ఉండేది. ప్రతి మండలంలో సర్పంచులు ఎంపీపీలు ఎంపీటీసీలు జడ్పీటీసీలు గెలిచిన అనుభవము ఉన్నది. మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యేగా సిపిఐ పార్టీ నుంచి ఐదుసార్లు గెలుపొందిన అనుభవం ఉన్నది. నల్లగొండ నుంచి నాలుగు సార్లు ఎంపీగా గెలిచిన అనుభవం ఉన్నది. ఒకప్పుడు మునుగోడు నియోజకవర్గంలో పటిష్టంగా ఉన్న సిపిఐ పార్టీ మళ్లీ పూర్వ వైభవం దక్కించుకోవడానికి ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లుగా తెలుస్తుంది. కాంగ్రెస్ పార్టీతో కొనసాగే చర్చలలో సిపిఐ పార్టీకి ఎన్ని జడ్పిటిసి ఎంపీపీ ఎంపీటీసీ సర్పంచ్ ల సీట్లు దక్కుతాయో త్వరలోనే తేలి పోనున్నది.

## స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

### తహసిల్దార్ దయానందం

### స్థానిక సంస్థల ఎన్నికలపై అధికారులకు అవగాహన సదస్సు

తుంగతుర్తి, అక్టోబర్ 1,(ప్రజా జ్యోతి):



త్వరలో జరగనున్న ఎలాంటి తప్పులు దొర్లకుండా జడ్పీటీసీ, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలను నిర్వహించాలని తుంగతుర్తి తహసిల్దార్ దయానందం అధికారుల ను ఆదేశించారు. బుధవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల పరిషత్ అధికారి శేషు కుమార్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ఎన్నికల అధికారులకు ఏర్పాటు చేసిన ఎన్నికల శిక్షణ కార్యక్రమానికి తాహాసిల్దార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నికల నిర్వహణ విషయమై ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, ఎన్నికల నియమ, నిబంధనల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల నిర్వహణ విషయమై ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, ఎన్నికల నియమ, నిబంధనల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సమావేశంలో తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు, ఎస్సై క్రాంతి



కుమార్, ఆర్ ఐ లు రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ మరియు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈటూరు పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నాగారం అక్టోబర్ 01 ప్రజా జ్యోతి
నాగారం మండల పరిధిలోని ఈటూరు జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన 2010%-%2011 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన 100 మంది పూర్వ విద్యార్థులు బుధ వారం ఫణిగిరి గ్రామంలోని ఆనంద్ గార్డెన్ లో పూర్వ విద్యార్థుల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు.



ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ చిన్ననాటి జ్ఞాపకాలను, మధురానుస్మృతులను గుర్తు చేసుకుంటూ, ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువ, మెమెంటో ,పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో ఉద్యోగ, రాజకీయ, వ్యాపార రంగాలలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కొనియాడారు. అనంతరం విద్యార్థులు అలరించిన సంస్కృతి కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నారు. దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు%ు% పూర్వ విద్యార్థుల బృందం తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు దైవభక్తి ని ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి

### మాజీ సర్పంచ్ శీల కృష్ణమూర్తి స్వరూప

నాగారం అక్టోబర్ 01 ప్రజా జ్యోతి:
ప్రతి ఒక్కరు దైవ భక్తిని, ఆధ్యాత్మికత దైవచింత న ను



పొందించుకోవాలని అని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మాజీ సర్పంచ్ శిల కృష్ణమూర్తి స్వరూప దంపతులు అని అన్నారు. బుధవారం నాగారం మండల పరిధిలోని మాచిరెడ్డి పల్లె లో దుర్గామాత 9వ రోజు మహిషాసుర మర్దిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు . ప్రత్యేక పూజలు నిర్వహించారు . అనంతరం 300 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతను అలవర్చుకొని దైవ భక్తిని పెంపొందించుకోవాలి అని అన్నారు. దుర్గా దేవి ఆశీస్సులతో మండల, గ్రామాల ప్రజలు అందరు సుఖ శాంతులతో అష్టైశ్వర్యాలతో పాడి పంటలతో ఉండాలని దుర్గామాత వేడుకున్నారు..ఈ కార్యక్రమంలోకమిటీ సభ్యులు: శీల లింగమల్లు,నాతి శ్రీనివాస్, మాధ స్వామి, ఆకుల మల్లేష్, భద్రయ్య, ,అంజయ్య, సోమరాజు, మున్నా ,మహేష్ ,యాకన్న, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి: మార్కెట్ చైర్మన్ గిరిధర్ రెడ్డి

తుంగతుర్తి, అక్టోబర్ 1,(ప్రజా జ్యోతి):
దుర్గామాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు. తుంగతుర్తి మండల కేంద్రంలోని రామాలయం వద్ద ఏర్పాటుచేసిన దుర్గామాత అమ్మవారిని వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న తో పాటు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఉత్సవ కమిటీలు వారిని శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు యాదవ్, సంవిధాన్ మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్,యువజన నాయకులు పెద్ద బోయిన అజయ్, పసుల అశోక్ యాదవ్, చింతకుంట్ల హరీష్ ,బొంకూరి నాగయ్య, బొంకూరు జలంధర్, మరికంటి అశోక్, సుమన్, యాకన్న, తదితరులు పాల్గొన్నారు.



### సర్కార్ దవాఖానలో
# సిబ్బంది డ్యూటీ లకన్నా సెలవులే ఎక్కువ

**కమ్మర్‌పల్లి అక్టోబర్ 1,ప్రజా జ్యోతి..** కమ్మర్‌పల్లి సర్కార్ దవాఖాన లో సిబ్బంది చేసే పని రోజుల కన్నా సెలవు రోజులే ఎక్కువ ఉన్నట్లు తెలుస్తోంది. హెల్త్ సెంటర్ ల విజటింగ్ పేరిట సిబ్బంది డుమ్మా కొడుతునట్లు సమాచారం.సబ్ సెంటర్ ల విజటింగ్ పేరిట విధులకు డుమ్మా కొడ్తున్న సిబ్బంది పైన ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దవాఖాన లో గత సోమవారం హెల్త్ క్యాంపు జరగడం తో కొందరు వైద్య అధికారులు, సిబ్బంది మంగళవారం నుండి సెలవు పెట్టి వెళ్లినట్లు తెలుస్తోంది. సూపర్ వైజార్ స్థాయి నుండి పెద్ద స్థాయి అధికారులే విధు లు నిర్వహించడం లేకపోతే కింది స్థాయి సిబ్బంది ఎలా పని చేస్తారని పలు వు రు ప్రశ్నిస్తున్నారు.గతంలో కూడ విధులకు రాకముందే వచ్చినట్లు విజటింగ్ రిజిస్టర్ లో ముందు గానే రాసుకోన్నా విషయం ఆలస్యం గా వెలుగులోకి వచ్చింది. గురువారం దసరా పండగ కావడం తో మంగళవారం నుండే సెలవు పెట్టినట్లు తెలుస్తోంది.సిబ్బంది పని తీరు పై జిల్లా వైద్య శాఖ అధికారి దృష్టిసారిచలిసిన అవసరం ఎంత ఐన వుంది.విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పలువురు కోరతున్నారు.

# దేశంలో ప్రతిరోజు 40 వేల యూనిట్ల రక్తం అవసరం

– స్వచ్ఛంద రక్తదాతలకు సన్మానం – ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు

**కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 01. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి రక్తదాతల సమూహం మరియు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ ఆధ్వర్యంలో ఈరోజు జాతీయ స్వచ్ఛంద రక్తదాతల దినోత్సవం పురస్కరించుకొని ప్రతి సంవత్సరం నాలుగు సార్లు రక్తదానం చేయడమే కాకుండా అత్యవసర సమయంలో డెంగ్యూ వ్యాధిగ్రస్తులకు ప్లేట్ లెట్స్ ను అందజేస్తున్న భిక్కనూర్ మండలం లక్ష్మీదేవునిపల్లి గ్రామానికి చెందిన బద్దం నిశాంత్ రెడ్డి,దోమకొండ మండల కేంద్రానికి చెందిన లక్కబత్తిని రవికుమార్ లను సన్మానించి అభినందించడం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ



అధ్యక్షుడు జమీల్ హైమద్ లు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రతిరోజు 40 వేలయూనిట్ల రక్తం అవసరం ఉంటుందని,ప్రతి సంవత్సరం 14 మిలియన్ యూనిట్ల రక్తము వివిధ చికిత్సల నిమిత్తమై అవసరమని ఈ రక్తాన్ని సకాలంలో అందుబాటులో ఉంచాలంటే యువత స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు రావాలని అన్నారు.బద్దం నిశాంత్ రెడ్డి, లక్క బత్తిని రవికుమార్ లు నేటి సమాజానికి ఎంతో ఆదర్శంగా నిలిచారని ఆపదలో ఉన్న వారి కోసం సంవత్సరంలో నాలుగు సార్లు రక్తదానం చేయడమే కాకుండా డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్న వారికి సకాలంలో ప్లేట్ లెట్స్ ను అందజేస్తూ ప్రాణాలను కాపాడుతున్నారని వీరిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని అన్నారు రక్తదానం చేసే వారికి గుండె జబ్బు క్యాన్సర్ కొలెస్ట్రాల్ వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ జరిపిన సర్వేలో తెలియడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్,కామారెడ్డి రక్తదాతల సమూహ గౌరవ అధ్యక్షులు డాక్టర్ వేద ప్రకాష్,ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుట్ల అనిల్ కుమార్,ఉపాధ్యక్షులు పర్ష వెంకటరమణ,గంప ప్రసాద్ లు పాల్గొనడం జరిగింద్.

# జిల్లాలో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

– జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర



**కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 01. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు (అక్టోబర్ 1వ తేది నుండి 31 వరకు) జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని కామారెడ్డి జిల్లా ఎస్పీ. యం. రాజేష్ చంద్ర తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపినారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

### ఎంపీడీవో కార్యాలయంలో
# ఎన్నికల ప్రవర్తన నియమావళి



**కమ్మర్‌పల్లి అక్టోబర్0-1, ( ప్రజా జ్యోతి)** కమ్మర్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎన్నికల సన్నాహకాలపై రివ్యూ సమావేశం జరిగింది. ఎంపీడీవో రాజ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా పాటించాలని సూచించారు.పోలింగ్ స్టేషన్లలో ఏర్పాట్లపై కార్యదర్శులతో సమీక్ష జరిపారు.ముఖ్యంగా పోలింగ్ సెంటర్ల నెంబర్లు, ర్యాంపులు,విద్యుత్ సరఫరా,తాగునీటి సదుపాయాలు తదితర సౌకర్యాలను సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంతేకాకుండా ఎన్నికల ప్రక్రియలో ఏ విధమైన నిర్లక్ష్యం జరగకూడదని, ప్రతి ఒక్కరు తమ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శులకు తెలిపారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ పండగ సంబరాలు





**బీబీపెట్ మండల్ ప్రజా జ్యోతి అక్టోబర్ 1** బీబీపేట మండల కేంద్రంలో సద్దుల బతుకమ్మ ఉత్సవాలు వైభవంగా జరుపుకున్నారు. తెలంగాణ సంప్రదాయం ప్రతీక అయిన సద్దుల బతుకమ్మ పండుగ వైభవంగా జరుపుకోవడం జరిగింది.ఉదయం నుండే పండుగ వాతావరణంతో మండలంలో ప్రతి వాడ వాడలలో అలంకరించబడింది. మహిళలు రంగురంగుల పూలతో పెద్ద సైజులో బతుకమ్మలను తయారు చేసి, భక్తి మరియు ఆనందంతో ఉత్సవాలలో పాల్గొన్న మహిళలు పాటలు పాడుతూ, ఆటలతో సంబరాలు జరిపారు. అనంతరం, స్థానిక చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేసి పండుగకు ముగింపు చేర్పించారు. ఈ ఉత్సవాల్లో పెద్ద సంఖ్యలో మహిళలు, యువతులు పాల్గొని పండుగను ఆనందోత్సవాలతో జరుపుకున్నారు్.

# సామూహిక దుర్గామాత యజ్ఞాలు

– గాంధీ యువజన సమైక్య



**రామారెడ్డి అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి)** గాంధీ యువజన సమాఖ్య ఆధ్వర్యంలో 18వ వార్షికోత్సవమును పురస్కరించుకొని అష్టాదశ శక్తి పీఠాలను ప్రతిష్ఠించడం జరిగింది, ప్రతి ఏడు మాదిరిగానే ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుంది.అమ్మవారి అవతార అలంకారం ప్రత్యేకంగా పూజలు నిర్వహించడం జరుగుతుంది.చివరి రోజు సందర్భంగా అమ్మవారి మహిషాసుర అలంకారం సందర్భంగా సామూహిక దుర్గామాత యజ్ఞలు జరిపించారు.కార్యక్రమం లో 20 మంది దంపతులు పాల్గొని ఘనంగా నిర్వహించడం జరిగింది. పూజ కార్యక్రమం తర్వాత భజన కార్యక్రమం, దాండియా, కోలాటలు ఆటపాటలతో భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరుగుతుంది ఇందులో మహిళలు మరియు మాల స్వాములు, కండువా స్వాములు, బాల స్వాములు, కంకణం స్వాములు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఇట్టి కార్యక్రమం గాంధీ యువజన సమాఖ్య పాలకమండలి ఆధ్వర్యంలో జరిగింది.

# రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు



**కమ్మర్‌పల్లి అక్టోబర్ 1,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండల కేంద్రంలో నేసనల్ హేవే 63 రోడ్డు పైన మెటపల్లి రోడ్డులో లలిత ఆశ్రమం దగ్గరలో మధ్యాహ్నం 1:45 నిమిషాలకు మెట్ పల్లి మండలము రాజేశ్వర్ రావుపేట గ్రామానికి చెందిన దుంపల సాయికుమార్ తన మారుతి సుజుకి స్విఫ్ట్ డిజైర్ కారులో మోర్తాడ్ నుండి రాజేశ్వరరావు పేట్ గ్రామానికి వెళు తుండగా మెట్ పల్లి వైపు నుండి కమ్మర్ పల్లి వైపు వస్తున్న కరీంనగర్ 2 డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ముందు నుండి కారుకు ఢీకొట్టడంతో కారులో ఉన్న దుంపల సాయికుమార్ కు కుడి చేయికి గాయాలు కావడం తో ఇట్టి ప్రమాదంపై కేసు నమోదు చేసినట్లు కమ్మరపల్లి ఎస్సై జి.అనిల్ రెడ్డి తెలిపారు.

# ఆరేపల్లి తలమడ్ల రోడ్ల సమస్య పరిష్కారం

– షబ్బీర్ అలీకి కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్థులు





**రాజంపేట అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి)** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆరేపల్లి%-%తలమడ్ల మధ్య రోడ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. దాంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమస్యను ఆరేపల్లి గ్రామస్తులు గౌరవ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ గారి దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన వెంటనే స్పందించి సంబంధిత అధికారులను, ఆర్ %డ% బి కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఫలితంగా గంటలోపలే రోడ్డు మరమ్మత్తు పనులు పూర్తి అయ్యాయి. సమస్యను వెంటనే పరిష్కరించినందుకు గ్రామస్తులు షబ్బీర్ అలీ గారికి కృతజ్ఞతలు తెలిపారు.చెరువు కట్ట రక్షణకు గ్రామస్తుల ముందడుగు తలమడ్ల చెరువులో కట్ట అకాల వర్షాల కారణంగా కుంగిపోవడంతో, భారీగా మట్టి జారిపడే ప్రమాదం ఏర్పడింది. కట్ట తెగిపోవచ్చని ముందస్తు అంచనా వేసిన గ్రామస్తులు వెంటనే చర్యలు చేపట్టారు. మాజీ సర్పంచ్ యాదవ రెడ్డి, బిక్కజీ దిలీప్ కుమార్ నేతృత్వంలో గ్రామస్తులు ట్రాక్టర్ల సాయంతో మట్టి తెచ్చి కట్టను బలపరిచారు. చెరువు కట్ట రక్షణ కోసం గ్రామస్థుల ఐక్య కృషి ప్రశంసనీయమైంది.

### మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో
# నిరుపేదలకు వస్త్రాల పంపిణీ: మేకల విఠల్



**బాన్సువాడ ఆర్ సి అక్టోబర్ 01(ప్రజా జ్యోతి)** బీర్కూరు మండల కేంద్రంలో దసరా పండుగ సందర్భంగా మున్నూరు కాపు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిరుపేదలకు నూతన వస్త్రలు పంపిణీ చేశారు. బుధవారం బీర్కూర్ గ్రామంలోని పోచమ్మ గుడి వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పదిమంది నిరుపేదలకు బట్టలు అందజేశారు. ప్రతి సంవత్సరం మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఈ సాంప్రదాయం కొనసాగుతుందనీ ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు కంఠం అంబయ్య మాట్లాడుతూ.. మున్నూరు కాపు అంటేనే ఉదార స్వభావం, సహాయ సహకారాలు చేయడం సంప్రదాయమని అన్నారు. మాటల కంటే సహాయం చేసే చేతులు మిన్నని, ప్రతి ఒక్కరు సేవా గుణాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామానికి చెందిన ఉద్యోగులు కలిసి ప్రతి ఏటా దసరా పండుగ సందర్భంగా నిరుపేదలకు బట్టలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఏటా నిరుపేదలకు బట్టలు పంపిణీ చేయడం వలన గ్రామస్తులు వ్యక్తం చేశారు అనంతరం పోచమ్మ గుడి వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శ్రీనివాస్, కార్యదర్శి మాల్ దొడ్డి విఠల్, కోశాధికారి కంఠం శ్రీనివాస్, ముఖ్య సహాదారులు మేకల విట్టల్, సొసైటీ చైర్మన్ ఇంగు రాములు, అవారి గంగారాం, ప్రకాష్, మేకల రాములు, ఇతర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

### ఉత్తునూర్‌లో వైభవంగా
# శరన్నవరాత్రి ఉత్సవాలు





**సదాశివనగర్ అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలం ఉత్నూర్ గ్రామంలో దుర్గామాత వద్ద శరన్నవరాత్రులలో భాగంగా ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. బుధవారం దుర్గామాత మండపం వద్ద స్వాములు, మహిళలు భక్తిశ్రద్ధలతో హోమం, సామూహికంగా కుంకుమార్చనలు, పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

# డిసిసి అధ్యక్షుడికి జన్మదిన శుభాకాంక్షలు

మాజీ జడ్పీటీసీ నా రెడ్డి మోహన్ రెడ్డి

**రామారెడ్డి అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ 60వ జన్మదిన సందర్భంగా మాజీ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి బుధవారం ఆయనకు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. కరుడుగట్టిన కాంగ్రెస్ వాది, కష్టనష్టాలను ఓర్చుకొని పార్టీ కోసం పనిచేసిన ప్రజానాయకుడు కైలాస్ శ్రీనివాస్ ఆయురారోగ్యాలతో, ఉన్నత పదవులను పొంది, ప్రజాసేవలో ఉండాలని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రగోతం రెడ్డి, క్రీడా సభ్యులు సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఐదు వరిధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం



**రాజంపేట అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి)** రైతుల సౌకర్యార్థం ఆర్గొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో ఐదు వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ప్రారంభించారు. సొసైటీ సెక్రటరీ ఏ.కే. సాయిలు, ఈ కొనుగోలు సెంటర్లను ప్రారంభించారు. కొండాపూర్, ఎల్లారెడ్డిపల్లి, గుండారం, సిద్దాపూర్, సంతాయిపేట గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వరిధాన్యాన్ని నేరుగా కొనుగోలు చేయనున్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం అమ్ముకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓ సొసైటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

### రాజంపేటలో శ్రీ సరస్వతీ
# ఫెడరేషన్ ఆధ్వర్యంలో హెూమం కార్యక్రమం

**రాజంపేట అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలోని శ్రీ సరస్వతీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బుధవారం హెూమం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి యజ్ఞ హెూమ కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామం పాడిపంటలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించారు. నవరాత్రి ఉత్సవాల చివరి రోజుల్లో భాగంగా అమ్మవారు మహిషాసుర వధిని రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ వేడుకల్లో సరస్వతీ ఫెడరేషన్ సభ్యులు, భక్తులు పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో భాగమయ్యారు.



## మహంకాళి దేవాలయంలో ప్రత్యేక పూజలు

– తాజా మాజీ సర్పంచ్ బుడ్డ భాగ్యరాజ్



**తూప్రాన్ ప్రజాజ్యోతి అక్టోబర్ 01** తూప్రాన్ మహంకాళి దేవాలయంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దుర్గా భవాని మాత వద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, చందాయిపేట సర్పంచ్ బుడ్డ భాగ్యరాజ్ ఆధ్వర్యంలో తన మిత్రులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దుర్గా భవాని సేవా సమితి అధ్యక్షుడు శాడ కోటేశ్వరరావు, సర్పంచ్ బుడ్డ భాగ్యరాజ్ ను ఘనంగా శాలువాతో సన్మానించి, మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గా భవాని మాత ఆశీస్సులతో బుడ్డ భాగ్యరాజ్ కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో, సుఖ శాంతులతో ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ డాక్టర్ అప్సర్ భాయ్, లయన్ కుమ్మరి రమేష్, గెంటియాల నాగరాజు, పన్నీరు రాము, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాబోయే సర్పంచ్ అక్బర్ భాయ్, సీనియర్ జర్నలిస్ట్ లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభాత్ రెడ్డి విజయ సేనారెడ్డిలకు ఘన సన్మానం



**మెదక్ (ప్రజాజ్యోతి ) అక్టోబర్ 1:** మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలం మూసాపేట గ్రామానికి చెందిన ప్రభాత్ రెడ్డి డీఎస్పీగా ఎంపిక కావడం పట్ల . పీ ఆర్ టీ యు బాధ్యులు ఎల్. మల్లారెడ్డి, నరేందర్ రెడ్డి లు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం నాడు చేగుంట మండలం బోనాల కొండాపూర్ గ్రామానికి చెందిన అల్లి విజయసేనారెడ్డి గ్రూప్ 2 ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో 259 వ ర్యాంకు సాధించి తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఫైనాన్స్ డిపార్ట్మెంట్లో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ గా ఉద్యోగం సాధించడం పట్ల మెదక్ పట్టణంలోని కోదండ రామాలయంలో పీఆర్టీయూ హవేలీ ఘనపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. విజయసేనారెడ్డి ప్రస్తుతం మక్కరాజుపేట గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో ఎస్జిటి ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నాడు. ఈ కార్యక్రమంలో. పీ ఆర్ టీ యు బాధ్యులు ఎల్. మల్లారెడ్డి, నరేందర్ రెడ్డి, పాల్గొన్నారు.


## బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షుడుగా పుల్లూరు ఉమేశ్ నియామకం



**సిద్దిపేట అర్బన్ అక్టోబర్1 (ప్రజాజ్యోతి)** బీఎస్పీ పార్టీ సిద్దిపేట జిల్లా నూతన అధ్యక్షుడి గా పుల్లూరు ఉమేశ్ నియామకం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పూలే ,అంబేద్కర్, కాన్సిరాం బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి ఆశయాలు, ప్రజల అండతో జిల్లా లో బహుజన జెండా ఎగర వేస్తామని అన్నారు. బహుజనుల రాజ్యాధికారానికై నిరంతరం పనిచేస్తానని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతానని జిల్లాలో పార్టీ బలోపేతం కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. విద్యార్థి నాయకుడిగా మొదలైన తన ఉద్యమ జీవితంలో దేశంలోనే మూడో అతిపెద్ద జాతీయ రాజకీయ పార్టీగా ఉన్న బీఎస్పీకి జిల్లా అధ్యక్షుడు నియమించిన సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం శేఖర్, తన నియమాకానికి సహకరించిన జాతీయ సమన్వయకర్త అతార్ సింగ్ రావు ఎక్స్ ఎమ్మెల్సీ సురేష్ ఆర్య రాష్ట్ర కోఆర్డినేటర్లు దయానందరావు మీసాని రామచంద్రం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి ఈశ్వర్, రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి యాదగిరి తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు. నా నియామకం కోసం సహకరించిన బిఎస్పి రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు అసెంబ్లీ నాయకులు మండల కమిటీ, కార్యకర్తలు అందరికీ కృతజ్ఞతలు తెలియజేసారు.

## దసరా విజయోస్తూ చిత్ర ఆవిష్కరణ

**సిద్ధిపేట , అక్టోబర్ 01, (ప్రజాజ్యోతి) :** దసరా విజయదశమి పండుగను పురస్కరించుకుని రుస్తుం ఆర్ట్ గ్యాలరీలో దసరా విజయోస్తూ చిత్రంను అంతర్జాతీయ చిత్రకారుడు రుస్తుం బుధవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగలు కేవలం ఉత్సవాలు మాత్రమే కాదు, సంస్కృతుల పునరేకీకరణకు, జీవితాలకు పునరుత్తేజం ఇచ్చే సందర్భాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎఫ్ అధ్యక్షురాలు జులేఖ రుస్తుం, సర్జన్ వంశీకృష్ణ, తౌసిఫ్, బాలకృష్ణారెడ్డి, నైరూప్య చిత్రకారుడు నహీం రుస్తుం, అసిస్టెంట్ ప్రొఫెసర్ రుబీనా రుస్తుం, సాధిక్ మహ్మద్ రహీం తదితరులు పాల్గొన్నారు.




## సిద్దిపేటలో బీఆర్ఎస్ పునాదులు కదులుతున్నాయి

డీసీసీ ప్రధాన కార్యదర్శి చింతల రాజ్ వీర్ ముదిరాజ్



**సిద్ధిపేట రూరల్ , అక్టోబర్ 01, (ప్రజాజ్యోతి) :** సిద్దిపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగతంగా బలపడుతోందని, ఇకపై బిఆర్ఎస్ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని డిసిసి ప్రధాన కార్యదర్శి చింతల రాజ్ వీర్ ముదిరాజ్ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన వేయలేకరుల సమావేశములో మాట్లాడుతూ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ నాయకత్వంలో కాంగ్రెస్ బీసీలు, యువతతో పాటు అన్ని వర్గాలను ప్రోత్సహిస్తూ ముందుకు వెళ్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 42 శాతం బిసి రిజర్వేషన్లు ప్రకటించడాన్ని ఆయన హర్షించారు. ఇది కేవలం ఎన్నికల వాగ్దానం కాదని, బిసిల సామాజిక హక్కు, దశాబ్దాల ఆవేదనకు సమాధానమన్నారు. సగం జనాభా ఉన్న బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్ర సృష్టించిందన్నారు . హరీష్ రావు వణుకు మొదలైందన్నారు బిఆర్ఎస్ తమ ఉనికిని కాపాడుకోవడానికి కాంగ్రెస్పై బాకీ కార్డు ప్రచారం మొదలు పెట్టిందని . కానీ అదే గ్రామాల్లో బిఆర్ఎస్ నేతలే రిజర్వేషన్లకు జైకొడుతున్నారన్నారు. పది సంవత్సరాలపాటు ఇంటికో ఉద్యోగం, కేజీ టు పిజి, దళితులకు మూడెకరాల భూమి, ఇల్లు, బిసి%-%దళిత బంధు, రైతు రుణమాఫీ, రేషన్ కార్డులు, సన్నబియ్యం వంటివి ఎటువంటి హామీలు నెరవేర్చలేదని ఆరోపించారు. ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఐదు జడ్పీటిసి స్థానాలు, మెజారిటీ ఎంపిటిసి, సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకుని, త్వరలోనే సిద్దిపేట గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణరావుపేట మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాగుల అశోక్, జక్కపూర్ గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మాట్ల రాజు, ఉపాధ్యక్షుడు పల్లె ప్రశాంత్, మండల సీనియర్ నాయకులు పల్లె పర్శరాములు, నిరుగొండ దేవయ్య, మైనారిటీ గ్రామ అధ్యక్షుడు ఎండి ఇబ్రహీం, ఎస్సి సెల్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు చుంచు కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**చిన్నకోడూరు అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి):** చంద్లాపూర్ గ్రామానికి చెందిన అల్లీపూర్ కో ఆపరేటీవ్ సోసైటీ వైస్ చైర్మన్ అనుపాటి వెంకట్ రెడ్డి తల్లి ఇటీవల మృతి చెందగా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ మాణిక్య రెడ్డి, అల్లిపూర్ సొసైటీ చైర్మన్ సదానందం గౌడ్, మాజీ ఎంపీటీసీ చంద్రమౌళి గౌడ్, నాయకులు సురగోని రవిగౌడ్, యాళ్ళ లింగారెడ్డి తదితరులున్నారు.

# వైభవంగా జరుగుతున్న శరన్నవరాత్రులు

– మహిషాసుర మర్దినిగా పూజలు అందుకున్న దుర్గామాత
– పాదయాత్రగా వెళ్లి దుర్గామాతను దర్శించుకున్న గజినీ వెంకట్ గౌడ్





**కొల్చారం (ప్రజాజ్యోతి ) అక్టోబర్ 01:** కొల్చారం మండల వ్యాప్తంగా దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. రంగురంగుల మండపాలలో విద్యుత్తు దీపాల అలంకరణల మధ్య అమ్మవారు పదవ రోజు మహిషాసురమర్ధిని(సిద్ధిదాత్రి)దేవి రూపంలో అమ్మవారి అలంకరణ మరియు భక్తులకు దివ్యదర్శనం ఇవ్వగమండల కేంద్రం శివాలయం అవరణలో ఏర్పాటుచేసిన మండపం వద్ద అమ్మవారికి పదవ రోజు పాలట జయంతి శివకుమార్ గౌడ్ దంపతులు వేద పండితులు కోలా చల శ్రీనివాస శర్మ వేదమంత్రోచ్చారణల మధ్య వైబవంగా పూజ నిర్వహించారు. మాల ధారణ చేసిన భక్తులకు ముత్యం రఘు ఆధ్వర్యంలో నవరాత్రులు అన్నదానం అల్పాహారం అందిస్తున్నారు. అప్పాజీ పల్లి గ్రామంలో బురుజు గడ్డ పై ఏర్పాటు చేసిన మండపం వద్ద మాలధారణ చేసిన స్వాములతో మాజీ సర్పంచ్ గజినీ వెంకట్ గౌడ్ కలిసి ఏడుపాయల దుర్గాభవాని మాతా వద్దకు ఉదయాన్నే పాదయాత్ర గా వెళ్లి దుర్గమ్మ దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి ప్రసాదం స్వీకరించారు. అనంతరం భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జూలకంటి సంగమేశ్వర్, గంగసాని రాజిరెడ్డి ,చౌరి గారి చిన్న రాములు, పట్లూరి నర్సింలు, నింగోళ్ల చెన్నయ్య,బొజ్జ వెంకటరమణ, భాస్కర్, ఆకుల సిద్ధిరాములు, కుమ్మరి నాగరాజు, అశోక్ గౌడ్, శివకుమార్ గౌడ్, రామకృష్ణ గౌడ్, శ్రీధర్ గౌడ్, దుర్గాప్రసాద్ గౌడ్, తమ్మలి సంతోష్, దేవన్న గారి ప్రశాంత్, ఎండుగుల కృష్ణ, పెద్దాపురం రమేష్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## పండుగ రోజు పస్తులున్న మునిసిపల్ కార్మికులు పట్టించుకోని అధికారులు

– యూనియన్ అధ్యక్షులు కె నర్సిములు ఆరోపణ



**జహీరాబాద్, (ప్రజాజ్యోతి ) అక్టోబర్ 01:** మునిసిపల్ కార్మికులులకు రావాల్సిన రెండు నెలల వేతనాలు ఇవ్వలని ఏ.ఐ టి.యు.సి యూనియన్ ఆధ్వర్యంలో మునిసిపల్ కార్యాలయం ధర్నాకు దిగడం జరిగింది. అనంతరం మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. నర్సిములు మాట్లాడుతూ రెండూ నెలలుగా వేతనాలు ఇవ్వక పోవడంతో కార్మికుల కుటుంబాలు పెద్దా పండగైనా దసరా పండగను జరుపకో లేక పోతున్నారని అయన అన్నారు. అధికారుల తప్పి దాలవలన కార్మికులు పస్తులు వుండే పరిస్థితి వచ్చిందని రాష్టంలో అన్ని మునిసిపల్ లో రెండు నెలల వేతనాలు ఇచ్చారని జహీరాబాద్ మునిసిపల్ లోని కార్మికులకు ఎందుకు ఇవ్వడం లేదో చేప్పాలని అయన అన్నారు. రెండు నెలల వేతనాలు ఇవ్వక పోవడంతో కార్మికులు ఇంటి అద్దెలు కట్టక పోవడంతో ఓనర్లు ఇండ్లు కాళీ చేయండి అంటున్నారు. కిరాణా షాప్ వారు సరుకులు ఇవ్వమంటున్నారు. పండగ వచ్చింది కొత్త బట్టలు తెచ్చుకొందా మన్నా వేతనలు రాకపై ఇంట్లో పండుగ చేస్కుందమ్మన్నా పస్తులు వుండే పరిస్థితి వచ్చింది కార్యాలయంలో అధికారులు రోజువారీ కలక్షన్ లు చేస్తున్నారు అయినా కలక్షన్లు ఏ టుపోతున్నాయి వచ్చిన కలక్షన్లు కాంట్రాక్టర్లకు మాత్రమే పోతున్నాయి మరి వేరే జిల్లాలో జనరల్ ఫండ్ నుండి కార్మికులకు వేతనాలు ఇస్తున్నారు. మరి జహీరాబాద్ మునిసిపల్ కమిషనర్ ని అడుగుతే జనరల్ ఫండ్ నుండి ఇవ్వమంటే అందులో డబ్బులు లేవు అంటున్నారు. ఇది ఎంతవరకు సమంజసం అని అన్నారు. వచ్చిన కలక్షన్ కాంట్రాక్టర్లకే వెళు తున్నాయని అన్నారు. అందుకని అక్టోబర్ నెలతో మూడవ నెల నడుస్తుందని రెండు మూడు రోజులో కార్మికులకు వేతనాలు ఇవ్వకుంటే దీపావళి పండుగ ముందు విధులు బైష్కరించి సమ్మె లోకి వెళ్తామని అయన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ కార్యకర్మములో నర్సిములు, రమేష్, గౌస్, సురేష్, సలీమ్, వెంకట్, అనిల్, బాబులు, రవి, చేరన్, వాహిద్ మియా, మారుతీ, కృష్ణ, గణేష్, ప్రభు, తదితరులు పాల్గొన్నారు.

### దసరా పండగ సందర్భంగా పేదలకు

## నూతన వస్త్రాలు అందజేసిన మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్

– పదవులు ఎప్పుడు శాశ్వతం కాదు – దుబ్బాక నియోజకవర్గం ప్రాంత ప్రజలతో 30 ఏళ్ల అనుబంధం
– ఆపద ఎక్కడ ఉంటే అక్కడ ఉంటా మాజీ ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్



**రాయపోల్అక్టోబర్ 1 ప్రజా జ్యోతి .** పేద ప్రజలకు తోచిన విధంగా సహాయం చేస్తేనే ఎల్లప్పుడూ జీవితంలో గుర్తు ఉంటుందని మాజీ ఎమ్మెల్సీ పారుఖ్ హుస్సేన్ అన్నారు. బుధవారం రాయపోల్ మండలంలోని తిమ్మక్కపల్లి గ్రామంలో మాజీ జడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి తో కలిసి పలువురికి దసరా పండుగ సందర్భంగా నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ మాట్లాడుతూ రంజాన్ పండుగకు ముస్లిం సోదరులకు బట్టలను నిత్యవసర సరుకులను అందజేయడం జరుగుతుందని. అదేవిధంగా దసరా పండుగ సందర్భంగా హిందువులకు బట్టలను అందజేయడం జరుగుతుందని తనకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందించడంతో ఎంతో సంతోషం కలిగిస్తుందని గుర్తు చేశారు. తాను ఓట్ల కోసం రాలేదని పార్టీలకు అతీతంగా నిరుపేదలకు సహాయం అందించేందుకు ముందు వరుసలో ఉన్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని పేదలకు. వారి సంక్షేమానికి పెద్దపీట వేస్తామని. గత ప్రభుత్వ ఆయాయంలో కేసీఆర్ నాయకత్వంలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందించి తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలిపిన ఘనత కెసిఆర్ కి దక్కుతుందని తెలిపారు. పదవులు వస్తాయి పోతాయనిపేద ప్రజలకు సేవలు చేయడం తాను ఎప్పుడు మరువనని స్పష్టం చేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు ఇప్ప దయాకర్. మండల నాయకులు రాజిరెడ్డి. విష్ణువర్ధన్ రెడ్డి. ఉమ్మడి మండల బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చింత కింది మంజూర్ తదితరులు పాల్గొన్నారు.



# సమాజానికి స్ఫూర్తి బుద్ధిజం

– ప్రపంచాన్ని మేల్కొలిపిన బోధి సూత్రాలు – బుద్ధుని ఆశయాలను అనుసరించిన అంబేద్కర్
– బీఆర్ఎస్ హయాంలో బుద్ధవనం – మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు





**సిద్ధిపేట, అక్టోబర్ 01, (ప్రజాజ్యోతి):** బుద్ధుని బోధనలు ప్రజల్లో జ్ఞానోదయాన్ని కలిగించి మంచి సమాజం వైపు మేల్కొలిపే శక్తి కలిగినవని , అవి నేటి సమాజానికి స్ఫూర్తి అని మాజీ మంత్రి , ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. మహారాష్ట్ర నాగ్పూర్లో జరగనున్న దీక్షభూమి సభకు వెళ్తున్న యాత్రికులకు హరీష్ రావు జెండా ఊపి యాత్రను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించి దేశానికి దిశానిర్దేశం చేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందరికీ స్ఫూర్తిదాయక మహానుభావుడని, ఆయన అడుగుజాడల్లో నడవాలని మన అందరికీ తపన ఉండాలన్నారు . అంబేద్కర్కు స్ఫూర్తి గౌతమ బుద్ధుడు. బుద్ధుడు ఒక వ్యక్తి మాత్రమే కాదు, ఒక శక్తి అని, ప్రశాంత జీవనానికి, దుఃఖ విముక్తికి దారి చూపించేవి ఆయన బోధనలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నాగార్జునసాగర్ వద్ద బుద్ధవనం నిర్మించిందని, దానికి ప్రత్యేక చైర్మన్ నియమించి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసినట్లు తెలిపారు .కొత్త సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టి, పక్కనే అతి ఎత్తైన అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదని అన్నారు. ప్రతి విజయదశమి రోజున నాగపూర్ లో బుద్ధుని ఉత్సవాలు జరుగుతున్నాయని, ఆ ప్రాంగణం అంబేద్కర్ వారసత్వానికి సజీవ సాక్ష్యంగా నిలిచిందన్నారు. దీక్షభూమి వైపు సిద్దిపేట ప్రజలు వేసే ప్రతి అడుగు అంబేద్కర్ బుద్ధ ఆశయాల సాధన దిశగానే కొనసాగుతుందనడం మనందరికీ గర్వకారణమన్నారు.

### మృతుడు కుటుంబానికి బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఆర్థిక సహాయం



**కొమురవెల్లి, అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రానికి చెందిన గాడిల రాములు అనారోగ్యంతో కొద్ది రోజుల క్రితం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న బి.ఆర్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి శనివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. ఆ సందర్భంలో కుటుంబానికి అండగా నిలుస్తూ రూ.5,000ల ఆర్థిక సహాయం అందజేశారు. ఆపదలో ఎప్పుడైనా ఆ కుటుంబానికి అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన నాయకులు, బి.ఆర్.ఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

– కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి



**ఎల్బీనగర్, అక్టోబర్ 01 ప్రజాజ్యోతి ప్రతినిధి :** శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బతుకమ్మ సంబరాల నేపథ్యంలో బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని త్రిశక్తి దేవాలయం హరిహరపురం కాలనీ సంక్షేమ సంఘం భవనంలో బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన బతుకమ్మ సంబరాల వేడుకలలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మగౌరవానికి, అస్తిత్వానికి ప్రతీక అని అన్నారు. తెలంగాణలో బతుకమ్మ పండుగను పూల పండుగ వాడవాడల్లో వీధి వీధుల్లో మహిళలందరూ ఆటపాటలతో ఘనంగా నిర్వహిస్తారని, "బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తూ, భూమి, నీరు, ప్రకృతికి మధ్య జరుపుకుంటుందని మరియు ప్రజలందరికీ బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రావు, కాలనీ అధ్యక్షులు శంకరయ్య గౌడ్, త్రిశక్తి ఆలయ ఫౌండర్ విజయభాస్కర్, చైర్మన్ నారాయణరెడ్డి, కాలనీ గౌరవాధ్యక్షులు విష్ణు నారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి సందీప్ రెడ్డి మరియు కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, దేవాలయ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్స్ నేటి తరానికి మార్గదర్శకులు

– బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 1(ప్రజాజ్యోతి) :** 132 – జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ గ్రామంలోని సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులను శాలువా, మెమోంటోలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సీనియర్ సిటిజన్స్ నేటి తరానికి మార్గదర్శకులుగా ఉండాలన్నారు. నేటితరం ఇంట్లోని వయోవృద్ధులను భారంగా కాకుండా వారితో ప్రేమగా ఉన్నట్లయితే జీవితంలోని ఆటుపోట్లను ఎలా ఎదుర్కోవాలో వారి నుండి తెలుసుకొని బంగారు భవిష్యత్తును రూపొందించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎస్. నరసింహారెడ్డి, సలహాదారులు జి. బలవంత రెడ్డి, ప్రధాన కార్యదర్శి పెద్ది మల్లేశం, కోశాధికారి ఆర్. మురళి గౌడ్, ముఖ్య ఉపాధ్యక్షులు లింగం గౌడ్, ఉపాధ్యక్షులు నరహరి గౌడ్, ఎన్. నాగేష్ కుర్మ, సంయుక్త కార్యదర్శి సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ లక్ష్మణాచారి, కమిటీ సభ్యులు బిక్షపతి గౌడ్, స్థానిక బిఆర్ఎస్ నాయకులు కుంట వేణు, ఆటో బలరాం, మహిళా నాయకురాలు అరుణా రెడ్డి, నాయకులు నార్లకంటి శ్యామ్, నల్ల ప్రసాద్, నల్ల వేణు, భూపాల్ రెడ్డి, రాజు (చిన్న) తదితరులు పాల్గొన్నారు.

## జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో దసరా సందర్భంగా ఆయుధ, వాహన పూజలు





**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి) :** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఘనంగా అయ్యుధ పూజ, వాహన పూజలుజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ వి.నర్సింహా రావు, ఎస్సైలు సందీప్, నాయక్‌లతో పాటు ఏఎస్సై కిష్టయ్య ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది అంతా పాల్గొన్నారు. పురోహితునిగా శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణ మోహన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోలీస్ శాఖకు సేవా చిహ్నాలైన వాహనాలు, పనిముట్లు, ఆయుధాలకు పూజలు చేయడం ద్వారా శ్రేయస్సు, విజయాలు, భద్రత కలగాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా సీఐ వి.నర్సింహా రావు మాట్లాడుతూ "ప్రజా రక్షణ కోసం వాడే వాహనాలు, సామాగ్రి కూడా దైవస్వరూపంగా భావిస్తూ... దసరా సందర్భంగా వాటిని పూజించడం ఒక శుభసూచకం" అని పేర్కొన్నారు. అందరికి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

## దేవి నవరాత్రుల్లో భాగంగా రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



**మేడ్చల్, అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి) :** దేవి నవరాత్రి ఉత్సవాల వేడుకలలో భాగంగా బుధవారం మేడ్చల్ పట్టణంలోని శ్రీశ్రీశ్రీ దాక్షాయని సమ్మెత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త రాత్రిక రాధాకృష్ణ ఆధ్వర్యంలో రామలింగేశ్వర స్వామి వారికి వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య శివనామ స్మరణ,అమ్మవారి ప్రత్యేక నామస్మరణలతో పూజా కార్యక్రమాలను జరిపారు.

ఈ సందర్భంగా పూజా కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు అన్ని రకాలుగా మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేశామని ఆలయ ధర్మకర్త అన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని రామ లింగేశ్వర స్వామివారికి తమ తమ ముక్కులను చెల్లించుకున్నారు.

## ప్రసవించే మహిళలకు నెప్పి లేకుండా అత్యాధునిక సదుపాయం



**మెడిసిటీ ఆస్పత్రిలో అందుబాటులోకి వచ్చిన సేవలు**

**మేడ్చల్, అక్టోబర్ 1(ప్రజాజ్యోతి) :** గర్భవతులైన మహిళలు శిశు ప్రసవించే సమయంలో అనుభవించే నొప్పి అత్యంత బాధాకరమైనది. దీనిని తగ్గించి మహిళకు తల్లిగా మారే మధుర క్షణాలను ఆనందమయంగా మార్చడానికి వీలు కలిపించే విధానం లేబర్ అనల్జీషియా. ఈ విధానం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా మహిళలు నొప్పి లేని ప్రసవం అందుకోగలుగుతున్నారు. అయితే ఇలాంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ప్రత్యేక సదుపాయాలను బుధవారం నుండి మెడిసిటీ హాస్పిటల్స్ వారు రోగులకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన లేబర్ రూమును మెడిసిటి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ యొక్క ప్రెసిడెంట్ ప్రొఫెసర్ శివరామకృష్ణ, ఆసుపత్రి వైద్యులు డా. కల్పన, విభాగాధిపతి, గైనకాలజీ విభాగం, మెడిసిటీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కలిసి ప్రారంభించారు. అనంతరం గైనకాలజీ విభాగం లేబర్ వార్డులో ఏర్పాటు చేసిన విజయదశమి పూజలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కె. శివరామకృష్ణ, ప్రెసిడెంట్, మెడిసిటి ఇన్స్టిట్యూట్ ఆప్ మెడికల్ సైన్సెస్ మాట్లాడుతూ పవిత్రమైన దసరా పండుగ నాడు మహిళలకు సుఖవంతమైన ప్రసవ అనుభవాన్ని మిగిల్చే దిశగా మెడిసిటీ ఆస్పత్రిలో ఈ సదుపాయం వినియోగం లోనికి రావడం విశేషమని అన్నారు. తద్వారా ఇప్పటికే మేడ్చల్, షామీర్ పేట ప్రాంతాలలో ఎందరో తల్లులకు సంతోషాన్ని పంచిన మెడిసిటీ హాస్పిటల్ మరింత మెరుగైన చికిత్సను మహిళలకు ఇవ్వడానికి కట్టుబడి ఉందని అన్నారు. భవిష్యత్తులో సదుపాయాలను మరింత మెరుగుపరచడానికి మెడిసిటి ఆసుపత్రి కృషి చేస్తోందని చెప్పారు.

## పర్యాటకులను స్వాగతిస్తున్న గోవా సంస్కృతి

**– తెలంగాణ పర్యాటక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ – టీటీఎఫ్ హైదరాబాద్–25లో అవార్డు అందుకున్న గోవా టూరిజం**



**హైదరాబాద్, అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి) :** ఎల్లవేళలా పర్యాటకులను వైవిధ్యంతో గోవా సంస్కృతి స్వాగతించడం అభినందనీయం అని తెలంగాణ ప్రభుత్వ యువజనాభివృద్ధి, పర్యాటక, సంస్కృతి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్(ఐఏఎస్) అన్నారు. నగరంలో రెండు రోజుల పాటు జరిగిన ట్రావెల్, టూరిజం ఫెయిర్(టీటీఎఫ్) హైదరాబాద్–2025 కార్యక్రమంలో 'స్పిరిచ్యువల్ టూరిజం ఇనిషియేటివ్' అవార్డును గోవా టూరిజంకు జయేష్ రంజన్(ఐఏఎస్) ప్రదానం చేశారు. ఈ అవార్డును గోవా టూరిజం తరపున పర్యాటక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జయేష్ కంకోంకర్, గోవా టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్(జీటీడీసీ) సీనియర్ మేనేజర్ విశేష్ జి.నాయక్, పర్యాటక శాఖ ఐఎ సచిన్ గడ్ అందుకున్నారు. గోవా పర్యాటక శాఖ మంత్రి రోహన్ ఎ.ఖౌంట మాట్లాడుతూ ప్రతి ప్రయాణికుడు గోవా సంస్కృతి, సంప్రదాయాలు, సహజ సౌందర్యానికి ముగ్ధులయ్యేలా అనుసంధానం చేయడమే తమ లక్ష్యం అని తెలిపారు. గోవా పర్యాటక శాఖ డైరెక్టర్ కేదార్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రముఖులతో కలిసి రాష్ట్రాల పర్యాటకాన్ని సంయుక్తంగా ప్రచారం చేసే ప్రాముఖ్యతను ఈ కార్యక్రమం చాటి చెప్పిందన్నారు.

## మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్**



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి):** గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ సంబరాలు పాల్గొన్న బేరి రామచంద్ర యాదవ్ అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేసిన బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్. సద్దుల బతుకమ్మ సందర్భంగా ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేస్తూ భేరి రామచందర్ యాదవ్ గారు మాట్లాడుతూ సద్దుల బతుకమ్మ విశిష్టత సద్దుల బతుకమ్మ అన్నింటి కంటే చాలా విభిన్నంగా ఉంటుంది. ఎనిమిది రోజులతో పోలిస్తే తొమ్మిదో రోజు పేర్చే బతుకమ్మ చాలా పెద్దదిగా ఉంటుంది. ఇదే రోజు దుర్గాష్టమి పండుగ జరుపుకుంటారు. ఈ ఏడాది అష్టమి, నవమి ఒకే రోజు వచ్చాయి. సద్దుల బతుకమ్మ రోజు ఎన్ని రకాల పూలు దొరికితే అన్ని రకాల పూలు అమర్చుకుంటూ ఎత్తైన బతుకమ్మ తయారు చేస్తారు. అలాగే పెద్ద బతుకమ్మతో పాటు చిన్న బతుకమ్మ కూడా పెట్టుకుంటారు. పసుపుతో గౌరీ దేవిని చేసి పూజిస్తారు. అమ్మవారిని పూజించిన తర్వాత పసుపు తీసుకుని మహిళలు ఒకరికొకరు రాసుకుంటారు.తొమ్మిదో రోజు సాగే సద్దుల బతుకమ్మ చూసేందుకు ఊరు వాడ అంతా ఒక చోటుకు చేరతారు. మహిళలు అందరూ ఉదయాన్నే నిద్రలేచి ఇల్లంతా శుభ్రం చేసుకుని ప్రకృతిలో దొరికే పూలు అన్నింటినీ తెచ్చుకుంటారు. తాంబూలం పళ్ళెం తీసుకుని అందులో అన్ని రంగుల పూలను వరుసలుగా పేర్చుకుంటూ ఉంటారు. కొందరు వలయాకారంలో పెడితే మరికొందరు గోపురం, స్థూపం ఆకారంలో అమర్చుకుంటారు. గునుగు పూలకు రంగులు అద్ది వాటిని ఉపయోగిస్తారు. ఆడవాళ్ళు తలల మీద బతుకమ్మలు పెట్టుకుని ఊరి మధ్యలోకి లేదా చెరువు సమీపంలోకి తీసుకొచ్చి పెడతారు. వాటి చుట్టూ చేరి ఆడిపాడతారు. చీకటి పడే వరకు అందరూ ఆనందంగా గడుపుతారు. అనంతరం పోయి రావే బతుకమ్మ అంటూ వెంట తీసుకొచ్చిన బతుకమ్మను గంగమ్మ ఒడిలో నిమజ్జనం చేస్తారు. తర్వాత వెంట తెచ్చుకున్న లడ్డూ నైవేద్యాలను ఒకరికొకరు పంచుకుంటారు అని అన్నారు నేతాజీ నగర్ మహిళా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు వేడుకలలో పాల్గొన్న బతుకమ్మలు తీరక పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మ పండుగలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన సౌజన్య రాము కుటుంబ సభ్యుల బతుకమ్మ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు కార్యక్రమంలో సత్తెమ్మ, జయా రెడ్డి, స్టెమ్మలాల్ రెడ్డి, రాధా రాణి రెడ్డి, పుష్పా రెడ్డి, కానీ ఉపాధ్యక్షులు రాయుడు, కే నరసింహ యాదవ్, రవి నాయక్, అంజిరెడ్డి, తెలుగు సుభాష్ ముదిరాజ్, నగేష్ యాదవ్, యువజన నాయకులు డీజే భవన్, లవణాచారి, భేరి చంద్రశేఖర్ యాదవ్, సాయి చంద్ పైల్వాన్, అశోక్, కుమార్, మరియు కాల్ మీ పెద్దలు మహిళా సోదరిమణులు యువజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ దసరా పండుగ దేశ ప్రజలందరికీ శుభాకాంక్షలు బేరి రామచందర్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు.

## 41వ దుర్గా పూజను నిర్వహించిన తెలంగాణ బీహార్ సహయోగ్ సమితి

– ముఖ్య అతిథిగా హాజరైన మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే ఎం.రాజశేఖర్ రెడ్డి



**హైదరాబాద్, అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి) :** నవరాత్రుల సందర్భంగా తెలంగాణ బీహార్ సహయోగ్ సమితి ఆధ్వర్యంలో 41వ దుర్గామాత పూజను మల్కాజ్‌గిరి లోని ఇందిరా నెహ్రూ నగర్‌లో బినయ్ కుమార్ యాదవ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. నవరాత్రి సందర్భంగా కమిటీ వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తోంది. బుధవారం అష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని మల్కాజిగిరి ఎమ్మెల్యే ఎం.రాజశేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి హిమాన్షు తివారీ, గౌతమ్ నగర్ కార్పొరేటర్ రాముయాదవ్, వినాయక్ నగర్ కార్పొరేటర్ రాజలక్ష్మి, మల్కాజిగిరి కార్పొరేటర్ శర్వణ్ కుమార్, నంది కాటి శ్రీధర్ బాబు, బీజేపీ నేత వెంకట్, మహేశ్, ప్రజాసంఘం అధ్యక్షుడు పీపుల్ వెంకట్, ధనంజయ్ సింగ్, శ్యామ్ మోహన్ యాదవ్, సచిన్ సింగ్, వీరేంద్ర సింగ్, హరి సింగ్ పెద్ద సంఖ్యలో ప్రజలు పూజలో పాల్గొనగా, అతిథులకు ప్రధాన కార్యదర్శి సాగర్ భగత్, ప్రోగ్రాం ఇంచార్జి మనోజ్ యాదవ్, హరీస్ యాదవ్, అనిల్ ఠాకూర్, పంకజ్ యాదవ్, హరీస్ యాదవ్, ఆనంద్ గుప్తా, మిశ్రాతమ్ బికాస్, ఉత్కృష్టం బికాస్, ఉత్కృష్టం బికాస్, ఉత్కృష్టం బికాస్, ల్యావ్, పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. రామ్ యాదవ్, శివ కుమార్, వినోద్ గుప్తా, అడ్డగుట మనోజ్ యాదవ్, జైంట్ యాదవ్, సుశీల్ కుమార్, సుశీల్, ఓజా జీ, ప్రతి ఒక్కరూ మాతృ దేవతను ఆరాధించేలా చేశారు. బీహార్ మహిళా అసోసియేషన్ ద్వారా బాలబాలికల కోసం వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించి సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్‌గా నిలిచారు.

## నగరంలో పి.ఎన్.రావు నూతన స్టోర్‌ను ప్రారంభించిన ఎంపీ కె.లక్ష్మణ్



**హైదరాబాద్, అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి) :** నాణ్యమైన టైలరింగ్, రెడీ–టు–వేర్ 100 ఏళ్ల చరిత్రగల పి.ఎన్.రావు ఉత్పత్తులను కస్టమర్లకు దగ్గరగా తీసుకురావడమే లక్ష్యంగా నగరంలోని కూకట్‌పల్లిలో తన మొదటి ఫ్రాంచైజీ స్టోర్‌ను రాజ్యసభ ఎంపీ కె.లక్ష్మణ్ చేతుల మీదుగా ప్రారంభించినట్లు పి.ఎన్.రావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ స్టోర్ ప్రారంభం ఫ్రాంచైజింగ్ ద్వారా వ్యూహాత్మక విస్తరణలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంద న్నారు. దాదాపు ఒక సంవత్సరం క్రితం ఫ్రాంచైజ్ మార్గం ద్వారా కంపెనీ అభివృద్ధి చెందాలనే తన ప్రణాళికలను పంచుకున్నారు. ఈ కొత్త స్టోర్ ఆ దార్శనికతను ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు.

## శిల్పారామములో ఘనంగా బతుకమ్మ దసరా సంబరాలు





**శేరిలింగంపల్లి, అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి) :** మాదాపూర్ శిల్పారామ ములో నవ రాత్రి, బతుకమ్మ & దసరా సెలెబ్రేషన్స్ అండ్ సారీస్ అఫ్ ఇండియా మేళను నిర్వహిస్తున్నారు. శిల్పారామం మహిళా సిబ్బంది బతుకమ్మను పేర్చి సద్దుల బతుకమ్మను నిర్వహించుకున్నారు. శిల్పారామం, సౌత్ సెంట్రల్ జోన్ కల్చరల్ సెంటర్ నాగపూర్ వారి సంయుక్త నిర్వహణలో లోక్ కళా యాత్ర జానపద నృత్యోత్సవం ఎంతగానో అలరించింది. తెలంగాణ కోలాటం, మధ్య ప్రదేశ్ జానపద నృత్యం గుదుంబాజా, చత్తీస్గర్ద్ జానపద నృత్యం కామరా నృత్యం, చత్తీస్గర్ద్ గెడి నృత్యం, మహారాష్ట్ర సొంగి ముఖవాటే మాస్క్ డాన్స్ నృత్య లు ఎంతగానో అలరించాయి. శ్రీమతి అపర్ణ ధూళిపాళ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో జయము జయము, కులుకాగా నడవరో, జయ జయ దుర్గే, అలరులు కురియగా, మహేశ్వరి మహాకాళి అంశాలను ఆరుషి, యామిని, సురభిలు ప్రదర్శించి మెప్పించారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన పిఎసి చైర్మన్ గాంధీ



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గ సమస్త ప్రజలకు, కార్పొరేటర్లకు, ప్రజాప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు, పాత్రికేయ మిత్రులకు, శ్రేయభిలాషులకు, అభిమానులకు, ఆత్మీయులకు దసరా పర్వదిన శుభాకాంక్షలు తెలియచేసిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజానీకానికి దసరా పర్వదిన శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని, చెడుపై గెలిచే విజయానికి ప్రతీకగా దసరా పర్వదినం జరుపుకుంటారని, ,ప్రజలందరు సుఖ సంతోషాలతో ఆనందంగా దసరా పండుగను ఘనంగా జరుపుకోవాలని, అదేవిధంగా పండుగను భక్తి శ్రద్దలతో జరుపుకోవాలని, చాలా పవిత్రమైన పండుగ అని, అందరికి విజయం కలగాలని కోరుకుంటున్నానని, పండుగను చక్కటి వాతావరణంలో కుటంబ సభ్యుల మధ్య ఆనందాయకంగా ,సంతోషకరంగా జరుపుకోవాలని పిఎసి చైర్మన్ గాంధీ పిలుపునివ్వడం జరిగినది.

## రైతులకు అభిమానులకు దసరా శుభాకాంక్షలు

–మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్రెడ్డి



**తాండూరు అక్టోబర్ 01 ప్రజాజ్యోతి :** తాండూర్ వ్యవసాయ మార్కెట్ పరిధిలోని రైతులు అభిమానులు స్నేహితులకు మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ళ బాల్ రెడ్డి దసరా శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు జరుపుకునే దసరా పండుగ అందరికీ సంతోషాన్ని ఇవ్వాలని ఆకాంక్షించారు. అలాగే రైతులందరూ కూడా పాడిపంటలతో వర్ధిల్లాలన్నారు. కుల మతాలకు అతీతంగా ప్రశాంతవంతమైన వాతావరణంలో దసరా వేడుకలు జరుపుకోవాలన్నారు.

## పండుగా సందర్భంగా నీటి సమస్య లేకుండా చేసిన మాజీ కౌన్సిలర్ మీర్ తాహిర్ అలీ





**పరిగి, అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి) :** పరిగి మున్సిపల్ పరిధిలోని 14 వార్డులో కాలనీకి సరఫరా చేసే బోరు వైరింగ్ కాలిపోవడంతో 14 వ వార్డు మాజీ కౌన్సిలర్ మీర్ తాహేర్ అలీ బుధవారం మరబత్తు చేయించారు. కాలనీలో నీటి సరఫరా చేసే బోరు చెడిపోవడంతో కాలినివాసులు మాజీ కౌన్సిలర్ మీర్ తాహేర్ అలీకి తెలియజేయడంతో దసరా పండుగ ముందు నీటి సరఫరా ఆగిపోవడంతో తీవ్ర ఇబ్బందులు అవుతుందని తెలిసి తాహేర్ అలీ మున్సిపల్ సిబ్బంది అహ్మద్, రాజు సాయిలుతో కలిసి దగ్గరుండి బోరు మోటర్ కాలిన వైరింగ్ రిపేరు చేయించి బోరు మరల నీటి సరఫరా చేసే విధంగా చేశారు. దసరా పండుగ సమయానికి బోరు మీటర్ బోరు మోటరు మరమ్మత్తు చేయించినందుకు కాలనీవాసులు మీర్ తాహేర్ కి తమ సంతోషం వ్యక్తం చేశారు.

## శ్రీ మణిద్వీప మహాశక్తి పీఠంలో ఉగ్రకాలి మహిషాసుర మర్దినిగా అమ్మవారి దర్శనము



**ఎల్బీనగర్, అక్టోబర్ 01 ప్రజాజ్యోతి ప్రతినిధి :** గాయత్రి నగర్ మీర్పేట్ పరిధిలో ఎస్‌బి బ్యాంక్ సమీపంలో ఉన్న ఆలయంలో ఉగ్రకాళీ మహిషాసుర మర్దినిగా అవతారాలలో భాగంగా నవరాత్రులు ఉదయమే అమ్మవార్లకు అభిషేకము అనంతరము ప్రత్యేక అలంకరణలో భక్తులకు ఉగ్ర కాళీ మహిషాసుర మర్దినిగా అలంకారములో దర్శనమిచ్చారు. వేద పండితుల ద్వారా పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవార్ల దర్శనము చేసుకోవాలి అన్నారు. రేపు రాజరాజేశ్వరి దేవిగా అలంకారముతొ దర్శనమివ్వనున్నారు అని అన్నారు.

## అమ్మవారికి కుంకుమార్చన



**ఎల్బీనగర్, అక్టోబర్ 01 ప్రజాజ్యోతి ప్రతినిధి :** చంపపేట్ డివిజన్లోని మాధవ నగర్ కాలనీలో దేవీ నవరాత్రుల సందర్భంగా తొమ్మిదవ రోజు సంతోష్ పంతులు ఆధ్వర్యంలో కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బి.ఎన్.రెడ్డి మాజీ కార్పొరేటర్ లక్ష్మీప్రసన్న పూజా కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గోపాల్ ముదిరాజ్ అమలా ముదిరాజ్ శ్రీలక్ష్మి హైమావతి చంద్రకళ లలిత సరళ లక్ష్మమ్మ సైదమ్మ ఊరుకొండ రమాదేవి మరియు జై భవాని ఉత్సవ కమిటీ సభ్యులు దీపక్ ముదిరాజ్ గోలు వంశీ వాసు రంజిత్ గుప్తా మనోహర్ అర్జున్ కార్తీక్ ముదిరాజ్ మరియు మహిళా భక్తులు మొదలగువారు పూజా కార్యక్రమం పాల్గొన్నారు.

## అనాధలకు చేయూతనందిస్తున్న అమ్మా నాన్న ఫౌండేషన్

**– విజయదశమి పర్వదిన శుభ సందర్భంగా అనాధలకు కిరాణా సామాగ్రి నూతన వస్త్రాల పంపిణీ చేసిన అమ్మానాన్న ఫౌండేషన్**



**కొడంగల్, అక్టోబర్ 01 ప్రజాజ్యోతి :** తల్లిదండ్రులను శాశ్వతంగా కోల్పోయి అనాధలైన చిన్నారులకు అమ్మ నాన్న సంస్థ చేయూతను అందిస్తోంది. ఇందులో భాగంగా మంగళవారం దసరా పండుగ సంతోషాన్ని పంచేందుకు ఈ అనాధ విద్యార్థులకు అమ్మ నాన్న సంస్థ ప్రతినిధి ప్రవీణ్ కొత్త బట్టలు నిత్యవసర సరుకులు ఉచితంగా అందజేసి దాతృత్వాన్ని చాటుకుంటున్నారు, డిప్యూటీ డిఎంహెచ్ వో రవీందర్ యాదవ్, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మ నాన్న ఫౌండేషన్ చేస్తున్న సేవలను గుర్తు చేశారు, మానవసేవే మాధవసేవ అని ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగి ఉండాలని అన్నారు. అనాధ కుటుంబాల కోసం తమ వంతు చేయూతను అనేక రకాల సహాయం అందిస్తుందని అన్నారు. సంస్థ సేవలు ఎనలేనివి అన్నారు. ప్రస్తుతం అనాధలు కావడంతో చిన్నారులకు సహాయం అందించడం ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. అనాధలైన చిన్నారులకు అండగా నిలవడం హర్షించదగ్గ విషయమన్నారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక సభ్యులు బాకారం చంద్రశేఖర్. గౌరారం గోపాల్. నవీన ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ నరేష్ రాజు. మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్. సనాతన ధర్మ పరిరక్షణ కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ గుప్త. మిఠాయి రాజు. అమ్మ నాన్న ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## విజయదశమి అందరికి విజయాలు చేకూర్చాలి

**జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయుధ,వాహన పూజలు**
**జిల్లా ప్రజలందరికీ విజయ దశమి శుభాకాంక్షలు**
**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్**

జగిత్యాల, అక్టోబర్ 01,ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో ఆర్మడు రిజర్వ్ విభాగంలో ఆయుధ పూజ, వాహన పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ దుర్గా దేవికి ప్రత్యేక పూజలు





నిర్వహించారు.ఈ విజయదశమి పర్వదినోత్సవం అందరికి సుఖ సంతోషాలు కలిగించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు పోలీస్ అధికారులకు సిబ్బందికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ పూజా కార్యక్రమాలలో డిఎస్పీ లు వెంకటరమణ, రఘు చందర్,రాములు, వెంకటరమణ రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు కిరణ్ కుమార్, వేణు,సైదులు,ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, ఆరిఫ్ అలీ ఖాన్, రఫీక్ ఖాన్, శ్రీధర్, ఎస్ఐ లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ని కలిసిన నగూనూర్ గ్రామస్తులు

జగిత్యాల అర్బన్,అక్టోబర్ 1,ప్రజాజ్యోతి
సారంగాపూర్ మండలం నగూనూర్ గ్రామ పరిధిలో గల కుంటలను చెరువులను కాపాడాలని గ్రామ యువకులు మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు.సానుకూలంగా స్పందించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి



గారు అధికారులతో ఫోన్ లో మాట్లాడారు.సారంగాపూర్ మండలం నగూనూర్ గ్రామ పరిధిలో గల నాగులకుంట బొట్లకుంట వేసవిలో నీటి సామర్థ్యం “తగ్గిపోయి వేసంగి పంటలకు గ్రామంలోని బావులు, బోర్లు ఎండిపోయి త్రాగునీటి సమస్య తలెత్తుతున్నది కనుక జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద పై రెండు చెరువుల పూడికతీతతో పాటు, మరమ్మత్తులు ఉ ంటే చేపట్టాలని అధికారులకు సూచించారు.మత్స్య కార్మికులకు అన్యాయం జరగకుండా చూడాలని సూచించారు.రెండు చెరువులు కుంటలు పూర్తి విస్తరణలో నీటి నిలువ ఉండే విధంగా విస్తరణ పెంచాలని అధికారులకు సూచించారు.

## ఎన్ పి డి సి యల్ విడుదల చేసిన ఆగస్టు ఫలితాల్లో జగిత్యాల జిల్లా కు ప్రప్రథమ స్థానం

జగిత్యాల టౌన్, అక్టోబర్ 01, ప్రజాజ్యోతి
తెలంగాణ రాష్ట్రంలోని ఎన్ పి డి సి యల్ పరిధిలోని 16జిల్లాల వారి ఆగస్టు నెల లక్ష్యాలు వాటి పురోగతి పై కంపెనీ ర్యాంక్ లు విడుదల చేసింది ఇందులో జగిత్యాల జిల్లా కంపెనీ లోని 16



జిల్లాలతో పోటీ పడి ప్రథమ స్థానాన్ని సాధించింది అని కంపెనీ సి ఏం డి వరుణ్ రెడ్డి జగిత్యాల జిల్లా యంత్రాంగాన్ని సూపరింటెండింగ్ ఇంజనీర్ సుదర్శనం ని అభినందించారు మునుముందు కూడా జగిత్యాల జిల్లా ముందు వరుసలో ఉంటూ ఆదర్శంగా నిలవాలని సూచించారు.యన్ పి డి సి ఎల్ విడుదల చేసిన ర్యాంకింగ్ లో జగిత్యాల జిల్లా ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోవడం చాలా సంతోషకరమని జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ సుదర్శనం తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ 16జిల్లాలతో పోటీ పడుతూ మొదటి ర్యాంక్ రావడం జిల్లాలోని అన్ని విభాగాల అధికారులు , ఉద్యోగుల సమిష్టి కృషియేనని భవిష్యత్తులో కూడా జగిత్యాల జిల్లా విద్యుత్ ఉద్యోగులు ఇదే విధమైన పనితనం కనబర్చాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ విభాగాల ఉద్యోగులు అందరూ జిల్లా రథసారథి సుదర్శనం గారికి శుభాకాంక్షలు తెలిపారు.

# ఐఎంఏ జగిత్యాల ఆధ్వర్యంలో ప్రపంచం వృద్ధాప్య దినోత్సవం సదస్సు

జగిత్యాల టౌన్, అక్టోబర్ 1,(ప్రజా జ్యోతి)
వయస్సు పైబడిన వారు తమ జీవనాన్ని ఆనందంగా, ఆరోగ్యంగా మార్చుకొని జీవి%శీ%చినప్పుడే తమ వృద్యాప్యంను జయించగలరని ఐఎంఏ జగిత్యాల శాఖ అధ్యక్షులు డాక్టర్ గూడూరు హేమంత్ పేర్కొన్నారు.ఐఎంఏ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో ప్రపంచం వృద్ధాప్య దినోత్సవం పురస్కరించుకుని ప్రపంచ వృద్యాప్య దినోత్సవ కార్యక్రమం సదస్సు నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అక్టోబర్ 1న ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే ప్రపంచ వృద్యాప్య దినోత్సవం మన సమాజంలో వృద్ధుల హక్కుల పరిరక్షణ, శ్రేయస్సుపై దృష్టి సారించేందుకు గుర్తింపబడిన రోజుని, వృద్ధుల అనుభవం సమాజానికి వెలకట్టలేని సంపద అని వారిని వేరుపరచకుండా క్రియాశీల భాగస్వాములుగా చేర్చాల్సిన అవసరం ఉందని కోరారు.
జిల్లా పెన్షనర్ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎల్లా గంగారాజం మాట్లాడుతూ వృద్ధులు భారం కాదని, వారు బలం అన్నారు వారి హక్కులను గౌరవించడం అవసరాలను గుర్తించడం మనందరి సామాజిక బాధ్యత అని




తెలిపారు.వృద్ధాప్యంలో ఎదురవుతున్న ఆరోగ్య సమస్యలు చికిత్స అంశంపై డాక్టర్ భీమనాతి శంకర్ మాట్లాడుతూ మధుమేహం, మూత్రపిండాల వ్యాధి మరియు గుండె సమస్యలు వంటి దీర్ఘకాలిక పరిస్థితులకు వ్యక్తిగతీకరించిన రక్షణ ప్రణాళికను రూపొందించుకొని ప్రతి ఒక్కరూ తమ వైద్యుడిని సంప్రదించాలని కోరారు.ప్రముఖ వైద్యులు డాక్టర్ చక్రధర్ మాట్లాడుతూ వృద్ధాప్యంలో మనం తీసుకోవలసిన ఆహార అలవాట్లు ఆరోగ్యవంతమైన జీవితానికి కావలసిన పోషకాలనుంచి వివరించడం జరిగింది.
ప్రముఖ ఎముకల వైద్యనిపుణులు డాక్టర్ సురేష్ పంబి మాట్లాడుతూ వృదాప్యంలో ఎముకల సంబంధి%శీ%చిన సమస్యలు సర్వసాధారణమని వాటిని ముందు జాగ్రత్తతో నివారించవచ్చని తెలిపారు. సమస్య ముందే గుర్తించి వాటి బారిన పడకుండా జాగ్రత్త పడడం ముఖ్యమని తెలిపారు.ఆర్థికపరమైన అంశాల గురించి ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ శేఖర్ రెడ్డి సలహాలు సూచనలు అందించడం జరిగింది. మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడం అంశంపై నరహరి దాస్ ప్రభూజీ మాట్లాడుతూ కుటుంబం, స్నేహితులు లేదా కమ్యూనిటీ సమూహాలతో సామాజికంగా చురుకుగా ఉండటం మానసిక శ్రేయస్సును కాపాడుతుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఐఎంఏ జగిత్యాల శాఖ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి , కోశాధికారి డాక్టర్ కోటగిరి సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డా. బంగారి స్వామి కి ఇండో-యుకె గ్లోబల్ హెల్త్ కేర్ లీడర్ అవార్డ్.

కరీంనగర్ టౌన్, అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి)
ఎంతో ప్రతిష్టాత్మకమైన ఆసియా టుడే వారి ఇండో-యుకె గ్లోబల్ హెల్త్ కేర్ లీడర్ అవార్డ్ ను లండన్ పార్లమెంట్ లో జరిగిన కార్యక్రమంలో రెనే వైద్య సంస్థల అధినేత ప్రొఫెసర్ డాక్టర్ బంగారి స్వామి మంగళవారం అందుకున్నారు. ప్రతి సంవత్సరం ఈ అవార్డ్ కోసం ఆసియా టుడే సంస్థ వారు ప్రపంచవ్యాప్తంగా వైద్యరంగంలో అత్యున్నత సేవలు అందించిన వారిని ఎంపిక చేసి లండన్ పార్లమెంట్ లో ఈ అవార్డును ప్రధానం చేస్తారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ డాక్టర్ బంగారి స్వామి మాట్లాడుతూ ఈ అవార్డ్ తో తన బాధ్యత పెరిగిందని వైద్యం అంటే కేవలం ఒక వృత్తి మాత్రమే కాదని ఒక సామాజిక బాధ్యత అని అన్నారు. తనకు అవార్డ్ సాధించడం వెనుక తన సహచరి డా.బంగారి రజనీ ప్రియదర్శిని సహకారం కుటుంబ ప్రోత్సాహం హాస్పిటల్ సిబ్బంది కృషి ఎంతో ఉందని పేర్కొన్నారు. రెనే వచ్చే అక్టోబర్ నెలలో ఉత్తర తెలంగాణా లో మొట్టమొదటిసారిగా రోబోటిక్ ద్వారా కీలు మార్పిడి శస్త్రచికిత్సను పరిచయం



హాస్పిటల్ వారు సేవా కార్యక్రమాలలో భాగంగా ప్రతి సంవత్సరం తన తల్లి కీర్తి శేషులు బంగారి లక్ష్మీ స్మారకార్థం పది మందికి పూర్తి ఉచితంగా కీలు మార్పిడి ఆపరేషన్లు నిర్వహిస్తామని అన్నారు. చేస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో వైద్య రంగంలో వచ్చే ప్రతి అత్యాధునిక విప్లవాత్మక మార్పును రెనే హాస్పిటల్ లో తీసుకురావడంలో తాము ఎప్పుడు ముందుంటామని అన్నారు.

## నవ్య బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినికి మెడిసిన్ సీటు.

జగిత్యాల టౌన్, అక్టోబర్01, ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణంలోని నటరాజ్ ఎక్స్ రోడ్ లో గల నవ్య బాలికల జూనియర్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన సరిగల్ల శ్రియ అనే విద్యార్థిని నీట్ లో 398 మార్కులు



సాధించిందని, బుధవారం రోజు విడుదల చేసిన నీట్ సీట్ల కేటాయింపులో సరిగల్ల శ్రియకు నోవా మెడికల్ కాలేజ్, హయత్ నగర్, రంగారెడ్డి జిల్లాలో కన్వీనర్ కోటాలో ఉచిత ఎంబీబీఎస్ సీటు లభించిందని కరస్పాండెంట్ శ్రీపాద నరేష్ తెలిపారు. కళాశాల స్థాపించిన అతి తక్కువ కాలంలో ఇంజనీరింగ్ విభాగంలో జేఎన్టీయూ క్యాంపస్ సీట్లు అలాగే మెడికల్ సీటు సాధించిన ఏకైక బాలికల జూనియర్ కళాశాల అని ఇందుకు సహకరిస్తున్న జగిత్యాల జిల్లా ప్రజలకు, అధ్యాపకులకు విద్యార్థినులకు, ప్రిన్సిపాల్ గాలిపెల్లి ఈశ్వర్ కుమార్ తో కలిసి అభినందనలు తెలియజేశారు.

# రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.హరిత**

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ -01 (ప్రజా జ్యోతి )
స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ఎం.హరిత కోరారు.
మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ బుధవారం సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా పలువురు రాజకీయ పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన సందేహాలకు అధికారులు సమాధానం ఇచ్చారు. కలెక్టర్, ఎన్నికల అధికారి మాట్లాడారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని నిక్కచ్చిగా, పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ర్యాలీలు, సభలు, ప్రచారాలు నిబంధనల ప్రకారం, ఎన్నికల ప్రవర్తనా నియమావళికి లోబడి నిర్వహించుకోవాలని కోరారు. మన జిల్లాలో రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు, రెండు, మూడో విడతలో గ్రామ పంచాయితీ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో హెల్ప్ లైన్, ఫిర్యాదుల కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు.



సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, జడ్పీ డిప్యూటీ సీఈఓ గీత, డీపీఓ షర్ఫుద్దీన్, ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు,
తదితరులు పాల్గొన్నారు.

## విజయదశమి అందరికి విజయాలు చేకూర్చాలి:జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

**జిల్లా ప్రజలకు,పోలీస్ అధికారులకు,సిబ్బందికి విజయదశమి శుభాకాంక్షలు**

రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి)
జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయుధ,వాహన పూజలు నర్వహించారు విజయదశమి పండుగ ప్రజలకు అన్ని రంగాలలో



విజయం చేకూర్చాలని ఎస్పీ ఆకాంక్షించారు.ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయంలోని ఆర్మడు రిజర్వ్ విభాగంలో ఆయుధ పూజ, వాహన పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు దుర్గా దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.విజయదశమి పర్వదినోత్సవం అందరికి సుఖ సంతోషాలు కలిగించాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా జిల్లా ప్రజలకు మరియు పోలీస్ అధికారులకు సిబ్బందికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈపూజా కార్యక్రమాలలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్.ఐ లుమధుకర్, యాదగిరి, సి.ఐ లు కృష్ణ,నాగేశ్వరావు,మధుకర్, శ్రీనివాస్, ఆర్.ఎస్.ఐ లు, ఎస్.ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో హ ఫిర్యాదుల కేంద్రం ఏర్పాటు

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ -01 (ప్రజా జ్యోతి )

స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో హెల్ప్ లైన్ ఫిర్యాదుల కేంద్రం బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ప్రారంభించారు. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో హెల్ప్ లైన్/ ఫిర్యాదుల కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. సర్పంచ్, వార్డ్ సభ్యులు, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులకు



సలహాలు, సూచనలు అందిస్తారని, ఎన్నికల విషయమై ఫిర్యాదులు స్వీకరిస్తారని పేర్కొన్నారు.
కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈఓ గీత, తదితరులు పాల్గొన్నారు.ఖ

## ముత్యాల లక్ష్మీ నరసింహా రెడ్డి సన్మానం

ముస్తాబాద్ అక్టోబర్ 1 ( ప్రజా జ్యోతి )
డాక్టరెట్ వచ్చిన తర్వాత తొలిసారి ముస్తాబాద్ పట్టణానికి విచ్చేసిన ముత్యాల లక్ష్మినర్సింహ



రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ముత్యాల నర్సింహా రెడ్డి ని, ముస్తాబాద్ మాజీ జెడ్పిటిసి మట్ట వెంకటేశ్వర్ రెడ్డి నరసింహారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది.

## ఆరోగ్య మహిళా శిబిరాలపై ఆకస్మిక తనిఖీలు – జిల్లా వైద్యాధికారి

తంగళ్ళపల్లి అక్టోబర్ 1: (ప్రజా జ్యోతి)
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్. రజిత ఆధ్వర్యంలో స్వస్తునారి స్వశక్త్ పరివార్ అభియాన్ లో భాగంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరుగుతున్న ఆరోగ్య మహిళా శిబిరాల పై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా తంగళ్ళపల్లి మండలంలోని నేరెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు తంగళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలను సందర్శించారు. ప్రత్యేక వైద్య నిపుణులచే మహిళలకు అందిస్తున్న వైద్య సేవలు, ఆరోగ్య పరీక్షల రికార్డులు పరిశీలించారు. రక్తపోటు, రొమ్ము క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల పరీక్షల రికార్డులు పరిశీలించారు. 0-5 సంవత్సరాల పిల్లల టీకాలు మరియు వ్యాధి నిరోధక వ్యాక్సినేషన్ రికార్డులను తనిఖీ చేశారు. గ్రామాల్లో ఇంటింటి సర్వే ద్వారా గర్భిణీ స్త్రీలను గుర్తించి, వారికి పౌష్టికాహారం ప్రాముఖ్యత, టి.డి. టీకాలు, రిజిస్ట్రేషన్లపై అవగాహన కల్పించాల్సిందిగా సూచనలు ఇచ్చారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరగాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.
ప్రతి అర్హురాలైన మహిళా, గర్భిణీ స్త్రీ ఆరోగ్య శిబిరాలలో తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో నేరెళ్ల ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ చంద్రిక రెడ్డి, తంగళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య డాక్టర్ ఆఫీసాతో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## దుర్గామాత ఆలయంలో కుంకుమ పూజలు

తంగళ్ళపల్లి అక్టోబర్ 1(ప్రజా జ్యోతి)

తంగళ్ళపల్లి మండలం కస్బే కట్కూర్ గ్రామంలో దుర్గామాత ఆలయంలో కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కుంకుమ పూజలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ మండపం ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, మండల ప్రజలు, రైతులు అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, పంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకుంటున్నామన్నారు. ఈ అన్నదాన కార్యక్రమం లో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నియోజకవర్గ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు

సత్తుపల్లి అక్టోబర్01(ప్రజా జ్యోతి): విజయదశమి పర్వదిన సందర్భంగా,ప్రతి కుటుంబంలో విజయాలు చేకూరాలని, దుర్గామాత దీవెనలు ప్రతి ఒక్కరి లో విరివిగా ఉండి, అభివృద్ధిలోనూ ముందుండాలని, దేవీ నవరాత్రులు పూజలు ఫలించి,



నియోజకవర్గంలోని ప్రజలందరూ అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో విరజిల్లాలని, త్రిశక్తి దేవుని పూజిస్తే పరాజయం ఉండదని, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విజయాలకు నాంది విజయదశమి అని, బుధవారం ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో దసరా పండగ జరుపుకోవాలని,మనసారా కోరుకున్నారు. బంధువులు, రక్తసంబంధీకులు లతో ఇల్లు కళకళలాడుతూ, సుఖసంతోషాలతో వర్ధిల్లుతూ,పండగ జరుపుకోవాలని,ప్రతి ఒక్కరికి పేరుపేరునా దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

## పలు కార్యక్రమాలకి విచ్చేయుచున్న తుమ్మల పర్యటన విజయవంతం చేయండి :వైస్ ఎంపీపీ దాసరి

సత్తుపల్లి అక్టోబర్01(ప్రజా జ్యోతి)



మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల అభివృద్ధి ప్రదాత, గంగారం గ్రామస్తుల ఆరాధ్య దైవం, మాజీ వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) వారి తనయుడు దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) ఇటీవల గ్రామస్తులకు సహాయ, సహకారాలు అందించే ఉద్దేశం తోటి గ్రామంలో మంచినీటి కోసం ఏర్పాటు చేసిన బోర్లు, చాకలి ఐలమ్మ భవనం,చర్చి ,కామాక్షి టెంపుల్ దగ్గర బిల్డింగ్, దుర్గమ్మ గుడి దగ్గర ఆర్చ్, యాదవ కమ్యూనిటీ హాల్, జలగం నగర్ 1 లో చెరువు దగ్గర కళ్యాణమండపం, పలు కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు బుధవారం ఈ కార్యక్రమం ఉదయం 09:00 గంటలకు ఏర్పాటు చేయుచున్నారు. కాబట్టి వీటిని ప్రారంభించేందుకు, శంకుస్థాపనలు చేసేందుకు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ విచ్చేయుచున్నారు.కనుక గంగారం గ్రామ ప్రజలు, పరిసర ప్రాంత ప్రజలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్న పంచాయతీ కార్యదర్శులు

కారేపల్లి, సెప్టెంబర్ 1, ప్రజా జ్యోతి: సింగరేణి మండల ప్రజా పరిషత్ కార్యాల ప్రాంగణంలో బతుకమ్మ సంబరాల్లో భాగంగా చివరి రోజైన మంగళవారం రాత్రి సద్దుల బతుకమ్మ



ఉత్సవాలను మండల పరిధిలోని గ్రామపంచాయతీ కార్యదర్శులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఉత్సాహంగా రంగురంగుల, రకరకాల పూలతో బతుకమ్మను పేర్చి మధ్యలో గౌరమ్మను ఉంచి గౌరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆటపాటలతో ఉత్సాహంగా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గంగలో బతుకమ్మను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో సూపరిడెంట్ ఎం రమేష్, ఎంపీ ఓ ఎం. రవీంద్ర ప్రసాద్, కార్యాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుకు కారణాలు ఏంటి?



- గుండెపై సిగరెట్, ధూమపానం ప్రభావం ?
- కొవ్వు యొక్క మూలాలు ఏమిటి?
- మంచి కొలెస్ట్రాల్, చెడు కొలెస్ట్రాల్ అని ఏదైనా ఉందా?
- మీ జీవనశైలిలో మార్పుతో గుండెపోటుకు చెక్!?
- క్రమం తప్పక వ్యాయామం చేస్తే గుండె పదిలం

**గుండె మన శరీరంలో అత్యంత కష్టపడి పనిచేసే కండరాల్లో ఒకటి. శరీరంలో గుండె అనే అవయవం ఛాతీ, ఊపిరితిత్తుల మధ్య ఉంటుంది. ప్రతి నిమిషానికి 4-5 లీటర్ల రక్తాన్ని గుండె మొత్తం శరీరానికి సరఫరా చేస్తుంది. ఇది ఆక్సిజన్, పోషకాలని రక్తం ద్వారా శరీరంలోని అన్ని భాగాలకి పంపుతుంది. శరీరం నుంచి కార్బన్ డయాక్సైడ్, ఇతర వ్యర్థ పదార్థాలను తొలగించే పని చేస్తున్నందునే మనిషి ఆరోగ్యంగా జీవించగలుగుతున్నాడు.**



డాక్టర్ సయ్యద్ జియా హుస్సేన్ డీమ్ కార్డిలజీ

### గుండెపోటు రావడానికి గల కారణాలు?

గుండెకు రక్తాన్ని సరఫరా చేయడానికి మన శరీరంలో కరోనరీ ధమనులు, అనేక రక్తనాళాలు ఉంటాయి. ఈ ధమని గోడల లోపల కొవ్వు నిక్షేపాలు ఏర్పడినప్పుడు ధమని రక్త ప్రవాహానికి ఆటంకం కలుగుతుంది. ఈ విధమైన పక్రియను అథెరోస్క్లరోసిస్ అంటారు. ఇది కరోనరీ ధమనులలో సంభవించినప్పుడు, గుండెకు తగినంత రక్తం లభించదు. ఈ పరిస్థితిని కరోనరీ గుండె వ్యాధి లేదా లేదా గుండె రక్తనాళాల్లో రక్తం అడ్డుకోవడం అంటారు. ఈ విధమైన పక్రియ వల్లే అన్ని రకాల గుండెజబ్బులకు దారి తీస్తుంది. అపోహ గుండె జబ్బు అనేది వృద్ధాప్యంలోనే వచ్చే వ్యాధి.వాస్తవం మానవ జీవితంలో 10 సంవత్సరాల వయస్సులోనే శరీరంలో కొవ్వు నిల్వలు ప్రారంభమవుతాయి. ఇందులో కొన్ని కారకాలు కొవ్వులను శరీరంలో పేరుకునేటట్లు చేయడం వల్లే చిన్న వయస్సులోనే గుండె జబ్బులు వస్తున్నాయి.

### యువకులలో గుండె జబ్బులకు గల ప్రమాద కారకాలు

సవరించలేని ప్రమాద కారకాలు ఈ



విధమైన కారకాలను ఎవరు మార్చలేరు. వయస్సు వయస్సు పెరిగే కొద్దీ గుండె జబ్బులు వచ్చే ప్రమాదం పెరుగుతుంది.లింగం సాధారణంగా ఆడవారితో పోలిస్తే మగవారిలో ఈ గుండెకు సంబంధించిన ప్రమాదాలు ఎక్కువ కుటుంబ చరిత్ర మీ మొదటి తరం బంధువులలో ఎవరికైనా చిన్న వయస్సులో గుండె జబ్బులు వస్తే, మీలో కూడా ఈ గుండె సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నట్లు అర్థం చేసుకోవాలి.

సవరించదగిన ప్రమాద కారకాలు ఈ కారకాలపై ఎవరికి వారు నియంత్రణలను కలిగి ఉంటారు.

అధిక రక్తపోటు ఉన్నవారు,మధుమేహం వ్యాధిగ్రస్తులు ధూమపానం చేసేవారు,అధిక చెడు కొవ్వు వల్ల కలిగే ఊబకాయం అధిక శరీర బరువు శరీరాన్నిఎల్లప్పుడూ ఉత్సహంగా ఉంచుకోకపోవడం ఎక్కువగా ఆల్కహాల్ తీసుకునే వారిలో కూడా అనేక రకాల గుండె జబ్బులు వస్తాయి. ఒక వ్యాధితో బాధపడుతున్న పేషంట్‌లో కంటే అనేక రకమైన వ్యాధులను కల్గి ఉన్న వారిలోనే ఈ తరహా ప్రమాద కారకాలు అనేకం ఉత్పన్నమవుతామయి.గుండెపై కొవ్వు యొక్క ప్రభావాలు కొవ్వు అనేది శరీరంలో చాలా కీలకమైన పనితీరును అందిస్తుంది.శరీరంలో చాలా ఎక్కువగా చెడు కొవ్వు ఉండడం వల్ల అది ధమనులలో పేరుకుపోయి రక్త ప్రసరణకు ఆటంకం కలిగిస్తుంది.దీంతో గుండె పనితీరు కాస్త నెమ్మదించి గుండెపోటు రావడానికి ఈ చెడు కొలెస్ట్రాల్ కారణమవుతుంది.కొవ్వు యొక్క మూలాలు ఏమిటి,కొలెస్ట్రాల్ శరీరంలో 2 ముఖ్యమైన వనరుల ద్వారా లభిస్తుంది.వాటిలో ఆహారం తీసుకోవడం వల్ల, శరీరంలోనే తయారయ్యే కొవ్వు. కొలెస్ట్రాల్‌లో 65% మన శరీరంలో తయారవుతుంది. మిగతా 35% శరీరానికి మనం అందించే ఆహార వనరుల నుంచి లభిస్తుంది.పై రెండు మార్గాల ద్వారానే శరీరంలోని కొలెస్ట్రాల్ రక్తప్రవాహంలోకి చేరుతుంది.మంచి కొలెస్ట్రాల్, చెడు కొలెస్ట్రాల్ అని ఏదైనా ఉందా శరీరంలో ఎల్ డి ఎల్ కొలెస్ట్రాల్ అనేది చెడు కొలెస్ట్రాల్. ఇది ధమనులను మూసుకుపోయే ఫలకం యొక్క ప్రధాన భాగం కాబట్టి ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచే ధోరణిని కలిగి ఉంటుంది. హెచ్డిఎల్ కొలెస్ట్రాల్ అనేది మంచి కొలెస్ట్రాల్.ఇది ధమనుల నుంచి చెడు కొలెస్ట్రాల్‌ను బయటకు తీసుకెళ్లడంలో ప్రముఖ పాత్ర వహిస్తుంది.ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, శరీరానికి తగినంత శారీరక శ్రమను అందించడం ద్వారా కూడా శరీరంలో కొలెస్ట్రాల్ యొక్క స్థాయిని సాధారణంగా ఉంచుకోవచ్చు.సిగరెట్,ధూమపానం గుండెపై ఎలా ప్రభావం చూపుతుంది.అనేక మంది యువకులు గుండెపోటుకు గురవుతున్నారంటే ఇందుకు ప్రధాన కారణం ధూమపానం,సిగరెట్ తాగడం వల్ల రక్తపోటు పెరిగి, శరీరంలో మంచి కొలెస్ట్రాల్ శాతం తగ్గి, చెడు కొలెస్ట్రాల్ పెరుగుతుంది. అంతేకాక ధమనుల్లోని కణాలను ఇవి దెబ్బతీసి, ధమనులలో రక్తం గడ్డకట్టేలా చేయడంతో గుండె జబ్బుల ప్రమాదాలు మరింత పెరుగుతున్నాయి.మధుమేహం డయాబెటిస్ ఉన్న వ్యక్తులకు గుండెపోటు, స్ట్రోక్ వచ్చే ప్రమాదం 2-3 రెట్లు ఏక్కువగా ఉంటుంది.డయాబెటిస్ లేని వ్యక్తి కంటే డయాబెటిస్ ఉన్న వ్యక్తి గుండెపోటుతో చనిపోయే అవకాశం మరింత ఎక్కువ శరీరంలోని రక్తంలో అధికంగా చక్కెరలు ధమనులలో కొలెస్ట్రాల్‌ను నిక్షిప్తం చేసి రక్త ప్రవాహాన్ని దెబ్బతీస్తాయి.అంతేకాక ధమనుల గోడలలో మంటను కలిగించి అవి దెబ్బతినే విధంగా ఇవి ప్రేరేపిస్తాయి.గుండె జబ్బులను నివారించడానికి కొన్ని ముఖ్యమైన నియమాలు ఆరోగ్యకరమ్కైన ఆహారం ఫాస్ట్ ఫుడ్స్, శీతల పానీయాలు వంటి కేలరీలు ఎక్కువగా,తక్కువ పోషకాహారం వంటి వాటిని తగినంత



మోతాదులో తీసుకోవాలి.సంతృప్త కొవ్వు పదార్థాలు,ట్రాన్స్-ఫ్యాట్ అధికంగా ఉన్న ఆహారాన్ని తీసుకోవడం పరిమితం చేయాలి. అలాగే కొవ్వులు అధికంగా లేని, తక్కువ కొవ్వు ఉండే ఉత్పత్తులను తీసుకోవడం ఉత్తమం.ప్రతిరోజూ వివిధ రకాల పండ్లు,కూరగాయలను తింటూ ఉండాలి.ఇందులో కొవ్వు తక్కువగా,విటమిన్లు,ఖనిజాలు,యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. తక్కువ కొవ్వు మాంసాలు ఉన్న ఆహారాలు చికెన్, చేపలు, లీన్ కట్స్ మొదలైనవి తీసుకుంటూ ఉండాలి.ప్రతి రోజు మనం తీసుకునే ఆహారంలో రోజుకు 6 గ్రాముల కంటే తక్కువ ఉప్పును తీసుకోవాలి.వ్యాయామం మీరు ఫిట్‌గా ఉండేలా, మీ కేలరీల తీసుకోవడంతో సరిపోయే శారీరక శ్రమస్థాయిని నిర్వహించాలి.వ్యాయామం స్థూలకాయాన్ని తగ్గించడమే కాక మధుమేహం,రక్తపోటు స్థాయిని నియంత్రించడంలోనూ తన వంతు పాత్ర పోషిస్తుంది.క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల శరీరంలో మంచి కొలెస్ట్రాల్ పెరిగి చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది.దీంతో గుండెకు వచ్చే ప్రమాదాలను సగానికి పైగా తగ్గించుకోవచ్చు ప్రతి రోజు 30-45 నిమిషాలు మితమైన, తీవ్రమైన శారీరక శ్రమను కల్గి ఉండేలా చూసుకోవాలి. వారంలో కనీసం 5 రోజులైనా ఇలా చేయగలగాలి.ధుమపానాన్ని ఇప్పుడే మానుకోండి.ధూమపానం మానేసిన 24 గంటల లోపు గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గడం ప్రారంభమవుతుంది. అంతేకాక ధూమపానం మానేసిన 2 సంవత్సరాలలో ధూమపానం చేయని స్థాయికి ప్రమాదం చేరుకుంటుంది.ధూమపానం మానేయడం వల్ల క్యాన్సర్లు,దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు మరియు ఇతర వాస్కులర్ వ్యాధులను నివారించే దాని కంటే గుండె జబ్బులను నివారించడంలోనే ఎక్కువ ప్రయోజనాలు ఉన్నాయని చెప్పవచ్చు.మీ సంఖ్యలను తెలుసుకోండి.ప్రతి వ్యక్తి శరీరంలోని రక్తపోటు సాధారణ స్థాయి వివరాలు అలాగే రక్తంలో చక్కెర స్థాయి నిల్వలు, రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తెలుసుకోవడంతో వాటిని నియంత్రణలో ఉంచుకోవాలి.సాధారణ కొలెస్ట్రాల్ స్థాయిలు ఎల్ డి ఎల్ కొలెస్ట్రాల్ %-% 100 ఎంజి,డీఐ కంటే తక్కువ గుండె జబ్బు ఉన్న రోగులకు 70 ఎంజి డి ఐ కంటే తక్కువ) ఉండాలి.మొత్తం కొలెస్ట్రాల్ 200 ఎం జి,డి ఐ కంటే తక్కువగా ఉండాలి. హెచ్డీల్ కొలెస్ట్రాల్ 40 ఎం జి,డీఐ కంటే ఎక్కువగా ఉండాలి.పెద్దలందరూ తప్పనిసరిగా తమ కొలెస్ట్రాల్ స్థాయిలను పరీక్షించుకోవాలి,సాధారణ స్థాయి ఉన్నవారు ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి తిరిగి పరీక్షలు చేయించుకుంటూ ఉండాలి.వ్యాధి లక్షణాలు అసాధారణంగా ఉంటే,జీవనశైలి మార్పు,అవసరమైన మందులతో వాటి స్థాయిలను అదుపులో ఉంచుకునే విధంగా పనిచేయాలి.సాధారణ రక్తపోటు సరైన స్థాయిలు 120,80 ఎం ఎం హెచ్ జి ఉంటుంది.పెద్దలు తమ రక్తపోటును 2 సంవత్సరాలలో కనీసం ఒకసారైనా పరీక్షలు చేయించుకుంటూ ఉండాలి. వ్యాధి లక్షనాలు లేనప్పటికీ, సాధారణంగా అధిక బీపీ యొక్క లక్షణాలు లేని విధంగా చూసుకోవాలి.పైన ఉన్న స్దాయిలు ఎక్కువగా ఉంటే మీ జీవనశైలిని మార్చుకోండి. అలాగే ఆహారం,బరువు,వ్యాయామం,ఉప్పు తీసుకోవడం వంటి వాటిపై నియంత్రణను కలిగి ఉండాలి.డాక్టర్లు సూచించిన మందులకు కట్టుబడి ఉండాలి.రక్తపోటు మీలో సాధారణమైన స్దాయిలో ఉన్నప్పటికీ డాక్టర్‌ని సంప్రదించకుండా మీ మందులను ఆపవద్దు.సాధారణ రక్తంలో చక్కెర స్థాయిలు ఉపవాసం చేసేటప్పుడు 100 ఎంజి,డీఐ భోజనం తిన్న 2 గంటల తరువాత 140 ఎంజి,డీఐ ఉండాలి.మధుమేహం యొక్క ప్రారంభ లక్షణాలు లేనప్పటికీ పెద్దలందరూ క్రమం తప్పకుండా వారి రక్తంలో షుగర్ లెవల్స్‌ను తెలుసుకునే పరీక్షలు చేయించుకుంటూ ఉండాలి. మధమేహ లక్షణాలు ఎక్కువగా ఉన్నట్లయితే మీ జీవనశైలిని మార్చుకోవాలి. అంతేకాక బరువు, వ్యాయామం క్రమం తప్పక చేస్తూ ఉండాలి.ఈ సాధారణ నియమాలను అనుసరించడం ద్వారా మరియు సవరించదగిన ప్రమాద కారకాలను అదుపులో ఉంచుకోవడం వల్ల మీరు చిన్న వయస్సులోనే గుండె జబ్బుల బారిన పడకుండా చాలా వరకు నిరోధించుకోవచ్చు.పై నియమాలు తప్పక పాటించి, ఆరోగ్యకరమైన, సంతోషకరమైన జీవితాన్ని గడపవచ్చునని అన్నారు.





## విజయదశమి శుభాకాంక్షలు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

### మహా అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే మట్టా

కల్లూరు అక్టోబర్ 01 ప్రజా జ్యోతి: ఖమ్మం జిల్లా కల్లూరు పట్టణంలో ఆర్య వైశ్యుల ఆధ్వర్యంలో మరియు పుల్లయ్య బంజర రోడ్డులో గల శ్రీ దుర్గ దేవి శరన్ననవరాత్రుల పూజా కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి



తుమ్మల నాగేశ్వరరావు సత్తుపల్లి శాసన సభ్యులు మట్టా రాగమయి దయానంద్ భక్తులతో కలిసి పాల్గొన్నారు. శ్రీ దుర్గా దేవి మండప కమిటీ సభ్యులు ఘనస్వాగతం పలికారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఎమ్మెల్యే మట్టా రాగమయిని పట్టు వస్త్రాలతో సన్మానించారు. దసరా నవరాత్రుల సందర్భంగా శ్రీ దుర్గా దేవి రోజుకో అలంకరణలో భాగంగా భక్తులకు దేవి మహిషాసురమర్ధిని అవతారంలో భక్తులకు దర్శనంతో పాటు ఘనంగా పూజలు నిర్వహించారు. రాక్షసుని మీదకు దండెత్తి విజయం సాధించిన అమ్మవారు ఆశీస్సులు భక్తులు, ప్రజలపై ఎల్లప్పుడూ ఉంటాయని మంత్రి తుమ్మల నాగేశ్వరావు భక్తులకు ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో దేవి ఉపాసకులకు ఏర్పాటు చేసిన మహా అన్నప్రసాద కార్యక్రమం లో రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు. దేవి మహాఅన్న ప్రసాద కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చందగ్రావు చిత్తలూరి నరేష్, పసుమర్తి రాంబాబు, కల్లూరు పట్టణ కాంగ్రెస్ నాయకులు లక్కినేని కృష్ణ ఏనుగు సత్యంబాబు, హనీమిరెడ్డి, పోట్రు సత్యం బాబు, పెద్ద బోయిన శ్రీనివాసరావు, రాజబోయిన శ్రీనివాసరావు, పొన్నూరు వెంకటేశ్వర్లు, తోట సుబ్బారావు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికపై సీఎం రేవంత్ కసరత్తు



మొదటిపేజీ తరువాయి..

ఆదేశించారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు కాంగ్రెస్ అభ్యర్థి ఎంపికపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. దీనిపై నివేదిక ఇవ్వాలని ముగ్గురు మంత్రులకు ఆయన సూచించారు. తాజా రాజకీయ పరిస్థితులను వివరిస్తూ.. నివేదికలో అభ్యర్థుల పేర్లు, వివరాలు ఉండాలని పేర్కొన్నారు. గెలుపు గుర్రాన్ని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నిలబెట్టాలన్న కోణంలోనే నివేదిక ఉండాలని సీఎం పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికశాతం స్థానాలను కైవసం చేసుకోవాలని స్పష్టం చేశారు. ఈ అంశంలో ఇన్‌ఛార్జ్ మంత్రులతోపాటు ఎంపీల భాగస్వామ్యంతో వెళ్లాలని సూచించారు. సీఎం రేవంత్‌రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కూడా సమావేశమై ఈ అంశంపై చర్చించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్, తుమ్మల నాగేశ్వర రావు జిల్లా ఇన్‌ఛార్జిలుగా ఉన్నారు. టికెట్ ఆశిస్తున్న అభ్యర్థుల జాబితాను సిద్ధం చేయాలని జిల్లా ఇన్‌ఛార్జిలకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అలానే గెలుపు కోసం అనుసరించే ప్రణాళికలను కూడా సిద్ధం చేయాలని సూచించారు. ఇక్కడ బీసీ అభ్యర్థిని రంగంలోకి దించుతారా? లేదా ఓసీకి అవకాశం ఇస్తారా? అన్నది ఇంకా క్లారిటీ లేదు. బీసీ కోటాలో అంజాన్ కుమార్ యాదవ్, నవీన్ యాదవ్, బొంతు రామ్మోహన్ రేసులో ఉన్నారు. రెడ్డి కోటలో సీఎస్ రెడ్డి, రంజిత్ రెడ్డిలు ఉన్నారు.










# ఆర్ఎస్ఎస్ ఒక సంస్థ కాదు..

మొదటిపేజీ తరువాయి..

పాటు పడే శక్తి అని అభివర్ణించారు. నేను అనే అహాన్ని వీడి.. మనం అనే సామూహిక భావన వైపు నడిపించే ప్రయాణమే ఆర్ఎస్ఎస్ అని వివరించారు. ఆర్ఎస్ఎస్‌కు అనేక అనుబంధ సంస్థలు ఉన్నా.. వాటి అంతిమ లక్ష్యం ఒక్కటేనని.. జాతీయతే అగ్రస్థానమని స్పష్టం చేశారు. అంతేకాకుండా ఈ అనుబంధ సంస్థల మధ్య వైరుధ్యాలు ఉండవని పేర్కొన్నారు. సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ హెడ్గేవార్ దేశ నిర్మాణంతోపాటు స్వాతంత్య్ర పోరాటం కోసం ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా మోదీ గుర్తు చేశారు. ఇక స్వాతంత్య్రం అనంతరం ఆర్ఎస్ఎస్‌పై అనేక దాడులు జరిగాయని.. వాటన్నింటినీ తట్టుకుని నిలబడిందని ప్రధాని మోదీ తెలిపారు. శతాబ్ది ఉత్సవాలు జరుపుకొంటున్న ఆర్ఎస్ఎస్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పేదల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు ఆర్ఎస్ఎస్ కృషి చేస్తోందన్నారు. అసత్యంపై సత్యం, అన్యాయంపై న్యాయం, అధర్మంపై ధర్మం గెలుస్తుందన్నారు. 'నది తన ప్రవాహంతో అనేక భూముల్లో పచ్చదనం పెంచుతుంది. నదీ ప్రవాహంలా ఆర్ఎస్ఎస్ కూడా ప్రజలకు సేవ చేస్తోంది. విద్య, వైద్యం, రైతులకు అనేకవిధాలుగా సంఘ్ సేవలు అందిస్తోంది. మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తోంది. ఆర్ఎస్ఎస్ చేసే ప్రతి పనిలో నేషన్ ఫస్ట్ అనేది కన్పిస్తోంది. గతంలో సంస్థ స్ఫూర్తిని అణచివేసేందుకు తప్పుడు కేసులు బనాయించడం, నిషేధించడం వంటి అనేక ప్రయత్నాలు జరిగాయి. అయినా ఆర్ఎస్ఎస్ అన్నింటినీ తట్టుకొని నిలబడింది' అని మోదీ పేర్కొన్నారు. అనేక సవాళ్లు ఎదుర్కొన్నప్పటికీ ఈ సంస్థ నేటికీ బలంగా నిలబడిందన్నారు. అవిశ్రాంతంగా దేశానికి, సమాజానికి సేవ చేస్తోందన్నారు. వారి ప్రయత్నాలు దేశంపై ఉన్న భక్తి, త్యాగం, నిబద్ధతకు నిదర్శనమన్నారు. తాజాగా విడుదల చేసిన రూ.100 నాణెంపై ఓవైపు జాతీయచిహ్నం.. మరోవైపు భారతమాత చిత్రం ఉంటుందన్నారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో మన కరెన్సీపై భరతమాత ఉండటం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. మరోవైపు ఈ ఏడాది స్వాతంత్య్ర దినోత్సవం సందర్భందా ప్రధాని మోదీ ప్రసంగిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. భారతీయులను చొరబాటుదారుల నుంచి రక్షించేందుకే డెమొగ్రఫిక్ మిషన్ చేపట్టనున్నట్లు ఆయన ప్రకటించిన సంగతి తెలిసిందే. అదీకాక వచ్చే ఏడాది బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో వరుసగా మరోసారి పాలనా పగ్గాలు చేపట్టాలని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అడుగులు వేస్తున్నారు. ఆ క్రమంలో ముస్లింలు అధికంగా ఉన్న బంగ్లాదేశ్ నుంచి ఓట్ల కోసం పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ చీఫ్ మమతా బెనర్జీ చొరబాటుదారులను ప్రోత్సహిస్తున్నారని ప్రధాని మోదీ గతంలో విమర్శించిన విషయం విదితమే.



# కాలేజీల బంద్‌కు యాజమాన్యాల పిలుపు

మొదటిపేజీ తరువాయి..

కాలేజీ యాజమాన్యాలు అధికారిక ప్రకటన విడుదల చేయాల్సి ఉంది. ఇటీవల రీయింబ ర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ.. సెప్టెంబర్ 15 నుంచి నిరవధిక బంద్‌కు కాలేజీల యాజమా న్యాలు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. బంద్ విద్యార్థుల చదువుపై ప్రభావం చూపుతుందని ప్రభుత్వం కాలేజీల యాజమాన్యాలతో చర్చలు జరిపింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగిన చర్చలలో కాలేజీల యాజమాన్యాలు వెనక్కి తగ్గాయి. ప్రభుత్వంతో చర్చల అనంతరం దసరా వరకు పెండింగ్‌లో ఉన్నమొత్తం బకాయిల్లో రూ.600 కోట్లను విడుదల చేస్తామని డిప్యూటీ సీఎం చెప్పారు. అయితే డిప్యూటీ సీఎం ప్రకటన చేసి రెండు వారాలు గడుస్తున్నా.. ప్రభుత్వం ఇంకా బిల్లులను విడుదల చేయలేదు. పెండింగ్ బకాయిలు ప్రస్తుతం ఇచ్చే పరిస్థితి లేదని ప్రభుత్వం కాలేజీల యాజమాన్యాలకు స్పష్టం చేసినట్టు సమాచారం. దాంతో భవిష్యత్ కార్యాచరణకు ప్రైవేట్ ఇంజనీరింగ్, వృత్తి విద్యా కాలేజీలు సిద్ధం అవుతున్నాయి. ఇందులో భాగంగా ఫెడరేషన్ అఫ్ అసోసియేషన్స్ అఫ్ తెలంగాణ హైయ్యర్ ఎడ్యుకేషన్స్ ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకు అత్యవసర మీటింగ్ జరిగింది. కాలేజీలు బంద్ చేయాలనే మెజారిటీ సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేశారంట. దసరా తర్వాత విద్యా సంస్థలు తెరవొద్దనే ఆలోచనలో యాజమాన్యాలు ఉన్నాయని తెలుస్తోంది. యాజమాన్య సంఘాలు తమ నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటించనున్న తెలుస్తోంది.



# 3న అలయ్ బలయ్

మొదటిపేజీ తరువాయి..

నిర్వహిస్తున్నామన్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. రాష్ట్ర ఉద్యమకారులకు, ప్రముఖులకు సన్మానం చేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని చెప్పారు.




# కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు తీపివార్త

మొదటిపేజీ తరువాయి..

పరిహారంగా ఉద్యోగులు, పెన్షనర్లకు ఈ కరవు భత్యాన్ని అందజేస్తారు. 3శాతం పెంపు నిర్ణయంతో 55 శాతంగా ఉన్న డీఏ 58 శాతానికి చేరనుంది. 49 లక్షలమంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 69 లక్షల మంది పింఛనుదారులు లబ్ది పొందనున్నారు. ఇదిలాఉంటే.. దసరా, దీపావళి సందర్భంగా రైల్వే ఉద్యోగులకు బోనస్ చెల్లించేందుకు కేంద్ర క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సంగతి తెలిసిందే. 78 రోజుల వేతనాన్ని 'ఉత్పాదకతతో ముడిపడిన బోనస్' (ఖఒః) రూపంలో చెల్లించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో మొత్తం 10.91 లక్షల మంది ఉద్యోగులకు ప్రయోజనం చేకూరనుంది. ఈ డీఏ పెంపుతో పాటు క్యాబినెట్ మరికొన్ని నిర్ణయాలు తీసుకుంది. రూ.5,863 కోట్లతో 57 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది.

# పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో హింస

## పోలీస్ కాల్పుల్లో పదిమంది దుర్మరణం

న్యూఢిల్లీ,అక్టోబర్1(ప్రజాజ్యోతి): పాక్ ఆక్రమిత కశ్మీర్ లో జరుగుతోన్న నిరసనలు హింసాత్మకంగా మారాయి. పాక్ బలగాలు జరిపిన కాల్పుల్లో 8 మంది ప్రాణాలు కోల్పోయారు. మంగళవారం మరో ఇద్దరు చనిపోయారు. దీంతో పదిమంది మృత్యువాతపడ్డారు. దీంతో ప్రభుత్వంపై ఆందోళనకారులు విరుచుకు పడ్డారు. పాక్ తీరును ఎండగట్టారు. బాఘ్, ముజఫరాబాద్, మిర్‌పుర్ ప్రాంతాల్లో ఈ మరణాలు చోటుచేసుకున్నాయని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. అవామీ యాక్షన్ కమిటీ నేతృత్వంలో కొన్నిరోజులుగా పీవోకేలో నిరసనలు జరుగుతున్నాయి. పాక్ ప్రభుత్వం దశాబ్దాలుగా తమను రాజకీయంగా, ఆర్థికంగా అణగ దొక్కుతోందని నిరసనకారులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. 70 ఏళ్లకుపైగా పీవోకేలోని ప్రజలకు ప్రాథమిక హక్కులు కూడా కల్పించలేదని వాపోయారు. పీవోకేలో మౌలిక సంస్కరణలు తీసుకురావాలని.. తమ 38 డిమాండ్లను అమలుచేయాలని డిమాండ్ చేస్తూ షటర్-డౌన్.. వీల్-జామ్ పేరుతో అవామీ యాక్షన్ కమిటీ ఈ ఆందోళనలకు పిలుపునిచ్చింది.? ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు తీవ్రమవుతుండడంతో ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పాక్ ప్రభుత్వం పెద్ద సంఖ్యలో బలగాలను మోహరించింది. ఇంటర్నెట్‌ను నిలిపివేసింది. ఈ నిరసనలతో మార్కెట్లు, దుకాణాలు, రవాణా సేవలు నిలిచిపోయాయి. ఈ ఉదయం ఆందోళనకారులు రాళ్లు రువ్వారు. తమను అడ్డుకునేందుకు బ్రిడ్జిలపై ఉంచిన షిప్పింగ్ కంటైనర్లను నదిలోకి నెట్టేశారు. ఈ క్రమంలోనే కాల్పులు జరిగాయి. ప్రస్తుత నిరసనలు ప్లాన్ ఏ అని, ఇంకా తమ వద్ద వేరే ప్లాన్లు ఉన్నాయని వారు పాక్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.






# దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అన్నదానం

అనంతగిరి అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి ): అనంతగిరి మండల కేంద్రంలో అమీనాబాద్ గ్రామం ఎస్ సి కాలనీలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ దుర్గాదేవి మాతకు ప్రత్యేక పూజలు



నిర్వహించి అనంతరం గ్రామంలోని భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని ముసుకు శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గ్రామంలోని భక్తులకు అన్నదానం నిర్వహించడం మా పూర్వజన్మ సుకృతం అని వారు తెలిపారు. అన్నదాన కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ముసుకు శ్రీనివాస రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ సత్యనారాయణ, శ్రీనివాసరావు,నాగేశ్వరరావు, మీసాల, రోజా, నాగరాజు, ఖాసీం, రంజిత్ , ఉపేందర్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




# మాజీమంత్రి లక్ష్మారెడ్డికి మాతృ వియోగం

## సంతాపం తెలిపిన కెటిఆర్

హైదారబాద్,అక్టోబర్1 (ప్రజాజ్యోతి): బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మాతృమూర్తి చర్లకోల లక్ష్మమ్మ మరణించడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ విషాద సందర్భంలో లక్ష్మారెడ్డికి, వారి కుటుంబ సభ్యులందరికీ కేటీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. లక్ష్మమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు కేటీఆర్ పేర్కొన్నారు.




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967